
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
గురువారం, 24 ఆగస్టు 2017 | 16



కాణిపాకానికి ఉత్సవ శోభ



కాణిపాక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ అగరంపల్లె వద్ద ఏర్పాటుచేసిన భారీ తంజావూరు ఆర్చి

- రేపటినుంచే వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు
- చవితినాడు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ
- హాజరవనున్న దేవాదాయ శాఖమంత్రి
- ఉదయం 3 గంటల నుంచే స్వామి దర్శనం
- వీఐపీలకు ఉదయం 8గంటలలోపు లేకుంటే సాయంత్రం 8 గంటలపైనే
- పంపిణీకి 1.50 లక్షల లడ్డూలు సిద్ధం
- 52సీసీ కెమెరాలతో భద్రతా ఏర్పాట్లు
- 25వ తేదినుంచి సెప్టెంబర్ 14 వరకు ఆలయంలో ఆర్జిత సేవల రద్దు

వివరాలు 14లో..

2015వ సంవత్సరం చివర్లో కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన ఉద్యాన పంటలకు పరిహారం మంజూరై తొమ్మిది నెలలవుతున్నా రైతులకు అందించడంలో జాప్యం కొనసాగుతూనే వుంది.అవసరమైన పరిహారపు సొమ్ము కన్నా అదనంగా నిధులు మంజూరు కావడం అధికారులను గందరగోళానికి గురిచేసింది.దాన్ని సరిచేసేలోపు ఖజానాలో బిల్లులపై ఆంక్షలు ముంచుకురావడంతో మంజూరైన నిధులు మురిగిపోతున్నాయి.



రెండేళ్ల క్రితం కురిసిన వర్షాలకు రామకుప్పం మండలంలో దెబ్బతిన్న టమోటా పంట

మంజూరై నవ మాసాలు!

2

- ఇంతవరకు రైతులకందని పరిహారం
- ఉద్యాన పంటల ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలో తలెత్తిన గందరగోళం
- సరిదిద్దుకునేలోగా ఖజానాలో ఆంక్షలు
- రీ వాలిడేషన్ ఆదేశాలిస్తూ తాజా జీవో

13 గ్రామాల్లో భూగర్భ డ్రైనేజి

- రూ.37.82 కోట్లతో ఏర్పాటుకు పచ్చజెండా ఊపిన ప్రభుత్వం
- 70 శాతం నిధులు ఉపాధి హామీ పథకం నుంచే వినియోగం
- లోకేశ్ హామీకి ఆచరణ రూపం

వివరాలు 6లో..



శనగ రైతులకు శుభవార్త

- 26,964మందికి రూ.18.39 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు
- రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పదిరోజుల్లో నగదు జమ

6



మట్టి వినాయకులే మేలు!

వినాయక చవితి వేడుకలను మట్టి విగ్రహాలతో జరుపుకుందామనే స్పృహ జనంలో పెరుగుతోంది.స్వచ్ఛంద సంస్థల ప్రచారంతో పాటు మట్టి వినాయకుల ప్రయోజనాలు ప్రజలకు క్రమేణా అర్థమవుతున్నాయి.ఈ నేపథ్యంలోనే బుధవారం తిరుపతిలో స్ప్రింగ్‌డేల్ స్కూలు విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలనే వాడండి.......పచ్చదనాన్ని పరిరక్షించండంటూ పచ్చదనంతో కూడిన విఘ్ననాయకుడి మాస్కులతో వినూత్న ప్రదర్శన నిర్వహించారు.

మాతా శిశుమరణాలపై కలెక్టర్ ఆరా

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో మాతా శిశుమరణాలు పెరిగిపోతున్నాయంటూ మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తపై కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆరా తీశారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. గడిచిన నాలుగు నెలల్లో 147 మంది పసిపిల్లలు, 24 మంది తల్లులు మృత్యువాత పడ్డారంటూ వచ్చిన వార్తపై డీఎం అండ్‌హెచ్‌వో విజయగౌరి నుంచి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు వైద్యాధికారులు కృషిచేయాలని ఆదేశించారు. మీకోసం కార్యక్రమానికి అందుతున్న ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాలు కురుస్తున్న దృష్ట్యా విరివిగా మొక్కలు నాటాలన్నారు. పాఠశాలల్లో బయోఫెన్సింగ్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.జేసీ పీఎస్ గిరిషా, జేసీ-2 చంద్రమౌళి, శిక్షణా కలెక్టర్ కీర్తి చేకూరి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల కోసం

భూ కేటాయింపునకు ప్రభుత్వ ఆమోదం

ఆంధ్రజ్యోతి-చిత్తూరు: పారిశ్రామికవాడ ఏర్పాటు కోసం చిత్తూరు మండలంలో కలెక్టర్ ముందస్తుగా జరిపిన భూ కేటాయింపులను ప్రభుత్వం ఆమోదించింది. జిల్లావ్యాప్తంగా 13 ఎంఎస్‌ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రెన్యూర్స్) పార్కుల ఏర్పాటు కోసం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా చిత్తూరు మండలంలో పార్కు ఏర్పాటు చేయడానికి వెంకటాపురం సర్వే నెంబరు 423లోని 98.37 ఎకరాల ప్రభుత్వం భూమిని గుర్తించింది. పార్కు ఏర్పాటును వేగవంతం చేయడంలో భాగంగా కలెక్టర్ సంబంధిత భూమిని ఏపీఐఐసీ అధికారులకు ముందస్తుగా స్వాధీనం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆమోదానికి ఫైలు పంపించారు. పరిశీలించిన ప్రభుత్వం కలెక్టర్ చర్యను ఆమోదిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

శ్రీసిటీకి మల్టీ యూనిట్ ఫైర్‌స్టేషన్ మంజూరు

శ్రీసిటీ ప్రత్యేక ఆర్థిక మండలికి రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక మల్టీ యూనిట్ ఫైర్ స్టేషన్ మంజూరు చేసింది.వందలాది పరిశ్రమలున్న శ్రీసిటీలో అగ్నిప్రమాదాలు తలెత్తితే నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఎలాంటి ఏర్పాట్లూ లేవు. కేవలం సత్యవేడులోని సాధారణ అగ్నిమాపక కేంద్రంపైనే ఆధారపడాల్సివుంది. అందులో అత్యాధునిక సదుపాయాలు లేవు. దీన్ని దృష్టిలో వుంచుకుని శ్రీసిటీ పరిధిలోని సత్యవేడులో అత్యాధునిక అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి గతేడాది ఏప్రిల్ 25న హామీ ఇచ్చారు. దానికనుగుణంగా ప్రభుత్వం సత్యవేడులో న్యూ మల్టీ యూనిట్ ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులిచ్చింది. దాని కోసం రూ. 19.35 కోట్లు కేటాయించింది. ఇక ఆ కేంద్రం నిర్వహణకు సంబంధించి అవసరమైన అత్యాధునిక పరికరాలు, అవసరమైన సిబ్బంది వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వం డిజస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించింది.

చిత్తూరు ఔటర్ రింగ్‌రోడ్డు

నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

కలెక్టర్ ఆదేశం



మాస్టర్‌ప్లాన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న, ఎమ్మెల్యే సత్యప్రభ తదితరులు

చిత్తూరు రూరల్: చిత్తూరు ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. నగరంలో ఆక్రమణల తొలగించడానికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్‌X ను ఆయన బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి పరిశీలించారు. పలమనేరు, వేలూరు, అటవీప్రాంత రోడ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోజురోజుకూ నగరం విస్తరిస్తోందని చెప్పారు. ఇందుకు అనుగుణంగా ఔటర్‌రింగ్ రోడ్ నిర్మాణం అవసరమని సూచించారు. మాస్టర్‌ప్లాన్ మేరకు ఆక్రమణలను తొలగించి నగరాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. హైరోడ్డులో ఆక్రమణల తొలగించనున్న దృష్ట్యా వ్యాపారులు, స్థానికులతో సమావేశాలు నిర్వహించాకే పనులు చేపట్టాలన్నారు. ఫారెస్టు రోడ్‌ను 80 అడుగులకు విస్తరించాల్సి ఉందనీ, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, మేయర్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, టీడీపీ నేత కటారి ప్రవీణ్, టీపీవో నాగేంద్ర పాల్గొన్నారు.

ఉద్యాన పంటల ఇన్‌పుట్ సబ్సిడీలో గందరగోళం

మంజూరై 9 నెలలవుతున్నా రైతులకందని పరిహారం ● ఖజానాలో మురుగుతోన్న రూ.4.44 కోట్లు

చిత్తూరు సిటీ: 2015 నవంబర్, డిసెంబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో దెబ్బతిన్న ఉద్యాన పంటల నష్టపరిహారం మంజూరులో గందరగోళం చోటుచేసుకుంది. అవసరమైన పరిహారం కన్నా అదనంగా నిధులను మంజూరు చేసి ఉద్యాన శాఖ అధికారులను ప్రభుత్వం గందరగోళానికి గురిచేసింది.దీంతో రైతులకు అందాల్సిన నష్టపరిహారం పూర్తిగా ఖజానాలోనే మురుగుతోంది.ఈ ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరుకు రీవాలిడేషన్ అనుమతుల కోసం ఖజానా శాఖ అధికారుల విజ్ఞప్తి మేరకు వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి మన్మోహన్‌సింగ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.

2015 నవంబర్, డిసెంబర్ నెలల్లో కురిసిన భారీవర్షాలతో జిల్లాలో 12,785.63 హెక్టార్లలో ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. దీనికి సంబంధించి 2016 నవంబర్ 12న రూ. 4.80 కోట్ల పరిహార సొమ్మును ప్రభుత్వం మంజూరు చేసింది. పలమనేరు డివిజన్‌కు రూ. 3.01 కోట్లు, పీలేరు డివిజన్‌కు రూ. 1.79 కోట్లను ప్రభుత్వం నేరుగా ఆయా ఏడీలకు మంజూరు చేసింది. అయితే మొత్తం రూ. 4.80 కోట్లలో పీలేరు డివిజన్ పరిధిలోని రైతులకు రూ.35.91 లక్షలు పంపిణీ చేశారు. మిగిలిన రూ.4.44 కోట్లు జిల్లా ఖజానాలో మురుగుతోంది. పలమనేరు, పీలేరు డివిజన్ల పరిధిలోని రైతులకు కలిపి రూ. 1.55 కోట్లకు సరిపడే బిల్లులను మాత్రమే ఉద్యానశాఖ అధికారులు ఖజానాకు పంపగా అక్కడున్న ఆంక్షల మేరకు అవి పెండింగ్‌లో వున్నాయి. ఇవికాకుండా రూ. 2.89 కోట్లకు సరిపడే బిల్లులను ఇంకా ఉద్యానశాఖ అధికారులు సిద్ధం చేయకపోవడంతో పరిహారం అందించడం మరింత ఆలస్యం కానుంది.

గందరగోళానికి గురిచేసిన అంశమిదే..

పలమనేరు డివిజన్ పరిధిలో జరిగిన నష్టానికన్నా ఎక్కువగా ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. వాస్తవానికి డివిజన్ పరిధిలో 6,185 మంది రైతులకు చెందిన 1,901.24 హెక్టార్ల ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. దానికి గాను 2.87 కోట్లు అవసరమని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.



2015లో కురిసిన భారీవర్షాలకు రామకుప్పం మండలం పచ్చారమాకులపల్లెలో దెబ్బతిన్న టమోటా పంట

అయితే ప్రభుత్వం రూ. 3.01 కోట్లను మంజూరు చేసింది. అంతేకాకుండా దెబ్బతిన్న పంటల సాగు విస్తీర్ణం విషయంలో 1,901.24 హెక్టార్లకు బదులు 1,978.61 హెక్టార్లుగానూ, నష్టపోయిన రైతుల విషయంలో 6,185 మందికి బదులు 4,995 మందిగానూ తగ్గిస్తూ నివేదికలను ప్రభుత్వం పంపింది.దీంతో ఏంచేయాలో అర్థం కాకుండా ఉద్యానశాఖ అధికారులు ప్రభుత్వానికి లేఖలు రాస్తూ దాదాపు 9 నెలల కాలాన్ని హరించారు. ఆ తర్వాత తమ అనుమానాలను నివృత్తి చేసుకుని జిల్లా ఖజానాకు బిల్లులు పంపారు. ఈలోగా ఖజానాపై ఆంక్షలు విధించడంతో అన్ని బిల్లులు పెండింగ్‌లో పడ్డాయి. దాంతో రూ. 4.80 కోట్లకుగాను కేవలం రూ.35.91 లక్షలు తప్ప మిగిలిన మొత్తం ఖజానాలో మురుగుతోంది. భారీవర్షాలతో నిండా మునిగిన రైతులు నష్టపరిహారం అందక మరింత మునిగిపోతున్నారు.ఈ విషయమై పలమనేరు ఉద్యాన శాఖ ఏడీ సుభానిని సంప్రదించగా తాము ప్రతిపాదించిన మొత్తం కన్నా అధికంగా నిధులు విడుదలవడంతో క్లారిఫికేషన్ తీసుకోవడంలో ఆలస్యమయ్యిందన్నారు. ఖజానాలో ఆంక్షలను సడలించిన వెంటనే పంపిణీ పూర్తవుతుందన్నారు. పీలేరు ఏడీ సుభాషిణి మాట్లాడుతూ తాము రూ. 35.91 లక్షలు పంపిణీ చేశామని, ఖజానాలో ఆంక్షలు సడలితే మిగిలిన మొత్తం కూడా పంపిణీ చేస్తామన్నారు.

కోరినన్ని నిధులిస్తా... కలెక్టరేట్‌ను సుందరంగా తీర్చిదిద్దండి

టంగుటూరి జయంతి వేడుకల్లో కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్: కోరినన్ని నిధులిస్తాననీ, కలెక్టరేట్‌ను సుందరంగా తీర్చిదిద్దాలంటూ కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో టంగుటూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధనకు స్వలాభాపేక్షకు దూరంగా ఎందరో బలిదానం చేశారని గుర్తుచేశారు. నాటి పోరాటంలో పాల్గొన్న వారిలో టంగుటూరి తదితర మహామహుల ఒకట్రెండు పేర్లు తప్ప మిగిలిన స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు తెలియని దురవస్థలో మనం ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలకు మహనీయుల త్యాగఫలం గూర్చి తెలియజేయాల్సి ఉందని చెప్పారు. స్వాతంత్ర్యం సంపాదించి అరవై ఏళ్లు దాటినా ఇంకా పాశ్చాత్య వ్యామోహంలో ఉన్నామని వాపోయారు. సంస్కృతి సంప్రదాయాలకు అలవాటు పడలేని ఎంతోమందికి స్వాభిమానం అలవడలేదన్నారు. నాడు మహనీయలుఉ కల్పించిన జాతీయాభిమానం, ఆత్మాభిమానం ఇప్పుడు మచ్చుకు కూడా కన్పించడం లేదన్నారు. ప్రకాశం పంతులు తదితర నేతల జయంతి, వర్ధంతి సమయంలో ఫొటోలు పెట్టి ముక్తసరిగా కార్యక్రమం జరిపితే సరిపోదన్నారు. నాటి ఆత్మాభిమానం అందరిలో ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించండంటూ బాధితులు ఆశ్రయిస్తున్నా వాటి పరిష్కారంలో శ్రద్ధ కొరవడుతోందని చెప్పారు. విధి నిర్వహణ పట్ల మనసులో కూడా మార్పులు రావాలని ఉద్యోగులకు చురక అంటించారు. ఆత్మాభిమానంతో పనిచేయాలనీ, బద్ధకం వీడి కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల నిర్వహించిన పలు పోటీల విజేతలకు కలెక్టర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జేసీ పీఎస్ గిరీషా, జేసీ-2 చంద్రమౌళి, ఆర్డీవో కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం పంతులుకు కలెక్టర్, జేసీ, జేసీ-2, ఆర్డీవో నివాళులు - విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న కలెక్టర్

బదిలీ అయినా వెళ్లలేరు!

రిలీవర్లు రాక దూరప్రాంతాల్లో ఏళ్ల తరబడి మగ్గుతోన్న టీచర్లు

చిత్తూరు సిటీ: కుప్పం, తంబళ్లపల్లె, సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల పరిధిలో పనిచేసే కొంతమంది టీచర్లు శాపగ్రస్తులుగా మారిపోయారు. 2013నుంచి పనిచేస్తున్న వీరికి రెండు పర్యాయాలు బదిలీల అవకాశాన్ని కల్పించినా రిలీవర్లు రాకపోవడంతో తమ ప్రాంతాలకు దగ్గరగా వున్న పాఠశాలలకు రాలేకపోతున్నారు. ఇలా దాదాపు 150మంది వరకు దూరప్రాంతాల్లోనే మగ్గుతున్నారు. ఈసారి జరిగిన బదిలీల సందర్భంగా ఇలాంటివారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించింది. దీంతో ఈ 150 మంది టీచర్లు దరఖాస్తు చేసుకుని ఏర్పడిన ఖాళీల ప్రకారం దగ్గర ప్రాంతాలను కోరుకున్నారు. అయితే ఇప్పటికీ ఆ ప్రాంతాలను చాలామంది కోరుకోకపోవడంతో అవి ఖాళీగానే మిగలనున్నాయి. దాంతో వారిని రిలీవ్ చేసే టీచర్లు రానందున ఈ బదిలీల్లో కూడా వారు పనిచేస్తున్న పాఠశాలలను వీడేందుకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఉదాహరణకు పెద్దపంజాణి మండలం రాయలపేట ఎంపీయూపీ స్కూలులో పనిచేసే ఓ ఉర్దూ టీచరు ఇప్పటివరకు జరిగిన మూడు బదిలీల్లో చిత్తూరుకు సమీపంలోని పాఠశాలను కోరుకున్నారు. అయితే రిలీవర్ లేని కారణంగా అక్కడే కొనసాగుతున్నారు.

స్పౌజ్‌లకూ తప్పని ఎడబాటు... మామూలుగా భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులయితే ఒకే ప్రాంతంలో వుంచే విధంగా ప్రభుత్వం వారికి వెసులుబాటును కల్పించింది.అయితే కుప్పం, తంబళ్ళపల్లె ప్రాంతాల్లో పని చేస్తూ 2013, 2015 బదిలీల్లో స్పౌజ్ కింద బదిలీ అయినా రిలీవర్ రాలేదన్న కారణంతో వారు అక్కడే పనిచేయాల్సివస్తోంది. ఈ పరిస్థితి జిల్లాలో 30 మంది స్పౌజ్‌లకు వుంది.

విద్యా వలంటీర్లతోనే సమస్యకు పరిష్కారం...

దూరప్రాంతాలకు చెందిన పాఠశాలల్లో పనిచేసేందుకు చాలావరకు టీచర్లు ముందుకు రాకపోవడంతో అక్కడ పనిచేసే టీచర్లు ఏళ్ళ తరబడి అక్కడే పనిచేయాల్సి వస్తోంది.విద్యా వలంటీర్లను తీసుకుని ఏ ప్రాంతానికి చెందిన వారిని ఆ ప్రాంతంలో ఖాళీగా వున్న పాఠశాలల్లో నియమిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లేదని కొందరంటున్నారు. అయితే ఇప్పట్లో ఈ వ్యవస్థను ప్రవేశపెట్టే యోచన ప్రభుత్వానికి లేదు.ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్‌ను ఈ విషయమై సంప్రదించగా 2013 నుంచి చాలామంది ఇబ్బంది పడుతోన్న విషయం వాస్తవమేనన్నారు. ఈ బదిలీల్లో కొంతవరకు ఆ సమస్య తీరుతుందన్నారు. అయితే రిలీవర్ రాకపోతే మాత్రం బదిలీ చేయడం కుదరదన్నారు.

ఈసారి 'పెన్నా' ముసుగు!

- కొత్త ఎత్తులేస్తున్న ఎర్రచందనం స్మగ్లర్లు
- లారీకి పెన్నా సిమెంట్ స్టిక్కర్ అతికించారు
- వాహనంసహా దుంగలను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్
- పరారైన దుండగులు

తిరుపతి (అటవీశాఖ): ఎర్రచందనం స్మగ్లర్లు రోజుకో కొత్త ఎత్తు వేస్తున్నారు. నిన్న హెరిటేజ్ స్టిక్కరు.. అంతకు ముందు పోలీస్, ప్రెస్, అంబులెన్స్ పేరిట ఉన్న వాహనాలతో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ అడ్డంగా దొరికిపోయిన స్మగ్లర్లు.. ఈసారి పెన్నా సిమెంట్ ముసుగు వేసుకున్నారు. పెన్నా సిమెంట్ స్టిక్కర్‌తో ఉన్న లారీని ఎర్రచందనం దుంగలతోసహా శేషాచల అటవీ ప్రాంతంలో బుధవారం టాస్క్‌ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లు పరారయ్యారు. అటవీశాఖ అధికారుల కథనం మేరకు.. కరకంబాడి అటవీ ప్రాంతంలో ఏఆర్‌ఎస్‌ఐ బీవీఎస్ ప్రసాద్ రాత్రివేళ విధుల్లో ఉండగా ఓ లారీ, దాని చుట్టూ కొందరు వ్యక్తులు ఉన్న విషయాన్ని గమనించారు. కొంతసేపటి తర్వాత ఎర్రచందనం దుంగలను లారీలోకి లోడ్ చేస్తుండగా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆ ప్రదేశానికి వచ్చారు. గమనించిన స్మగ్లర్లు పరారయ్యారు. సోదాలు చేయగా.. లారీలో నాలుగు, సమీపంలో ఆరు ఎర్రచందనం దుంగలు కనిపించాయి. లారీకి పెన్నా సిమెంటు స్టిక్కర్ అతికించి ఉన్నారు. చీకటిగా ఉండడంతో స్మగ్లర్లను పట్టుకోలేకపోయామని పోలీసులు తెలిపారు. మొత్తం 10 ఎర్రచందనం దుంగలను, లారీని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏపీ 03 వీ 6261గా లారీకి నెంబరు ఉందని.. అయితే ఇది తప్పుడు నెంబరుగానే తాము భావిస్తున్నామన్నారు. టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు ఆదేశాల మేరకు డీఎస్పీ హరినాథ్‌బాబు దర్యాప్తు చేస్తున్నారు.


లారీలో నుంచి దుంగలను బయటకు తీస్తున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

మీ వాహనం పోయిందా..? జాగ్రత్త.!

వాహన యజమానులు తస్మాత్ జాగ్రత్త. మీ వాహనం పోయిందంటే మౌనంగా ఉండకండి. దగ్గరలోని పోలీసులకు ఫిర్యాదు చేయండి. లేకుంటే మీకు తెలియకుండానే వాహనం రూపురేఖలను మార్చేసి.. ఎర్రచందనం అక్రమ రవాణాకు వాడేస్తారు. ద్విచక్రవాహనాలైతే పైలెటింగ్, రోడ్‌క్లియర్ చేసుకోవడానికి వాడతారు. ఫోర్ వీలర్లైతే ఎర్రచందనం లోడింగ్‌కు వాడతారు. ఏవిధంగా వాడినా అది ఎర్రచందనం అక్రమ రవాణాకు వినియోగించినట్టే అవుతుంది. అటవీచట్టం ప్రకారం సరైన ఆధారాలు చూపించలేకపోతే.. పోలీసులు సంబంధిత వాహన యజమానులను అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. అందువల్ల వాహనం పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడం ఉత్తమం.

రూ.3 లక్షల ఎర్రచందనం స్వాధీనం

ఐరాల: ఐరాల పోలీసులు బుధవారం రూ.3 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు వెస్ట్ సీఐ ఆదినారాయణ వివరాల మేరకు.. ఎర్రచందనం అక్రమంగా తరలుతోందంటూ బుధవారం పోలీసులకు సమాచారం అందింది. దీంతో మండలంలోని పాటూరు వద్ద పోలీసులు నిఘా వేశారు. ఈ నేపథ్యంలో ఓ వాహనంలో వచ్చిన పలువురు పోలీసులను గుర్తించి పరారయ్యేందుకు ప్రయత్నించారు. పోలీసులు వెంబడించగా మార్గమధ్యంలో వాహనాన్ని వదలి పరారయ్యారు. దీనిని తనిఖీ చేయగా రూ.3 లక్షల విలువైన 11 ఎర్రచందనం దుంగలున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం

హతుడి ఆచూకీ లభ్యం

బెంగళూరు వాసిగా గుర్తింపు

మదనపల్లె అర్బన్: మదనపల్లె పట్టణం ఆంజనేయస్వామిగుడి వీధిలోని బాహుదా కాలువ పక్కన మంగళవారం గుర్తుతెలియని ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. బుధవారం మృతుడి కుటుంబీకులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని గుర్తుపట్టారు. వారు చెప్పిన వివరాల మేరకు..


హతుడు అశోక్‌కుమార్ (ఫైల్‌ఫొటో)

బెంగళూరులోని కృష్ణరాజపురానికి చెందిన కె.అశోక్‌కుమార్(35)కు 16 ఏళ్ల కిందట బెంగళూరులోని మోటప్పన్‌ కాలనీకి చెందిన లక్ష్మితో వివాహమైంది. వీరికి ఒక్కగానొక కుమారుడు శ్రీదర్శన్‌ ఉన్నాడు. అశోక్ ఆటోడ్రైవర్‌గా పని చేస్తుండేవాడు. కాగా రెండు నెలల కిందట ఇతడు ఆటో అమ్మేసి..భార్య, కుమారుడిని విడిచి ఉపాధి నిమిత్తం మదనపల్లెకు వచ్చాడు. ఇక్కడ కూలి పనులు చేస్తూ..మద్యానికి బానిసై స్నేహితుల ఇళ్లల్లో ఉండేవాడు. మంగళవారం ఇతడు హత్యకు గురయ్యాడు. బాహుదా కాలువ పక్కనే వున్న గుడిసెలో హత్య జరిగి దానికి 20 అడుగుల దూరంలో మృతదేహం పడివుండటంతో పోలీసులకు అనుమానం వచ్చి గుడిసె యజమాని శవాల భాస్కర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అశోక్ వారం పదిరోజులుగా స్నేహితులతో కలసి మద్యం తాగేందుకు గుడిసె వద్దకెళ్తూ భాస్కర్ భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకోవడం వలనే ఈ హత్య జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఈ హత్యకు సంబంధించి భాస్కర్ కూడా పోలీసుల ఎదుట అన్ని నిజాలు ఒప్పుకున్నట్లు తెలిసింది. ఈ కేసులో మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలియడంతో పోలీసులు వారి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబీకులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ నిరంజన్‌ కుమార్ తెలిపారు.

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



శ్రీకాళహస్తి అర్బన్: రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి(38) మృతి చెందిన ఘటన బుధవారం ఉదయం ఏర్పేడు రైల్వే స్టేషన్‌ యార్డు సమీపంలో చోటుచేసుకుంది. రేణిగుంట రైల్వే సీఐ అశోక్ కుమార్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి..

రేణిగుంట గూడూరు రైలు మార్గంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు రైల్వే పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలంలో మృతుడి వద్ద సాయి కన్‌ స్ట్రక్షన్‌ అనే సంస్థ పేరిట గుర్తింపు కార్డు మాత్రమే లభించింది. మృతుడి ఇతర వివరాలు తెలియరాలేదు. దీంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించామని, మృతుడి వివరాలు తెలిసిన వారు రేణిగుంట రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు..

వామ్మో! పాము

ఐరాల: ద్విచక్రవాహనంలో పాము దూరండంతో ఇద్దరు గాయపడ్డారు. మండలంలోని నాగమవాండ్లపల్లెకు చెందిన వెంకటేష్ బుధవారం తన కుమార్తె వాణితో కలసి ద్విచక్రవాహనంలో ఐరాలకు బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యంలోని అరుణానగర్ వద్దకు రాగానే వాహనంలోని పాము వాణి చేతిపైకి పాకింది. ఆమె కేకలు విసే క్రమంలో వాహనం బోల్తాపడి వాణి, వెంకటేష్‌లు గాయపడ్డారు. స్థానికులు వెతికే క్రమంలో పాము పొదల్లోకి వెళ్లిపోయింది.


పాము కోసం వెతుకుతున్న గ్రామస్థులు

కార్మిక సమస్యల పరిష్కారానికి ఈయూ ముందుండాలి: పద్మాకర్

చిత్తూరు లీగల్: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎంప్లాయిస్ యూనియన్ ముందుండాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పద్మాకర్ కోరారు. బుధవారం నగరంలోని ఓ కళ్యాణ మండపంలో ఈయూ నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు పదవులకు విలువ ఇవ్వకుండా, కార్మికులతో కలసి సంఘ అభివృద్ధికి కృషిచేయాలని చెప్పారు. సమావేశంలో సంఘ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రభాకర్ యాదవ్, కార్యదర్శులు మురళి, కుమార్, జోనల్ కార్యదర్శులు హరిప్రసాద్ నాయుడు, శ్యామల్, నాయకులు కొంకా రామ్మూర్తి, వి.ఎస్.మణి, భూపతి నాయుడు, ఎం.ఎం.రత్నం, సర్దార్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి

ఐరాల: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తి నాగశైలజ అన్నారు. మండలంలోని వైఎస్‌గేటు వెలుగు కార్యాలయంలో బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలికలు చదువులో ముందుండాలని సూచించారు. గృహహింస తదితర ఘటనలపై ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతమ్మ, జడ్పీటీసీ లత, వైస్ ఎంపీపీ ధనంజయనాయుడు, ఎంపీడీవో జయంత్ బాబు, వెలుగు ఏపీఎం రవి తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లెలో: చట్టాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి నాగశైలజ కోరారు. తవణంపల్లె వెలుగు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ బాల్యవివాహల నిరోధక చట్టం, గృహహింస తదితర చట్టాల గురించి తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది రంగనాథ,X , సీడీపీవో నిర్మల, ఏపీఎం లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాకాల హైస్కూల్‌కు రూ.50వేల విరాళం

పాకాల: పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, ఎస్వేయూ విశ్రాంత వీసీ కూతాటి వెంకటరెడ్డి బుధవారం రూ.50వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చదివిన పాఠశాల వందేళ్ల పండుగ గుర్తుగా ఆడిటోరియం నిర్మాణానికి తన వంతు సాయం చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన శతాబ్ది ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డి.మునస్వామి, కార్యదర్శి పి.రాజేంద్రనాయుడు, ట్రెజరర్ దరియాచంద్, సభ్యులు విశ్వనాథంశెట్టికి రూ.50 వేల చెక్కును అందజేశారు.


చెక్కు అందజేస్తున్న వెంకటరెడ్డి

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

పాకాల: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే మిలియన్ మార్చ్ పోస్టర్ల ఆవిష్కరణ బుధవారం స్థానిక ఎస్వీవిన్ పాఠశాలలో జరిగింది. కార్యక్రమంలో బీటీఏ నాయకులు జి.ఆంజనేయులు, కె.ఎన్.తులసీరాం, ఏపీటీఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.మునీంద్రబాబు, ఏసీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు పి.వెంకటయ్య, చిట్టిబాబు, సర్వేశ్వరరావు, రమణారావు, జ్యోతి, జగదీష్ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజలకు న్యాయం చేస్తున్నారా?

అధికారులపై సత్యప్రభ ఫైర్

గుడిపాల: ప్రజా సమస్యల పరిష్కారం ఉద్యోగుల బాధ్యత.. అయితే మీ ఉద్యోగాలకు న్యాయం చేస్తున్నారా? లేక నిద్రపోతున్నారా? అని ఆర్టీసీ, ఐసీడీఎస్ అధికారులపై ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ మండిపడ్డారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దీపశ్రీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాలను క్షేత్రస్థాయిలో అధికారులు నీరుగార్చడం సరికాదన్నారు. మండలకేంద్రంలో ఆర్టీసీ బస్సులు ఆపమని సభ్యులు నిలదీస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, తరగతి గదులు అధ్వానంగా ఉంటే పిల్లలు ఎలా వస్తారని చెప్పారు. వైస్ ఎంపీపీ వేలాంగణి మాట్లాడుతూ రాసనపల్లెలో తాగునీటి పైపు లీకేజీలను అరికట్టాలన్నారు. సర్పంచ్ అమరేంద్రబాబు, ఎంపీటీసీ రాజా మాట్లాడుతూ దాయం వారిపల్లెకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరారు. ఎంపీటీసీలు మధుసూదన్ రాయల్, జయానాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. గ్రామీణప్రాంతాల్లో సీసీరోడ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున, తహసీల్దార్ బెన్నురాజ్, సర్పంచ్‌లు రవినాయుడు, జయచంద్ర, రెడ్డెప్ప, ప్రతాప్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ ఆనందగౌడు, ఏపీవో అమరనాథరెడ్డి, వైద్యులు శివరాజన్, ఏఈలు భవానీ ప్రసాద్, దుర్గాప్రసాద్, పవన్, ఏవో హిమబిందు పాల్గొన్నారు.


సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

అధికారులు నివేదికలతో హాజరు కండి: ఎమ్మెల్యే

గంగాధరనెల్లూరు: అధికారులు తమ శాఖలకు సంబంధించి సరైన నివేదికలతో సమావేశాలకు హాజరు కావాలని ఎమ్మెల్యే నారాయణస్వామి సూచించారు. బుధవారం ఎంపీపీ ప్రగతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యుల ప్రశ్నలకు అధికారులు దాటవేత ధోరణి అవలంబించరాదన్నారు. చేతిబోర్ల మరమ్మతులకు నియమించిన మెకానిక్ విధులకు సరిగా రావడం లేదని నందనూరు సర్పంచ్ శివకుమార్ రెడ్డి ఆరోపించారు. వైస్ ఎంపీపీ మునిరాజారెడ్డి మాట్లాడుతూ బుక్కాపట్నంలో ప్రాథమిక పాఠశాలను మూసివేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు గుర్తుచేశారు. ఎంపీడీవో షైలా మాట్లాడుతూ కొత్తగా మంజూరైన పంచాయతీ కార్యాలయ భవన పనులను వేగవంతం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ షేక్ అబ్దుల్ గఫూర్, ఉపాధి ఈసీ మధుసూదన్ నాయుడు పేర్కొన్నారు. ఎంపీటీసీ చంద్రమోహన్ మాట్లాడుతూ శ్మశానానికి వెళ్లేందుకు పెడకంటిపల్లె దళితులు వంక దాటేందుకు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రగతి, జడ్పీటీసీ గుణశేఖర్ మొదలి, తహసీల్దార్ సుశీల, ఏఈ జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న నారాయణస్వామి

ఘనంగా టంగుటూరి జయంతి

దామలచెరువు: దామలచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం టంగుటూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి చిత్రపటానికి హెచ్X ఎం శివశంకర్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశం నుంచి స్వాతంత్ర్యోద్యమ సమరంలో పాల్గొన్న మొదటి వ్యక్తి టంగుటూరి అని కొనియాడారు. సామాన్య బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన ఆయన ఉన్నత చదువులు చదివి ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. విద్యార్థులు ఆయన్ను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయాశ్వర నాయుడు, వెంకటరమణ, రఫి, హేమశేఖర్, జయరాం, రమేష్, వెంకటసిద్ధులు తదితరులు పాల్గొన్నారు.


దామలచెరువులో మాట్లాడుతున్న హెచ్ఎం

యాదమరిలో: ఆదర్శప్రాయుడు టంగుటూరి ప్రకాశం పంతులని హెచ్ఎం కనకాచారి అన్నారు. బుధవారం మండలంలోని దళవాయిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో టంగుటూరి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరల తుపాకీలకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి టంగుటూరి అని కొనియాడారు. అనంతరం జరిగిన విద్యార్థుల ఏకపాత్రాభినయం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్బీఐ సేవలను సద్వినియోగం చేసుకోండి

తవణంపల్లె: బ్యాంక్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తవణంపల్లె సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సాయిప్రసాద్ కోరారు. బుధవారం బ్యాంకులో జరిగిన ఖాతాదారుల దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ రుణాలు, డిపాజిట్లపై వడ్డీరేట్లను ఆర్బీఐ ఆదేశాల మేరకు సర్దుబాటు చేస్తున్నట్లు చెప్పారు. పాడిఆవుల కొనుగోలు, పౌల్ట్రీ పరిశ్రమ ఏర్పాటుకు విరివిగా రుణాలను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ రేణుకాదేవి, ఏపీఎం లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సాయిప్రసాద్

నేడు నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

యాదమరి: మండల పరిధిలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పారిజాతం తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషX కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో తప్పక హాజరు కావాలన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	లై
దేవి	వివేగం(త)
గురునాథ	పిఎ
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	ఆనందోబ్రహ్మ
వెంకటేశ్వర	పొదువాగ ఎ,X మనసు తంగం
ఆనంద్	విరసల్(త)

ఫ్యాక్టరీల కోసం భూములివ్వం!

పూతలపట్టు: ఫ్యాక్టరీల ఏర్పాటుకు భూములివ్వమని మండలంలోని పోటుకనుమ, పి.కొత్తకోట, శిగరపల్లెమిట్ట, మోటకంపల్లె తదితర గ్రామాల రైతులు తేల్చిచెప్పారు. పలు పారిశ్రామిక సంస్థల ఏర్పాటుకు మండలంలోని శిగరపల్లెమిట్టలో భూముల సేకరణకు బుధవారం రెవిన్యూ సిబ్బంది వెళ్లారు. ఈ సందర్భంగా ఏళ్లగా నమ్ముకున్న భూములను ఎలా అప్పగించాలని రైతులు తహసీల్దార్ సుధాకరయ్యకు విన్నవించారు. భూముల సర్వే నిలిపి వేయాలనీ, బంగారు పంటలు పండే భూములిచ్చే ప్రసక్తే లేదని అడ్డుకున్నారు. సర్వే ఆపేయాలని పట్టుబట్టారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు భూ సేకరణకు సర్వే చేపట్టినట్లు తహసీల్దార్ వివరించారు.


రైతులతో చర్చిస్తున్న తహసీల్దార్ సుధాకరయ్య

పాలసముద్రంలో 'సంకల్పసిద్ధి' ప్రతిజ్ఞ

పాలసముద్రం: సంక్షేమాభివృద్ధి ఫలాలను ఉద్యోగులు ప్రజలకు అందించాలని ఎంపీడీవో రుక్మిణమ్మ కోరారు. బుధవారం మండల పరిషX కార్యాలయ సమావేశ మందిరంలో సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ మీన, జడ్పీటీసీ చిట్టిబాబు, తహసీల్దార్ సువర్ణమ్మ, ఉపాధి ఏపీవో కళ్యాణి, ఆర్ఐలు ప్రభు, దేవి, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రుక్మిణమ్మ

ఖాతాదారులకు మెరుగైన సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న శేషసాయి

చిత్తూరు కలెక్టరేట్: ఇండియన్ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందజేస్తున్నట్లు ఆ బ్యాంకు బీఎం భాస్కర్‌రెడ్డి తెలిపారు. స్థానిక గిరింపేట బ్యాంకు ఆవరణలో బుధవారం ఐబీ 111వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం శేషసాయి మాట్లాడుతూ... ఖాతాదారులకు సంతృప్తికర సేవలను అందించడంతో బ్యాంకు సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

పీవోపీ విగ్రహాలు వద్దే వద్దు

నగరంలో విద్యార్థుల ర్యాలీ



మిట్టూరులో విద్యార్థుల ర్యాలీ

చిత్తూరు సిటీ/చిత్తూరు కల్చరల్: ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్(పీవోపీ) విగ్రహాల వినియోగం వద్దే వద్దంటూ బుధవారం నగరంలో పలు పాఠశాలలకు విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి జూనియర్ కళాశాల, మిట్టూరు విశ్వం పబ్లిక్ స్కూల్, కేశవరెడ్డి, విజయం పాఠశాలల విద్యార్థులు మట్టి వినాయకులే ముద్దంటూ నినాదాలు చేశారు. ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని కోరారు. మట్టి తేలికగా భూమిలో కలసిపోయి పర్యావరణహితంగా మారుతుందని చెప్పారు. కేశవరెడ్డి స్కూల్‌లో జరిగిన వేడుకల్లో విద్యార్థులు వినాయకస్వామి వేషధారణత ఆకట్టుకున్నారు. విజయం కళాశాలలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయం కళాశాల ప్రిన్సిపాల్ శైలజా తేజోమూర్తి, విశ్వం పాఠశాల కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ చిట్టిబాబు, గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ మురళీమోహన్‌రెడ్డి, డైరెక్టర్లు దివాకర్‌రెడ్డి, సరితా రెడ్డి, కేశవరెడ్డి స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటరత్నం, ఏజీఎం సురేష్, డీన్ సుమన్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం: ఆర్డీవో

పర్యావరణహిత మట్టి వినాయకులనే పూజిద్దామని ఆర్డీవో కోదండరామిరెడ్డి పిలుపునిచ్చారు. మట్టి వినాయకుడిని పూజిద్దామంటూ బుధవారం నగర పీవీకేఎన్ కళాశాల వద్ద ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. పర్యావరణానికి హానికరంగా మారుతున్న పీవోపీ విగ్రహాలను వాడరాదని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి, ఎన్‌సీసీ అధికారి సుధాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు సుజన, రఘురాం తదితరులు పాల్గొన్నారు.



దేవతామూర్తుల వేషధారణ



విద్యార్థుల ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీవో కోదండరామిరెడ్డి

ప్రశాంత వాతావరణంలో చవితి ఉత్సవాలు: డీఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సుబ్బారావు

చిత్తూరు అర్బన్: ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలని డీఎస్పీ సుబ్బారావు అన్నారు. నగర వన్‌టౌన్ స్టేషన్‌లో బుధవారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటు కు ముందుగా నిర్వాహకులు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పందిళ్ళను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భక్తిపాటలు మాత్రమే వేయాలనీ, రికార్డింగ్ డ్యాన్సులకు అనుమతి లేదన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే నిర్వాహకులదే బాధ్యత అని హెచ్చరించారు. సమావేశంలో సీఐలు వెంకటప్ప, విజయకుమార్, ఎస్ఐ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకలితో అలమటిస్తున్నాం....!

చిత్తూరు అర్బన్: ఆరునెలలుగా జీతాలు లేక ఆకలితో అలమటిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు వాపోయారు. వేతన బకాయిలు ఇవ్వాలని కోరుతూ బుధవారం స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జయచంద్ర కుమార్ మాట్లాడుతూ నెలలుగా జీతాలు చెల్లించకుంటే కార్మిక కుటుంబాలు ఎలా బతుకుతాయని ప్రశ్నించారు. సమస్య పరిష్కారానికి వైద్య విధానపరిషత్ అధికారులు, అపోలో యాజమాన్యం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఏఐటీయూసీ నాయకులు నాగరాజనX , జయచంద్ర, చంద్ర, రాజారాం, మణి, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రి వద్ద నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు కార్మికులు

ఆంధ్రకేసరి అడుగుజాడల్లో నడవాలి

జడ్పీ చైర్‌పర్సన్ పిలుపు



టంగుటూరికి జడ్పీ చైర్‌పర్సన్ నివాళులు

చిత్తూరు కల్చరల్: ప్రతిఒక్కరు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులును ఆదర్శంగా తీసుకుని, ఆయన అడుగుజాడల్లో నడవాలని జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి పిలుపునిచ్చారు. బుధవారం జడ్పీ కార్యాలయంలో టంగుటూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన టంగుటూరి, స్వాతంత్ర్యోద్యమంలో తనదైన ధీరత్వాన్ని చూపారని గుర్తుచేశారు. ఆంధ్రకేసరి జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకుపోతాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, ఇన్‌చార్జి ఏవో ప్రభాకరరెడ్డి, అకౌంట్స్ అధికారి వెంకటరత్నం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీకి రామ్‌కుమార్‌కు టీడీపీ నేతల సన్మానం



చిత్తూరు అర్బన్: అంతర్జాతీయ పోలీసు టెన్నిస్ డబుల్స్ పోటీల్లో ఎస్పీ ఆశిష్ కపూర్, స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ రామ్‌కుమార్ జంట బంగారు పతకం సాధించిన విషయం విదితమే. ఈ సందర్భంగా బుధవారం నగర స్పెషల్‌బ్రాంచ్ కార్యాలయంలో డీఎస్పీని జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, మాజీ ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఇటు విధులు నిర్వహిస్తూనే అటు క్రీడల్లో రాణిస్తున్న రామ్‌కుమార్ మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

రూ.3 కోట్ల పనులకు ఆమోదం

చిత్తూరు రూరల్: టెండర్లస్థాయిలో ఆగిన 44 పనులను ప్రారంభించడానికి నగరపాలక కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు మేయర్ కటారి హేమలత తెలిపారు. బుధవారం రాత్రి నగరపాలక సంస్థ కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసినట్లు వివరించారు. నగర పరిధిలో రూ. 3 కోట్లతో మొత్తం 44 పనులు చేపట్టేందుకు అధికారులు టెండర్లను ఆహ్వానించారు. వీటి జాప్యంతో పనులు ఆగడంతో అభివృద్ధి సాధ్యం కాదని బుధవారం జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి వెంటనే పనులను ప్రారంభించాలని తీర్మానించారు. సమావేశంలో కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు 158 ఎంపిక

చిత్తూరు రూరల్: పలు కార్పొరేషన్ల సబ్సిడీ రుణాల కోసం నగర పరిధిలో పలువురు నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం నగర నాగయ్య కళాక్షేత్రంలో 500 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మేయర్ కటారి హేమలత ఆధ్వర్యంలో మొత్తం 158 మందిని రుణాల మంజూరుకు ఎంపిక చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ సి.రవి తెలిపారు. కార్యక్రమంలో పలు బ్యాంకుల మేనేజర్లు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంలో రోజువారీ పద్ధతిని హైకోర్టు మార్చుచేయాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రనాథ్



మాట్లాడుతున్న రవీంద్రనాథ్‌రెడ్డి

చిత్తూరు లీగల్: పెండింగ్ కేసుల పరిష్కారంలో రోజువారీ పద్ధతిని హైకోర్టు మార్చు చేయాలని నగర న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పులికల్లు రవీంద్రనాథ్‌రెడ్డి కోరారు. బుధవారం నగర బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2012కి ముందున్న పెండింగ్ కేసులను రోజువారీ పద్ధతిలో పరిష్కరించాలని ఇటీవల హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి తాము వ్యతిరేకం కాకున్నా, సంబంధిత విధానంలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. దీంతో నాణ్యమైన తీర్పునివ్వడం కష్టసాధ్యమై కక్షిదారులు నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. కాగా, రాష్ట్ర న్యాయవాదుల ఐక్యకార్యాచరణ సమితి జేఏసీ పిలుపుతో గురువారం జిల్లాలోని న్యాయవాదులు విధులు బహిష్కరిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో న్యాయవాదుల సంఘం నేతలు గల్లా రాజారాం, సుధాకర్‌గుప్త, శంకర నాయుడు, కేఎస్‌రవీంద్ర, సూర్యప్రతాప్, ఏకాంబరం, శ్రీరాములు నాయుడు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ నిధుల దుర్వినియోగం తగదు

చిత్తూరు రూరల్: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను బినామీల పేరిట అధికార యంత్రాంగం దుర్వినియోగం చేయడం తగదని సీపీఐ జిల్లా కార్యదర్శి రామా నాయుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీలకే ఖర్చు చేయకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌళిక వసతులు లేవనీ, వసతిగృహాల విద్యార్థుల పాట్లు అన్నీఇన్నీ కావన్నారు. జిల్లావ్యాప్తంగా గిరిజనుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

ట్రెంచ్ కటింగ్ పూర్తి చేస్తేనే డ్రిప్ పరికరాలు: ఏపీఎంఐపీ పీడీ

చిత్తూరు సిటీ: ట్రెంచ్ కటింగ్ పూర్తి చేసిన రైతులకే డ్రిప్ పరికరాలు అందజేస్తామని ఏపీఎంఐపీ పీడీ విద్యాశంకర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఏపీఎంఐపీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన మాట్లాడుతూ.. రెండేళ్ల కాలంలో ఎంతోమందికి డ్రిప్ యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. అయితే ట్రెంచ్ కటింగ్ జరగక పోవడంతో ఆయా కంపెనీల డ్రిప్ మెటీరియల్ మంజూరు చేయలేదని వివరించారు. దీంతో ప్రభుత్వ లక్ష్యాల సాధనలో వెనుకబడి పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రెంచ్ కటింగ్ పూర్తి పూర్తి చేసిన లబ్ధిదారులు ఆ వివరాలను డ్రిప్ కంపెనీల ప్రతినిధులకు తెలియజేస్తే వెంటనే పరికరాలను పంపిణీ చేస్తామని వివరించారు. లేదంటే యూనిట్ రద్దవుతుందనీ, దీంతో మళ్లీ బయోమెట్రిక్ ద్వారా మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు.

31న డీఐరోడ్డు గణేశుడి నిమజ్జనం



సమావేశంలో పాల్గొన్న కన్ననX తదితరులు

చిత్తూరు కల్చరల్: నగర డీఐరోడ్డులో 41 ఏళ్లుగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శివశక్తి వినాయకస్వామి భక్త బృందం అధ్యక్షుడు కన్ననX తెలిపారు. బుధవారం జరిగిన స్థానిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీఐరోడ్డులో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఈనెల 31న స్వామి ఊరేగింపు, నిమజ్జనం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రామభద్ర, కె.దీపక్, మహేష్, వెంకటేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.37.82 కోట్లతో 13 గ్రామాలకు

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ

● పచ్చజెండా ఊపిన ప్రభుత్వం
● ఆచరణ రూపం దాలుస్తున్న లోకేశ్ హామీ

(ఆంధ్రజ్యోతి - చిత్తూరు)

ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేశ్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచీ గ్రామాలను అభివృద్ధి చేస్తానంటూ పదేపదే ఇస్తున్న హామీ ఎట్టకేలకు ఆచరణ రూపం దాల్చుతోంది. గ్రామ పంచాయతీల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తొలి విడతగా జిల్లాలోని తొమ్మిది పంచాయతీ కేంద్రాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అందుకోసం కిలోమీటరుకు రూ. 25 లక్షల వంతున మొత్తం 151.27 కిలోమీటర్ల మేరకు డ్రైనేజీ నిర్మించేందుకు రూ. 37.82 కోట్లు మంజూరు చేసింది.



పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచీ పట్టణ ప్రాంతాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తానంటూ తరచూ నారా లోకేశ్ వాగ్దానం చేస్తున్న సంగతి తెలిసిందే. పల్లెకు సేవ చేస్తే పరమాత్మకు సేవ చేసినట్టేనని తన ప్రతి పర్యటనలోనూ చెబుతూ వస్తున్న ఆయన దానికి తగ్గట్టే వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో మంత్రిగా తొలి పర్యటనలోనే పీలేరు పంచాయతీలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా రాష్ట్రంలోని 12 జిల్లాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలు అధికంగా వున్న మొత్తం 144 నియోజకవర్గాలను ఎంపిక చేసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతి నియోజకవర్గంలోనూ ఒక పంచాయతీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మొత్తం 2196 కిలోమీటర్ల నిడివితో ఏర్పాటు చేసే ఆ వ్యవస్థ కోసం రూ. 553.09 కోట్లు కేటాయించింది. దాంట్లో భాగంగా జిల్లాలో తిరుపతి అర్బన్ నియోజకవర్గం మినహా మిగిలిన 13 నియోజకవర్గాలలో ఒకో పంచాయతీ చొప్పున ఎంపిక చేసింది. 151.27 కిలోమీటర్ల నిడివితో చేపట్టే ఈ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రూ. 37.82 కోట్లు మంజూరు చేసింది.

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కానున్న పంచాయతీలివే!

మండలం	పంచాయతీ	డ్రైనేజీ నిడివి	మంజూరైన నిధులు
గుడిపాల	179 రామాపురం	7 కిమీ	రూ. 1.75 కోట్లు
కార్వేటినగరం	కార్వేటినగరం	12.40 కిమీ	రూ. 3.10 కోట్లు
రామకుప్పం	రామకుప్పం	11.12 కిమీ	రూ. 2.78 కోట్లు
వి.కోట	వి.కోట	15 కిమీ	రూ. 3.75 కోట్లు
బంగారుపాళ్యం	తగ్గువారిపల్లె	6.42 కిమీ	రూ. 1.60 కోట్లు
మదనపల్లె	ఈశ్వరమ్మకాలనీ	7.75 కిమీ	రూ. 1.93 కోట్లు
రొంపిచెర్ల	రొంపిచెర్ల	15 కిమీ	రూ. 3.75 కోట్లు
పీటీఎం	పీటీఎం	8.34 కిమీ	రూ. 2.08 కోట్లు
సత్యవేడు	సత్యవేడు	14.95 కిమీ	రూ. 3.73 కోట్లు
రేణిగుంట	కరకంబాడి	15 కిమీ	రూ. 3.75 కోట్లు
తిరుపతి రూరల్	పుదిపట్ల	15 కిమీ	రూ. 3.75 కోట్లు
నింద్ర	నింద్ర	13.50 కిమీ	రూ. 3.37 కోట్లు
మొత్తం	13 గ్రామాలు	151.27 కిమీ	రూ.37.82 కోట్లు

70 శాతం నిధులు ఉపాధి హామీ పథకం నుంచే!

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 70 శాతం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచీ మెటీరియల్ కాంపొనెంట్ కింద వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అలాగే మిగిలిన 30 శాతంలో పది శాతం ఆయా గ్రామ పంచాయతీల్లో 14వ ఆర్థిక సంఘం నిధుల్లో అందుబాటులో వున్న మేరకు వినియోగించుకోవాలని ఆదేశించింది. ఇక చివరగా 20 శాతం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ వద్ద అందుబాటులో వున్న కన్వర్జెన్స్ నిధుల నుంచీ వాడుకోవాల్సిందిగా నిర్దేశించింది.

జేఎస్‌వై పథకానికి పురిటినొప్పులు

● ఆరునెలలుగా అందని ప్రోత్సాహక నగదు
● కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

చిత్తూరు టౌన్: కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జననీ సురక్ష యోజన(జేఎస్‌వై) పథకం అమలవుతోంది. ఇందులో భాగంగా ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవించే పేద బాలింతల పౌష్టికాహారం కోసం ఒక్కొక్కరికి రూ.వెయ్యి వంతున ప్రోత్సాహక నగదును అందజేస్తున్నారు. అయితే వైద్యశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఆరునెలలుగా అర్హులకు నగదు అందడం లేదు.

ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాల శాతం పెంచే లక్ష్యంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీల్లో ప్రసవించే తల్లులకు పౌష్టికాహారం కింద రూ.వెయ్యి ప్రోత్సాహక నగదు అందజేస్తున్నారు. ఈ సొమ్ము గతంలో నేరుగా లబ్ధిదారులకే అందజేస్తుండగా, ప్రస్తుతం వారి బ్యాంకు ఖాతాలకే జమ చేస్తున్నారు. దీనికి సంబంధించి మెడికల్ సూపరింటెండెంట్లు, పీహెచ్‌సీల వైద్యాధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు అనుగుణంగా గ్రామాల్లో గుర్తించిన గర్భవతులతో మూడునెలల లోపు ఏఎన్‌ఎంలు బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయిస్తారు. ప్రసవం అయిన రోజు ఏఎన్‌ఎం లేదా స్టాఫ్‌నర్సు బాలింతలతో జేఎస్‌వై పథకానికి దరఖాస్తు చేయిస్తారు. మూడు రోజులలోపు లబ్ధిదారుల వివరాలను కంప్యూటర్‌లో అప్‌డేట్ చేసి అర్హుల ఖాతాలకు నగదు జమ చేయాల్సి ఉంది. అయితే సకాలంలో వివరాలు నమోదు కాకపోవడం, ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో సమస్య వస్తోంది. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో నెలకు 350 వరకు ప్రసవాలు జరుగుతుంటాయి. ఇక్కడ రెండునెలలుగా లబ్ధిదారుల ఖాతాలకు జేఎస్‌వై ప్రోత్సాహక నగదు జమ కావడం లేదు. ఈ విషయమై ఆస్పత్రి ఇన్‌చార్జి ఆర్‌ఎంవో శశికుమార్‌ను వివరణ కోరగా... సంబంధిత సెక్షన్ సిబ్బంది సెలవులో వెళ్ళడంతో సకాలంలో జేఎస్‌వై నగదును ఇవ్వలేకపోతున్నట్లు చెప్పారు.



హౌసింగ్ ఇంజనీర్ల సమీక్షా సమావేశంలో కాంతిలాల్ దండే

ఇళ్ల గ్రౌండింగ్, ఫినిషింగ్‌లపై దృష్టి పెట్టండి

గృహనిర్మాణశాఖ అధికారులకు ఎండీ ఆదేశాలు

చిత్తూరు కలెక్టరేట్: నిత్యం విధులకు ఇలా వచ్చి... అలా వెళ్తే పేదవాడి సొంతింటి కల నెరవేరేదెన్నడని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎండీ కాంతిలాల్ దండే అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండ్రోజుల జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన కలెక్టరేట్ మీటింగ్ హాలులో గృహనిర్మాణ సంస్థ ఈఈ, డీఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇళ్ల నిర్మాణాల ప్రగతి పరంగా జిల్లా వెనుకబడి ఉండడంపై మండిపడ్డారు. మంజూర్ల సంఖ్యను చూచి మురిసిపోవడం మాని, ఇళ్ల గ్రౌండింగ్, ఫినిషింగ్‌పై దృష్టి సారించాలని ఎండీ సూచించారు. ఇందిరా ఆవాస్ యోజన పథకం కింద వివిధ స్థాయిల్లో 31,194 ఇళ్ల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మండలాలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రతి నెలా వెయ్యి ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అర్బన్ హౌసింగ్‌లో చిత్తూరు, తిరుపతి తప్ప అన్ని మున్సిపాలిటీలు వెనుకబడి ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నత్తనడకన నడుస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. వంద శాతం చెల్లింపులు జరగాలనీ, నిధుల కొరతతో ఆలస్యమైతే డ్వామా అధికారులతో తరచూ సంప్రదించాలని సూచించారు. హౌసింగ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల ప్రగతి పరంగా మదనపల్లె, శ్రీకాళహస్తి మున్సిపాలిటీలు అత్యంత వెనుకబడి ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీరాములు, పీడీ బి.ధనంజయుడు తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ రైతులకు శుభవార్త

● 26,964మందికి రూ.18.39 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ
● ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

చిత్తూరు సిటీ: 2015వ సంవత్సరంలో వేరుశనగ పంటను సాగు చేసి దెబ్బతిన్న రైతులకు ఇంతకాలంగా పెండింగ్‌లో వున్న ఇన్‌పుట్ సబ్సిడీని మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీచేసింది. 2015లో జిల్లాలోని 1,71,894 మంది రైతులు వేరుశనగ పంటను సాగుచేశారు. అయితే అప్పట్లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆ పంటలో 33శాతానికి పైగా నష్టం వాటిల్లింది.దానికి గాను 2016నవంబర్ 10వ తేదీన రూ. 128.61 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం మంజూరు చేసింది. దానికిగాను 26,964 మంది రైతులకు గాను జమ కావాల్సిన రూ.18,39,73,032 ఇంతకాలం ఖజానాలో పెండింగ్ వుండిపోయింది.ఈ విషయమై ఖజానా అధికారులు ఆర్థికశాఖ ఆమోదం కోసం ఆ ఫైలును వ్యవసాయశాఖకు తిప్పి పంపారు. అయితే దాన్ని జిల్లా వ్యవసాయశాఖ అధికారులు కమిషనరుకు పంపడంతో వ్యవసాయశాఖ కమిషనరు మన్మోహన్‌సింగ్ ఆ ఫైలును రీ వేలిడేషన్ చేస్తూ బుధవారం ఆదేశాలిచ్చారు.దీంతో జిల్లాలో ఇంతకాలంగా పెండింగ్‌లో వుండిన ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందనుంది. నష్టపోయిన రైతుల ఆధార్ కార్డుల ఆధారంగా ఆయా బ్యాంకు ఖాతాల్లో వారం పదిరోజుల్లో జమకానుంది. దాంతో రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ నేరుగా వారి ఖాతాల్లోకి చేరనుంది.

‘నంద్యాల’ ప్రచారాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం

లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జి

తిరుపతి (తిలక్‌రోడ్): నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నిక ప్రచారాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జి తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వైసీపీ, టీడీపీ నాయకులు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ప్రజా సమస్యలు, రాష్ట్రాభివృద్ధిని పక్కనపెట్టి నిత్యం నంద్యాలలో మకాం పెట్టడం దారుణమన్నారు. ఈ ప్రచారాలపై తమ పార్టీ ఏర్పాటు చేసిన ఎలక్షన్ వాచ్ కమిటీ ద్వారా అందిన నివేదికల ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో బాలసుబ్రహ్మణ్యం, సురేష్, సత్యనారాయణ, రామారావు పాల్గొన్నారు.

16 మండలాల్లో వర్షాలు

చిత్తూరు కలెక్టరేట్: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో గడచిన 24 గంటల్లో జిల్లావ్యాప్తంగా 16 మండలాల్లో మోస్తరు వర్షాలు కురిసాయి. అత్యధికంగా యాదమరి మండలంలో 43 మి.మీ., అత్యల్పంగా రామకుప్పం మండలంలో 2 మి.మీ. వర్షపాతం నమోదైంది. మండలాలవారీగా.. సోమలలో 25.8, సదుంలో 6.8, పాకాలలో 2.2, ఎస్‌ఆర్‌పురంలో 12.6, పాలసముద్రంలో 19.2, గంగాధరనెల్లూరులో 34.2, పెనుమూరులో 24.6, పూతలపట్టులో 15.4, తవణంపల్లెలో 2.6, చిత్తూరులో 25, గుడిపాలలో 34, యాదమరిలో 43, బంగారుపాళ్యంలో 23.6, బైరెడ్డిపల్లెలో 12.6, వి.కోటలో 28.4, రామకుప్పంలో 2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈనెల జిల్లా సగటు 117.4 మి.మీ. కాగా, బుధవారం నాటికి 140.4 మి.మీ. వర్షపాతం నమోదవడం విశేషం.

ఇసుక నిర్ణీత ధరకు మించి అమ్మితే

1100కు ఫిర్యాదు చేయండి

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశం

చిత్తూరు కలెక్టరేట్: నిర్ణీత ధరకు మించి ఇసుక విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే నెం.1100కు ఫిర్యాదు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్న లక్ష్యంతోనే అర్హులకు గృహాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నిర్దేశిత లక్ష్యం మేరకు పట్టణ, గ్రామీణప్రాంతాల్లో ఇళ్ల గ్రౌండింగ్ జరిగేలా కలెక్టర్లు శ్రద్ధ చూపాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీకేంద్రాలు, వైద్యశాలలు, పారిశ్రామిక వాడల్లో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, అంగన్‌వాడీ కేంద్ర భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని చెప్పారు. ఉద్యాన పంటలవైపు రైతాంగం మొగ్గుచూపేలా చైతన్యం తేవాలనీ, సంక్షేమ పథకాల లబ్ధి అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో గృహనిర్మాణశాఖ ఎండీ కాంతిలాల్ దండే, జేసీ పీఎస్ గిరీషా, జేసీ-2 చంద్రమౌళి, ట్రైనీ కలెక్టర్ కీర్తిచేకూరి, అధికారులు పాల్గొన్నారు.

నిజానిజాలు పరిశీలించకుండా

తహసీల్దార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు తగదు

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆందోళన

చిత్తూరు కలెక్టరేట్ : నాగలాపురం తహసీల్దారు రేణుకపై నిబంధనలకు విరుద్ధంగా ఎస్ఐ కేసు నమోదు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఖండించింది. బుధవారం సాయంత్రం అసోసియేషన్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఆర్ఓఆర్ మ్యుటేషన్‌కు సంబంధించి తప్పు జరిగినట్లు భావిస్తే తదుపరి అప్పిలేట్ అధికారి చిత్తూరు ఆర్డీవోకు అప్పీల్ చేయకుండా నాగలాపురం మండలం ద్వారకాపురం నివాసి శ్రీనివాస యాదవ్ ఇచ్చిన ఫిర్యాదుతో తహసీల్దార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఏ మేరకు సబబని రెవిన్యూ సంఘ అధ్యక్షుడు ఎం.విజయసింహారెడ్డి ప్రశ్నించారు.రెవిన్యూ అధికారులపై ఫిర్యాదువస్తే కూలంకషంగా విచారణ జరిపి 154 సీఆర్‌పీసీ ప్రకారం కేసు నమోదుకు అర్హమైందో కాదో ముందుగా పరిశీలించాలని 2016 నవంబర్ 1న పోలీసులకు డీజీపీ మెమో జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాగలాపురం ఎస్ఐ డీజీపీ ఇచ్చిన మెమో పాటించకుండా,కేసు నమోదు చేయడం సరికాదన్నారు.

ఇప్పటికైనా తహసీల్దార్ రేణుకపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ ఉద్యోగులందరూ ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.అసోసియేషన్ కార్యదర్శి నరసింహులు నాయుడు, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు పార్థసారధి, హేమాద్రిరాజు, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన

న్యాయవాదులు

తిరుపతి (లీగల్): 2012 ముందు కేసులను పరిష్కరించాలన్న హైకోర్టు ఉత్తర్వులకు నిరసనగా తిరుపతి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించారు. బార్ అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు, కక్షిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని హైకోర్టు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ విషయమై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తున్నామన్నారు. ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్ పాల్గొన్నారు.

31న ఉద్యోగ మేళా

తిరుపతి (టీటీడీ): ఎస్వీయూ మొదటి గేటు వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఈనెల 31వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకుడు ఆర్.లోకనాథం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీసిటీలోని ఎంఎస్‌సీ కంపెనీలో ట్రైనీస్ ఉద్యోగాలకు నిర్వహించే మేళాకు 18-24 ఏళ్లలోపు ఉన్న ఇంటర్ చదివినవారు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 95050 23016, 96761 65850 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎంఆర్ టీకా పంపిణీలో

మొదటిస్థానమే లక్ష్యంగా పనిచేయాలి

నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి

చిత్తూరు అర్బన్: ఎంఆర్ టీకా పంపిణీలో జిల్లాను మొదటిస్థానంలో నిలపడమే లక్ష్యంగా వైద్యశాఖ అధికారులు, సిబ్బంది పనిచేయాలని రాష్ట్ర నోడల్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ఆమె పీహెచ్‌సీలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఎంఆర్ వ్యాక్సినేషన్ లో జిల్లా రాష్ట్రస్థాయిలో 5వస్థానంలో ఉందనీ, దీనిని మొదటి స్థానానికి చేర్చాలన్నారు. ప్రతి బిడ్డకూ టీకా అందించి తట్టు, రుబెల్లా నుంచి రక్షించాలన్నారు. మాతాశిశు మరణాల అడ్డుకట్టకు జిల్లాలో 12 హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో 51 పీహెచ్‌సీలకు ఎ-గ్రేడు, 39 పీహెచ్‌సీలకు బి -గ్రేడు, 12 పీహెచ్‌సీలకు సి-గ్రేడు ఇచ్చినట్లు గుర్తుచేశారు. సి-గ్రేడ్‌పొందిన నగరిమడుగు, జిల్లేళ్లమంద, మహల్ పీహెచ్‌సీల్లో వైద్యసేవలను మెరుగు పరచాల్సి ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి, డీసీహెచ్ఎస్ సరళమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ ఆదాయం

వరసిద్ధుడికి రూ.53.77 లక్షలు



ఐరాల(కాణిపాకం): కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.53,77 లక్షలు లభించినట్లు ఈవో పూర్ణచంద్రరావు తెలియజేశారు. బుధవారం ఆలయ ఆస్థాన మండపంలో భక్తుల కానుకల లెక్కింపు జరిగింది. ఇందులో 65 గ్రాముల బంగారం, 570 గ్రాముల వెండి, 655 యూఎస్ డాలర్లు, 135 యూఏఈ దీరామ్స్, 172 సౌదీఅరేబియా రియాల్స్ లభించినట్లు ఈవో వివరించారు. అన్నదానం వద్ద ఏర్పాటు చేసిన హుండీ ద్వారా రూ.6,702 ఆదాయం లభించగా, హుండీలో 18 పాత వెయ్యి నోట్లు, 35 ఐదువందల రూపాయల నోట్లు వచ్చినట్లు తెలిపారు. హుండీ ఆదాయం పూర్తిగా 18 రోజుల్లో వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏసీ వెంకటేష్, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు స్వాములు, ప్రసాద్ పాల్గొన్నారు.

ముక్కంటికి రూ.71.67లక్షలు



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ హుండీ ఆదాయం రూ.71,67,787లు వచ్చిందని ఈవో భ్రమరాంబ తెలిపారు. ఈవో పర్యవేక్షణలో బుధవారం హుండీల ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీలను తెరచి లెక్కించగా 37గ్రాముల బంగారం, 294.750కిలోల వెండి, 129విదేశీ కరెన్సీ వచ్చాయి. ఈ నెల 9వ తేదీ నుంచి 14 రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ గురవయ్యనాయుడు, సభ్యులు గుర్రప్పశెట్టి, పీఎం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు
సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?
బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!
టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..



ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.

ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ……………
2. HAET ……………
3. THBA ……………
4. RSHU ……………

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుక
జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

కళలన్నీ నిక్షిప్తమై నవరసాలను ఒలికించే కళ 'హరికథ'. ఇలాంటి హరికథాగానంలో విశేష గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి వెంకటేశ్వర్లు. హరికథాగానంలో తన హావభావాలతో ప్రతిచోటా ప్రేక్షకులను రంజింప చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతోపాటు పలు దేశాల్లో హరికథాగానం చేశారు. ఎందరో ప్రముఖుల నుంచి సత్కారాలు, బిరుదులు అందుకున్నారు. సౌత్ అమెరికా నుంచి గౌరవడాక్టరేట్ సైతం అందుకుని మన హరికథ కళకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చారు.



లెక్కకు మిక్కిలి సత్కారాలు..

వై.వెంకటేశ్వర్లు పొందిన సత్కారాలు, సన్మానాలకు లెక్కలేదు. కంచి కామకోటి పీఠం, ద్వారం వెంకటస్వామినాయుడు సత్కారం, గణపతి సచ్చిదానంద స్వామి,చిన్న జియ్యర్‌స్వామీజీలతో సత్కారం అందుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో 2017 సంక్రాంతి సంబరాల్లో పురస్కారం పొందారు.శ్రీవిద్యానికేతన్ వార్షికోత్సవాలలో ఎం.మోహన్‌బాబు నుంచి సత్కారం అందుకున్నారు.

నవరస సమ్మోహనుడు
వెంకటేశ్వర్లు భాగవతార్

తిరుపతి (టీటీడీ)

చిత్తూరు జిల్లా దేవళంపేట అనే కుగ్రామంలో 1966లో వై.చెన్నమ్మ, ఆంజనేయులు నాయుడు దంపతులకు వెంకటేశ్వర్లు 14వ సంతానంగా పుట్టారు. ఆయన పుట్టిన ఆరు నెలలకే తండ్రి దివంగతులయ్యారు. చిన్నప్పుడే ఆయనలో ఆధ్యాత్మిక భావాలు పాదుకున్నాయి. అప్పట్లో వారి గ్రామంలో జరిగిన మహాభారత యజ్ఞంలో ప్రముఖ హరికథ కళాకారుడు కోవూరి శేషగిరిరావు చెప్పిన హరికథ తనను ఆకర్షించడంతో ఆయనలాగా హరికథలు చెప్పాలనుకున్నారు. ఆ ఆసక్తితో 1982లో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాలలో 50 రూపాయల ఉపకార వేతనంతో 'హరికథ విశారద' 4 సంవత్సరాల కాల వ్యవధి కోర్సులో చేరారు. ఆనాటి గురువులు, హరికథకు వన్నె తెచ్చిన సినీ నేపథ్య గాయకులు దివంగత వంగళ పట్టాభి భాగవతార్, దివంగత భాస్కర్ రామారావు గార్ల వద్ద శిక్షణ పొందారు. వారి ప్రశంసలు అందుకున్నారు. గురువులిచ్చిన ప్రోత్సాహంతో హరికథాగానాన్ని మరింత మెరుగుపరచుకున్నారు. ఎన్నోచోట్ల హరికథా గానంచేశారు.. ఎందరినుంచో ప్రశంసలు అందుకున్నారు. తాను విద్యనభ్యసించిన తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర సంగీత, నృత్య కళాశాలలో 2003 నుంచి ఒప్పంద అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.వివిధ ప్రభుత్వ సామాజిక, సంక్షేమ కార్యక్రమాలను హరికథ కళా రూపంలో ప్రచారం చేస్తున్నారు.

విదేశాల్లోనూ..

2010వ సంవత్సరంలో అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జాలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీనివాస కళ్యాణంలో హరికథాగానం చేశారు. అదే కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సినీ నేపథ్య గాయని, పద్మశ్రీ పి.సుశీల ఎంతో ముగ్ధురాలై, చెన్నైలోని తన సొంత ట్రస్ట్ ద్వారా వెంకటేశ్వర్లుతో హరికథా గానం ఏర్పాటు చేశారు. అదే కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు, దివంగత పీబీ శ్రీనివాస్ చేతులమీదుగా ఆయనను సన్మానించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తన తండ్రిగారి సంస్మరణార్థం నెల్లూరులో నిర్వహించిన కథకథా సప్తాహంలో వీరి హరికథను ఏర్పాటు చేసి, ఎం.వెంకయ్యానాయుడు చేతులమీదుగా సన్మానించారు. దీంతోపాటు ఎం.వెంకయ్యానాయుడు తన స్వర్ణభారత్ ట్రస్టులోని వృద్ధాశ్రమాలలో భారత, భాగవతం, రామాయణ ఇతిహాసాలను గానం చేసే కళాకారుడిగా వెంకటేశ్వర్లును నియమించారు.



ప్రముఖ సినీ నేపథ్య గాయని పి.సుశీలచే సత్కారం



ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు దివంగత పీబీ శ్రీనివాస్ అభినందనలు



ఎం.వెంకయ్య నాయుడుచే సత్కారం

9 వేలకు పైగా ప్రదర్శనలు..

వెంకటేశ్వర్లు రోజూ ఏదో ఓ చోట హరికథాగానం చేయని రోజు లేదంటే అతిశయోక్తి కాదేమో. ఒక్కోసారి రోజుకు రెండు మూడు చోట్ల కూడా హరికథలు వినిపించిన సందర్భాలున్నాయి. ఇప్పటివరకూ ఈయన ప్రపంచవ్యాప్తంగా 9 వేలకు పైగా హరికథ కళా ప్రదర్శనలు ఇచ్చారు. ఏకధాటిగా 48 గంటల పాటు హరికథా గానం చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొందారు. ఇటీవలే వై.వెంకటేశ్వర్లుకు యూనివర్శిటీ ఆఫ్ సౌత్ అమెరికా నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. వివిధ కళాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు హరికథా సుదర్శన్, యువ కథారత్న, హరికథా గాన గంధర్వ బిరుదులు అందుకున్నారు. తాను భాగవతార్‌గా రాణించడమే కాకుండా దాదాపు 20 మంది ఔత్సాహిక హరికథా కళాకారులను తీర్చిదిద్దారు.

హరికథకులకు నంది అవార్డులివ్వాలి



భాగవతారిణి, సినీ నటి కళ్యాణి

తండ్రి హరికథా భాగవతార్. ఆయన నుంచి వారసత్వంగా ఆ కళను అందిపుచ్చుకున్న కళ్యాణి భాగవతారిణిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమాల్లోనూ రాణించారు. మరుగున పడుతున్న హరికథ కళను బతికించడం కోసం సొంతూరు విజయనగరంలో గురుకులం స్థాపిస్తున్నారు. ఇతర కళల్లాగే హరికథ కళాకారులకూ ప్రభుత్వం నంది అవార్డులు ఇవ్వాలంటున్నారామె. తిరుపతి మహతిలో మూడు రోజులపాటు జరిగిన హరికథోత్సవాలకు విచ్చేసిన ఆమెతో ఆంధ్రజ్యోతి మాటా మంతీ..

- తిరుపతి (టీటీడీ)



? హరికథలో మీ ప్రస్థానం, సినీ రంగ ప్రవేశం..

! మా నాన్న పడాల రాందాసు గారు హరికథకులు. అందువలన నాకూ చిన్నప్పటి నుంచే హరికథలపై ఆసక్తి ఏర్పడింది. నా గురువు నాన్నగారే. ఆయన వద్ద మొదట సీతాకల్యాణం నేర్చుకున్నాను. ఇప్పటివరకు ఆ కథను వందలసార్లు గానం చేశా. హరికథలో నా హావభావాలు పరిశీలించిన చలనచిత్ర దర్శకులు, నిర్మాతలు నాకు సినిమాల్లో నటించే అవకాశం కల్పించారు.

? హరికథ ప్రాచుర్యం పొందకపోవడానికి కారణం..

! హరికథ శాస్త్రీయ సంప్రదాయ కళల సమాహారం. అయితే ప్రభుత్వం దీనిని జానపద కళల్లో ఒక భాగం చేసింది.దీంతో ఈ కళకు గుర్తింపు తగ్గింది.కనీసం ప్రభుత్వం నాటక రంగానికి ఇచ్చినంత గుర్తింపు ఇవ్వకపోవడం శోచనీయం.

? హరికథ కళకు గుర్తింపు కోసం..

! ప్రభుత్వం చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు నంది అవార్డులు ఇస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా హరికథా కళాకారుల పోరాటాల వల్ల ప్రభుత్వం ఇటీవలే హంస అవార్డు ఇవ్వడానికి గల సాధ్యాసాధ్యాలపై చర్యలు చేపట్టింది.నా వంతుగా హరికథకు నంది అవార్డు ఇవ్వడానికి,రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టర్ విజయ్‌భాస్కర్‌గారితో ఇటీవల చర్చించాను.


? సినిమాల్లో హరికథ సన్నివేశాలు తగ్గాయి..

! సంప్రదాయ విలువలతో సినిమా నిర్మాణం చేపట్టాలంటే నిర్మాతలకు వ్యాపార పరంగా కష్టం కావడంతో హరికథ సన్నివేశాలు తగ్గాయి. అయితే అప్పుడప్పుడు సంప్రదాయ కళలకు విలువనిచ్చే కళాతపస్వి విశ్వనాథ్, వర్తమాన దర్శకుడు క్రిష్, జనార్ధన మహర్షి తదితరులు అడపాదడపా హరికథ కళను పరిచయం చేస్తున్నారు.

? హరికథకోసం మీరేం చేస్తున్నారు..

! హరికథ కళను శాశ్వతం చేయడానికి మా జన్మస్థలం విజయనగరంలో హరికథా గురుకులం స్థాపిస్తున్నా. ఈ నెల 31వ తేది హరికథా పితామహులు ఆదిభట్ల నారాయణ దాసు గారి జయంతి సందర్భంగా వారి 8 అడుగుల కాంస్య విగ్రహాన్ని విజయనగరం సంగీత కళాశాలలో ప్రతిష్ఠాపన చేస్తున్నాం. నా సొంత నిధులతో శ్రీ ఆదిభట్ల కళాపీఠం ఏర్పాటు చేశా. ఈ పీఠం ద్వారా ఎందరో హరికథా కళాకారులను పరిచయం చేస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం హరికథ కళాకారులకు నంది, గరుడ అవార్డులతో పాటు ఇతర కళాకారులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పద్మశ్రీ పురస్కారాలు ఇస్తే బాగుంటుంది. హరికథను తిరుమల తిరుపతి దేవస్థనం మాత్రమే గుర్తించి, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేలాది మందికి అవకాశాలు ఇస్తోంది. రాష్ట్రప్రభుత్వం కూడా ఆదిశగా చర్యలు చేపడితే బాగుంటుంది.

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించి నందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్విమాసున్ (చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్ (ఇండియా)
సి) లిన్ డాన్ (చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్ జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవీపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్ (కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ ముజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మంధన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హాంగ్జౌ(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుదాషెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్తాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్తాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సోహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లేట్ క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్తాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేధోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్తాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎస్.సి.జమీర్ బి) రోషన్ దలాల్
సి) అమృత పట్నీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) ఛత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకీబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూహెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నియా

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యానా

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ఠక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝారియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్‌ఎల్‌బి/ ఎల్‌ఎల్‌ఎం/ బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ ఆర్‌ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్ సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం


9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్ సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్ సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్ పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్ ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్ వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్ స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్ / మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్ సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్ సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు: 6**
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్ / ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్ / ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

సీఎంను కలిసిన టీడీపీ నాయకులు



కుప్పం రూరల్ : ముఖ్యమంత్రి చంద్రబాబును బుధవారం కుప్పం పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు సుబ్బు, ఎంపీటీసీ ఉమాపతి కలిశారు. కుప్పం అభివృద్ధిపై వివరాలను సీఎంకు వివరించారు. కుప్పం, దళవాయి కొత్తపల్లె, అనిమిగానిపల్లె, తంబిగానిపల్లె, లక్ష్మీపురం, కమతమూరు, శెట్టిపల్లె, గుత్తార్లపల్లెలను కలిపి మునిసిపాలిటీ చేయడానికి కృషి చేయాలని కోరారు.

రెండో రోజూ సర్వర్ మొరాయింపు





రామకుప్పంలో ఉలవలు, జిప్సం కోసం బారులుదీరిన రైతులు, శాంతిపురంలో ఉలవలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రామకుప్పం : మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో ఉలవలు, జిప్సమ్ పంపిణీకి బుధవారం కూడా సర్వర్ కష్టాలు తప్పలేదు. సర్వర్ పనిచేయక మంగళవారం వెనుదిరిగిన వందలాది మంది రైతులు బుధవారం ఉదయం 8 గంటల నుంచే వ్యవసాయ కార్యాలయం వద్ద బారులు దీరారు. ఉదయం 10 గంటల వరకు సర్వర్ పనిచేయకపోవడం, రైతు పెద్ద సంఖ్యలో తోపులాటకు పాల్పడడంతో పంపిణీకి అడుగడుగునా ఆటంకం ఏర్పడింది. బారికేడ్లు ఏర్పాటు చేసిన తర్వాత పలుసార్లు సర్వర్ డౌన్ కావడం పూర్తిస్థాయిలో పంపిణీకి అవకాశం లేకుండా పోయింది. సుమారు 500 మందికి పైగా రైతులు క్యూలైన్ లో బారులుదీరినప్పటికీ 30 మందికి మాత్రమే పంపిణీ చేశారు.

ఉలవల కోసం బారులుదీరిన రైతులు

శాంతిపురం : స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం రైతులకు ఉచితంగా ఉలవలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీడీసీఎంఎస్ చైర్మన్ శ్యామరాజు మాట్లాడుతూ విత్తనాలు తీసుకున్న రైతులు సకాలంలో విత్తుకుని మంచి దిగుబడులు సాధించాలన్నారు. వేరుశనగ సాగు చేయని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను అందించాలన్నారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ చలపతిస్వామి, ఎంపీపీ పుష్ప, ఎంపీడీవో సత్యనారాయణ, ఏవో అప్పాజీ, ఏఈవో మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచేవారే ప్రజాసేవకులు

ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గౌనివారి

శాంతిపురం : ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నవారే ప్రజా సేవకులు అవుతారని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల సచివాలయంలో సంకల్ప సిద్ధి సమావేశం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులచేత నవ భారత నిర్మాణ ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, పేదరిక నిర్మూలన, అవినీతి రహితం, ఉగ్రవాద రహితం, మతతత్వ రహితం, కులతత్వ రహితం దేశంలో లేకుండా చేసేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సీడీసీఎంఎస్ చైర్మన్, శ్యామరాజు, రెస్కో వైస్ చైర్మన్ చలపతిస్వామి అన్నారు. ప్రతిపల్లెలో ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పుష్ప, మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసులు, స్థానిక నేతలు ఉయ్యాల జయరామరెడ్డి, కేశవులు, బసవరాజు, చంద్ర, రుద్రప్ప, నారాయణప్ప, గోవిందప్ప, వెంకటరమణ, పురుషోత్తం, ఏపీడీ చెన్నకేశవులు, ఏపీవో లావణ్య పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం



మాట్లాడుతున్న మేనేజర్ విజయ్‌కుమార్

రామకుప్పం : తమ బ్యాంకు పరిధిలో ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యంగా కృషి చేస్తున్నామని సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ విజయకుమార్ తెలిపారు. బుధవారం నిర్వహించిన ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము అందిస్తున్న సేవలతో 19 వేల మంది ఖాతాదారులు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. ఖాతాదారులు అందరూ తమ అకౌంట్లను ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేసుకోవాలన్నారు. బ్యాంకు సిబ్బందితో బాటు నేతలు ఉబేదుల్లా, కృష్ణానాయక్, బాబునాయక్, ఆర్ బాబు, పాల్గొన్నారు.

డిక్షనరీల పంపిణీ

బైరెడ్డిపల్లె : కమ్మనపల్లె గురుకుల పాఠశాల విద్యార్థినులకు బుధవారం బైరెడ్డిపల్లె వాసవి ఫౌండేషన్ ప్రతినిధి గోపాలకృష్ణ ఉచితంగా డిక్షనరీలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ లోకనాథం, వాసవి ఫౌండేషన్ సభ్యులు కృష్ణభగవాన్, ప్రసన్నకుమార్, కరుణాకర్, వార్డెన్ భువనేశ్వరి పాల్గొన్నారు.

గ్రామానికి దారి చూపండి

శాంతిపురం : మండల పరిధిలోని బెండంపల్లె గ్రామానికి దారి సౌకర్యం కల్పించాలని తహసీల్దార్ శ్రీనివాసులుకు ఆ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి దారి లేక రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.

ప్రభుత్వ పథకాలు
ప్రజలకు చేరాలి

గుడుపల్లె : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో బాబు రావు పేర్కొన్నారు. బుధవారం సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ స్త్రీశక్తి భవనంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించేందుకు కృషి చేయాల న్నారు. అర్హులైన పేదలకు ఎన్టీఆర్ గృహ వసతి కల్పించాలన్నారు. ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలన్నారు. జడ్పీటీసీ బేటప్ప, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అధికారులు పాల్గొన్నారు.

సంకల్ప సిద్ధితో నవభారత నిర్మాణం సాధ్యం



కుప్పంలో సంకల్ప సిద్ధి ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కుప్పం: సంకల్ప సిద్ధితో నవ భారత నిర్మాణం సాధ్యమని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. కుప్పంలో బుధవారం సంకల్ప సిద్ధిలో భాగంగా నవ భారత నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక మండల సచివాలయంలో సమావేశమై నవభారత నిర్మాణం కోసం మూకుమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వచ్ఛత, పేదరిక, అవినీతి, ఉగ్రవాద, మతతత్వ, కులతత్వ రహిత భారత్ కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజ్‌కుమార్, ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దారు మునినారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి టంగుటూరి
సేవలు మరవలేనివి



టంగుటూరికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

గుడుపల్లె : ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్రాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని ఎంఈవో శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం గుడుపల్లె ఉన్నత పాఠశాలలో ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాశం పంతులు తన పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నవానకే కూలింది!



ద్రావిడ విశ్వవిద్యాలయంలో కూలిన ప్రహరీ

కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయంలో చిన్న వానకే కుప్పకూలిన ప్రహరీ గోడ నిర్మాణ నాణ్యతను ప్రశ్నిస్తోంది. యూనివర్సిటీ ప్రవేశ మార్గానికి ఎడమవైపున ఆ మధ్య ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన భవనాలను నిర్మించారు. ఇక్కడ కొండలు, గుట్టలున్నాయి. ఈ భవనాల చుట్టూ ప్రహరీ నిర్మాణానికి గతంలో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు కడి, ఎడమల మాత్రం కొద్దిదూరం ప్రహరీ నిర్మించి ఆపేశారు. ఇందులో ఎడమ వైపున నిర్మించిన ప్రహరీ ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు కుప్పకూలిపోయింది. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు భవనాలు ఎతైన ప్రదేశంలో ఉన్నాయి. వాటికి దిగువ భాగాన పల్లపు ప్రాంతంలో ఉన్న ఆర్చికి ఆనుకుని ప్రహరీ కొంత భాగం నిర్మించారు. ఎడమ వైపున ఉన్న ప్రహరీకి పై భాగాన గుట్టలు ఉన్నాయి. ఇక్కడ వాటర్ షెడ్డు డిపార్టుమెంటు రెండు వాటర్‌షెడ్లను కూడా నిర్మించింది. పై భాగాన వాటర్‌షెడ్డు నిర్మించిన పుడు వానలు వస్తే ఆ వాన నీరు అక్కడ నిలిచి, మరీ ఎక్కువైతే కింది భాగానికి పొంగి ప్రవహిస్తుంది.ప్రస్తుతం అదే జరిగింది. ద్రావిడ వర్సిటీకి రూ.లక్షల్లో నష్టం మిగిల్చింది. కనీసమైన బేస్‌మెంటు లేకుండా పైపైనే కట్టడం నిర్మించినట్లు కుప్పకూలిన ప్రహరీని గమనిస్తే అర్థమైపోతుంది. ఎక్కడైనా ప్రహరీ అంటే ప్రధాన భవనాలకు చుట్టూ నిర్మిస్తారు. ఇక్కడ మాత్రం ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ప్రవేశద్వారానికి కుడి, ఎడమల కొంత దూరం మాత్రమే నిర్మించి వదిలేశారు. దీనివల్ల ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు భవనాలకు ప్రత్యేకంగా చేకూరిన రక్షణ ఏమీ లేదు. అటువంటపుడు ముక్కలుగా ప్రహరీని ఎందుకు నిర్మించారన్నది ప్రశ్న. కుడివైపున నిర్మించిన ప్రహరీ భాగం కూడా నేడో, రేపో కూలేందుకు సిద్ధంగా ఉంది. దీనిపై ద్రావిడ విశ్వవిద్యాలయం డీఈ భాస్కర్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా, ప్రహరీకి పై భాగాన ఉన్న వాటర్‌షెడ్డు నిర్మాణాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరి, అది కిందికి ప్రవహించడంతో ప్రహరీ కూలిందని చెప్పారు. నిధులు చాలకపోవడం వల్ల పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మాణం చేయలేదని, అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపుతున్నామని వివరించారు.

మంత్రిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

పలమనేరు : నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి, స్థానిక శాసనసభ్యుడు అమరనాథరెడ్డిని రాజకీయ దురుద్దేశంతో విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని టీడీపీ నాయకులు హెచ్చరించారు. గ్రామాల్లోకి వెళ్లి చూస్తే అభివృద్ధి ఏ స్థాయిలో జరుగుతోందో కనిపిస్తుందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందనే భయంతోనే వైసీపీ విమర్శలు చేస్తోందన్నారు. టీడీపీ నాయకులు జగదీష్‌నాయుడు, ఆర్‌బీసీ కుట్టి, నాగరాజు, ప్రసాద్ నాయుడు, సోమశేఖర్, వెంకటరమణారెడ్డి, గుణశేఖర్ రెడ్డి, బ్రహ్మయ్య, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో టమోటా పంటకు నష్టం



పలమనేరు : మండలంలోని పెంగరగుంట సమీపంలో మంగళవారం రాత్రి ఏనుగుల గుంపు చంద్రారెడ్డికి చెందిన టమోటా పంటపై దాడి చేసి సుమారు రూ.లక్షకు పైగా నష్టం చేకూర్చాయి. కొద్ది రోజులుగా మండలంలోని ముసళ్ళమడుగు, కాలువపల్లె, గొబ్బిళ్ళకోటూరు, పి.వడ్డూరు గ్రామాల్లో తరచూ ఏనుగులు దాడులు చేస్తున్నాయి.

నేడే కార్పొరేషX రుణాలకు ఇంటర్వ్యూలు

పలమనేరు రూరల్ : రూరల్ మండలంలో వివిధ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 24వ తేది ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో హుర్మతX తెలిపారు. ఇంటర్వ్యూలకు ఒరిజనల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని ఆమె కోరారు.

కొనసాగుతున్న పోస్టల్ ఉద్యోగుల సమ్మె



పలమనేరు : పట్టణంలోని పోస్టాఫీసు ఎదుట బుధవారం తపాలా శాఖ సిబ్బంది సమ్మె చేపట్టారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణను, కొత్త పెన్షX విధానాన్ని మానుకోవాలన్నారు. పలమనేరు తపాలా అధికారి విజయ్‌కుమార్, నేషనల్ ఫెడరేషX ఆఫ్ పోస్టల్ ఎంప్లాయ్స్ నాయకులు సుబ్రహ్మణ్యం, గోవిందయ్య, దేవరాజులు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ధర్నాకు పలమనేరు సీఐటీయూ డివిజX కార్యదర్శి ఓబులరాజు సంఘీభావం తెలిపారు.

ఎస్‌బీఐ కస్టమర్ సర్వీసు పాయింట్ ప్రారంభం

పలమనేరు : వినియోగదారులకు సేవలందించేందుకే కస్టమర్ సర్వీసు పాయింట్‌ను ప్రారంభిస్తున్నట్లు ఎస్‌బీఐ డిప్యూటీ బ్రాంచX మేనేజర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎంబీటీ రోడ్డు పక్కన కేశవుల నాయుడు కాంప్లెక్స్‌లో సీఎస్‌పీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా రూ.20 వేల వరకు జమ చేయుటకు, వారివారి ఖాతాలోని సొమ్ము డ్రా చేసుకునేందుకు, ఇతర బ్యాంకులకు సంబంధించి రూ.10 వేల వరకు డ్రా చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు రమణబాబు, హట్‌సX , ట్రైనింగ్ ఆఫీసర్ విజయ్‌కుమార్, అకౌంటెంట్ రమణ నాయక్, క్యాష్ ఆఫీసర్ రవికుమార్, కరీముల్లా, ఛీప్ మేనేజర్ చౌడేశ్వరX , సీఎస్‌పీ ఇX చార్జి సురేష్ పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీపై సదస్సు



గంగవరం : మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఈసీఈ గ్రాడ్యుయేట్స్‌కు ఉపాధి అవకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఆర్‌డీవో శాస్త్రవేత్త వెంకటరమణ మాట్లాడుతూ దేశ ప్రగతిలో శాస్త్రవేత్తల భూమిక, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషX ఇంజనీరింగ్ విద్య ఆవశ్యకత, విద్యార్థుల బాధ్యత గురించి వివరించారు. ఛైర్మX రవీంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో శాస్త్రవేత్త వెంకటరమణను కళాశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో అకడమిక్ అడ్వైజర్ రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతX రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ మురళీమోహX , అధ్యాపకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవుదాం

బంగారుపాళ్యం : రాష్ట్రాభివృద్ధిలో మన మందరమూ భాగస్వాములవుదామని ఎంపీపీ సుచిత్ర పిలుపునిచ్చారు. మండల పరిషతX కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి బుధవారం సంకల్ప దీక్షా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మహేంద్ర, జనార్ధX గౌడ్, వేణుగోపాల్,, ఎంపీటీసీలు అరవిందబాబు, భారతి, శ్రీనివాసులుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయాలి

పలమనేరు : మున్సిపాలిటీలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అందరూ కృషి చేయాలని మున్సిపల్ ఛైర్‌పర్సX శారదకుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషX ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు అవకాశం ఉన్నందున మరుగుదొడ్లు లేని వారు నిర్మించుకునేందుకు కౌన్సిలర్లు కృషి చేయాలన్నారు. ఐదు మసీదుల మరమ్మతులు, నిర్వహణ, విద్యుద్దీకరణ కోసం రూ.20 వేలు చొప్పున రూ.లక్ష మంజూరైందని తెలిపారు. గాంధీనగర్, గంటావూరు, గొబ్బిళ్ళకోటూరు, టీఎస్ అగ్రహారం, బోడిరెడ్డిపల్లె గడ్డూరు కాలనీ, బొమ్మిదొడ్డి, నీళ్ళకుంట, నాగమంగళం, షికారీ కాలనీల్లో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి తీర్మానించారు. పట్టణంలోని గుండుబావి చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు రూ.93 వేలు వ్యయం చేసేందుకు తీర్మానించారు. జాతీయ రహదారి పక్కనే సప్తగిరి గ్రామీణ బ్యాంకు వద్ద శిథిలమైన మరుగుదొడ్డిని తొలగించి ఆరు ఖాళీ స్థలాలను అద్దెకు కేటాయించేందుకు బహింగ వేలం పద్ధతి నిర్వహించాలని తీర్మానించారు. పట్టణంలోని మదనపల్లె రోడ్డు, దండపల్లె రోడ్డు ప్రాంతాల్లో బోర్లు వేసేందుకు, టీఎస్ అగ్రహారం వద్ద చెరువు కట్టపై సీసీ రోడ్డు వేసేందుకు, నాల్గవ వార్డులో కల్వర్టు, మురుగునీటి కాలువ నిర్మించేందుకు తీర్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లతో పాటు వైస్ ఛైర్మX చాంద్‌బాషా, కో ఆప్షX సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సX శారద

రాష్ట్రాభివృద్ధే సంకల్ప దీక్ష ధ్యేయం

పలమనేరు రూరల్ : రానున్న 2022 సంవత్సరంలోపు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి, సంక్షేమంవైపు తీసుకెళ్లడమే ధ్యేయంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు కష్టపడి పని చేయాలని పలమనేరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాలాజీనాయుడు పేర్కొన్నారు. పలమనేరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశX , పేదరిక రహిత, అవినీతి రహిత, ఉగ్రవాద రహిత, మతతత్వ రహిత, కులతత్వ రహిత, నవ భారత నిర్మాణ సిద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలసికట్టుగా కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హుర్మతX , ఈవోఆర్డీ, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె : స్థానిక మండల పరిషతX కార్యాలయ ఆవరణలో బుధవారం సంకల్ప సిద్ధి కార్యక్రమం నిర్వహించారు. నవభారత నిర్మాణంలో అందరినీ భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సకంల్ప సిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వక్తలు తెలిపారు కార్యక్రమంలో జడ్పీటీసీ రాధమ్మ, ఎంపీడీవో రాజగోపాలరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కిషోర్ గౌడు, నాయకులు సుబ్రహ్మణ్యం శెట్టి, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

గంగవరం : నవ భారత నిర్మాణం కోసం ప్రజా ప్రతి నిధులు, అధికారులు బుధవారం మండల ప్రజా ప్రరిషతX కార్యాలయంలో ప్రతిజ్ఞ చేశారు. 2022 నాటికి నవ భారతX నిర్మాణ సిద్ధికి మనమందరం కలసి ప్రతిజ్ఞ చేద్దామని స్వచ్ఛ భారతX సాధనకు, పేదరికం రహిత, అవినీతి రహిత, ఉగ్రవాద రహిత, మతతత్వ రహిత, కులతత్వ రహిత భారతX కోసం అందరూ కలసి ప్రతిజ్ఞ చేశారు. నవ భారతX నిర్మాణ సిద్ధి కొరకు మనమందరం మనసా, వాచా, కర్మనా ఈ ప్రతిజ్ఞనను నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణమ్మ, ఎంపీడీవో విద్యారమ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లెలో సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

సైన్స్ సెమినార్‌లో విద్యార్థుల ప్రతిభ

పలమనేరు : పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో బుధవారం పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లె, వి.కోట మండలాలకు చెందిన విద్యార్థులతో నిర్వహించిన ప్రాంతీయ సైన్X్స సెమినార్‌లో ప్రతిభ చూపిన ఇద్దరు విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేశారు. మొదటి స్థానంలో పత్తికొండ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని అలియాభాను, ద్వితీయస్థానంలో పలమనేరు గురుకుల పాఠశాల విద్యార్థిని హేమశ్రీ నిలవగా ఈ నెల 31వ తేది జరిగే జిల్లా స్థాయి సైన్X్స సెమినార్‌కు పంపుతున్నట్లు ఎంఈవో రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో పలమనేరు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పత్తికొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌బాబు, సైన్X్స ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన అలియాభాను, హేమశ్రీలకు బహుమతులు అందజేశారు.

ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

పలమనేరు : ఈ నెల 31వ తేది చేపడుతున్న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పలమనేరు అంగన్‌వాడీ ప్రాజెక్టు కమిటీ నాయకురాలు సూర్యకుమారి, యూనియX ప్రాజెక్టు కార్యదర్శి అరుణ విజ్ఞప్తి చేశారు. బుధవారం పలమనేరులో జరిగిన ప్రాజెక్టు కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ మినీ వర్కర్లు చేస్తున్న శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. అంగX వాడీ కేంద్రాలను కలిపి వేస్తూ నారాయణ సంస్థలకు అప్పగించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు రాజేశ్వరి, అబీదా, అక్తర్, నిర్మల, సరస్వతి, ధనలక్ష్మీ, యశోద, సీఐటీయూ డివిజX కార్యదర్శి ఓబులరాజు, శ్రామిక మహిళా డివిజX కన్వీనర్ భువనేశ్వరి, సీఐటీయూ పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్త పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యకుమారి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రేపటి నుంచి వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు



వివరాలను వెల్లడిస్తున్న ఈవో పూర్ణచంద్రరావు

ఐరాల(కాణిపాకం): వినాయక చవితి రోజున వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయనీ, భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆలయ ఈవో పూర్ణచంద్రరావు తెలిపారు. బుధవారం కాణిపాక ఆలయ సమావేశ మందిరంలో ఈవో మాట్లాడుతూ.. కాగా, చవితి రోజు ఉదయం 8 నుంచి 9 గంటల్లోపు దేవాదాయ శాఖ మంత్రి పైడికొండలమాణిక్యాలరావు ప్రభుత్వం తరపున స్వామికి పట్టువస్త్రాలను సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆ రోజు తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తులకు స్వామి దర్శనం కల్పించనున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా దక్షిణం వైపు నుంచి భక్తులకు స్వామి ఉచిత దర్శనం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇక ఉత్తరం వైపు నుంచి రూ.51, రూ.10 క్యూలను ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. ఆలయానికి విచ్చేసే భక్తుల కోసం 1.50 లక్షల లడ్డూ ప్రసాదాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రసాదాలను విక్రయించడానికి ఆలయం వెనుక వైపు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్లు, ద్విచక్ర వాహనాల పార్కింగ్‌ను ప్రత్యేక స్థలాన్ని సిద్ధం చేస్తున్నామన్నారు. భక్తుల భద్రత కోసం 32 సీసీ కెమెరాలతోపాటు అదనంగా 20 కెమెరాలతో నిఘా వేస్తున్నామని తెలిపారు. కాగా, రద్దీని దృష్టిలో ఉంచుకొని వీఐపీలు ఉదయం 8 గంటలలోపు, సాయంత్రం 8 గంటలపైన స్వామి దర్శనానికి రావాలని కోరారు. రాత్రి జరిగే వరసిద్ధుడి ఊరేగింపులో త్వరగా వాహనాలు బయలుదేరేలా ఉభయదారులు చర్యలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం నుంచి జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 14 వరకు ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు గుర్తుచేశారు. అనుబంధ మణికంఠేశ్వర ఆలయంలో గణపతి హోమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఈ మురళీ బాలకృష్ణ, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న తంజావూరు ఆర్చి

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న విషయం విదితమే. ఇందులో భాగంగా వినాయకస్వామి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి జిల్లావ్యాప్తంగా పలు చోట్ల స్వాగత ఆర్జిలను ఏర్పాటు చేశారు. కాగా, కాణిపాకం-చిత్తూరు మార్గంలోని అగరంపల్లె వద్ద ఏర్పాటుచేసిన భారీ తంజావూరు ఆర్చి భక్తులను ఆకట్టుకుంటోంది. హైదరాబాద్‌కు చెందిన చిన్నఆర్ట్స్ కళాకారులు 40 అడుగుల ఎత్తు, 30 అడుగుల వెడల్పున్న ఆర్చిని రూపొందించారు. ఆలయ విశిష్టతను తెలిపే రంగురంగుల చిత్రాలతో ఉన్న ఆర్చి భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది.

వర్మకు 'లెజెండ్ ఆఫ్ ఇండియా' అవార్డు



కమిషనర్ కెఎల్.వర్మను అభినందిస్తున్న మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు

పుంగనూరు: విధి నిర్వహణలో మెరుగైన సేవలందిస్తున్న పుంగనూరు మున్సిపల్ కమిషనర్ కెఎల్. వర్మకు జాతీయ వినియోగదారుల కౌన్సిల్ 'లెజెండ్ ఆఫ్ ఇండియా' అవార్డును బహూకరించింది. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కెఎల్.వర్మ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 21న గుంటూరులో జరిగిన జాతీయ వినియోగదారుల కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రంలో అన్నిరంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలందించిన వారిని గుర్తించి అవార్డులకు ఎంపిక చేశారన్నారు. రాష్ట్రస్థాయిలో పుంగనూరు మున్సిపాలిటీకి అవార్డు, గుర్తింపు లభించడం సంతోషకరమన్నారు. అవార్డుగ్రహీత వర్మను కౌన్సిలర్లు ఇబ్రహీం, ఆసీఫ్, ప్రకాశ్, లయన్స్‌క్లబ్ కోశాధికారి గోపాలకృష్ణ, మేనేజర్ వెంకట్రామయ్య, అకౌంట్స్ ఆఫీసర్ మనోహర్, శ్రీనివాసులు జ్ఞాపిక, ప్రశంసాపత్రం, దుశ్శాలువలతో సన్మానించారు.

ఉచిత ఎల్ఈడీ టెక్నీషియన్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం



సమావేశంలో మాట్లాడుతున్న రామమూర్తి

చిత్తూరు క్రైం: ఉచిత ఎల్ఈడీ టెక్నీషియన్ కోర్సుకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆల్ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్(ఏఐఐఎల్‌జీ) డైరెక్టర్ రామమూర్తి కోరారు. బుధవారం నగర ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఈ కోర్సును చిత్తూరులో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఎల్ఈడీ బల్బుల వినియోగం పెరగడంతో, టెక్నీషియన్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఎల్ఈడీ టెక్నీషియన్ కోర్సు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. 18 నుంచి 35 ఏళ్లలోపుండి, 10వ తరగతి పాస్/ఫెయిల్ అయిన యువతీ యువకులు మూడునెలల కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆరు పాస్‌పోర్టు సైజు ఫొటోలను జతచేసి కొంగారెడ్డిపల్లెలోని సీఆర్‌సీ బిల్డింగ్‌లోని ఆల్ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్‌గవర్నమెంట్ కార్యాలయంలో ఈనెల 26లోపు అందజేయాలని సూచించారు. ఇతర వివరాలకు నెం.9391219991, 9866769722లను సంప్రదించాలని ఆయన కోరారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.29,850
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,770
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.42.00

మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	341.10
గరిష్ఠం	421.10
సగటు	388.69

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	30.00
గరిష్ఠం	43.00
రెండో రకం	
కనిష్ఠం	15.00
గరిష్ఠం	28.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	390.00
చెన్నై	: 397.00

ఎస్వీయూ వార్షిక క్రీడల షెడ్యూల్ విడుదల

తిరుపతి (క్రీడలు): శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం అంతర కళాశాలల వార్షిక క్రీడల షెడ్యూల్‌ను బుధవారం ఎస్వీయూ వ్యాయామ విభాగంలో విడుదల చేశారు. వివరాలను ఎస్వీయూ వ్యాయామ విభాగాధిపతి కృష్ణమూర్తి తెలియజేశారు.

మొదటి విడత: సెప్టెంబరు 15, 16 తేదీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరు వేదికగా పురుషుల ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, చదరంగం పోటీలు

రెండో విడత: సెప్టెంబరు 25, 26 తేదీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాయల్పాడు వేదికగా బాల్‌బ్యాడ్మింటన్, ఖో-ఖో పోటీలు

మూడో విడత: అక్టోబరు 12, 18 తేదీల్లో తిరుపతిలోని ఎస్వీఆర్ట్స్ కళాశాల వేదికగా పురుషుల హాకీ, జూడో, టెన్నిస్ పోటీలు

నాల్గవ విడత: అక్టోబరు 27, 28 తేదీల్లో ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల శ్రీకాళహస్తి వేదికగా కబడ్డీ, టేబుల్‌టెన్నిస్, సాఫ్ట్‌బాల్, టగ్ ఆఫ్ వార్, బ్యాడ్మింటన్ పోటీలు

ఐదో విడత: అక్టోబరు 21, 22 తేదీల్లో ఎస్వీయూ కళాశాల వేదికగా బాక్సింగ్, తేక్వాండో, బాస్కెట్‌బాల్ పోటీలు. అక్టోబరు 14 నుంచి 18వ తేదీ వరకు ఎమరాల్డ్స్ కళాశాల తిరుపతి వేదికగా పురుషుల క్రికెట్ పోటీలు, డిసెంబరు 22, 23 తేదీల్లో ఎస్వీయూ కళాశాల వేదికగా అథ్లెటిక్స్ జరుగుతాయి.

మహిళల విభాగం: సెప్టెంబరు 21 నుంచి 23వ తేదీ వరకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల శ్రీకాళహస్తి వేదికగా మహిళలకు క్రీడా పోటీలు జరగనున్నాయి.

మదనపల్లె డీఎస్పీగా కె.చౌడేశ్వరి



చిత్తూరు అర్బన్: మదనపల్లె డీఎస్పీగా కె.చౌడేశ్వరిని నియమిస్తూ బుధవారం డీజీపీ సాంబశివరావు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, మదనపల్లె డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న బాబూ రాజేంద్రప్రసాద్ ఈ ఏడాది జూన్ నెలాఖరున పదవీ విరమణ పొందిన విషయం విదితమే. దీంతో ఎస్సీ, ఎస్టీ డీఎస్పీగా పనిచేస్తున్న నారాయణస్వామిరెడ్డికి ఉన్నతాధికారులు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ నేపథ్యంలో విజయవాడ ఈసీఎస్అండ్ఎస్ విభాగ డీఎస్పీగా పనిచేస్తున్న కె.చౌడేశ్వరి మదనపల్లె డీఎస్పీగా ప్రభుత్వం నియమించింది. ఒకట్రెండు రోజుల్లో ఆమె బాధ్యతలను స్వీకరించనున్నట్లు తెలిసింది.

రేపు వినాయకులకు ముక్కంటి సారె

శ్రీకాళహస్తి: వినాయకచవితిని పురస్కరించుకుని పట్టణంలోని చతుర్మాడవీధుల్లో కొలువై ఉన్న సంధి వినాయకులకు, జల వినాయకుడికి ముక్కంటి ఆలయం తరపున ఈ నెల 25వ తేదీ శుక్రవారం సారె సమర్పించనున్నట్లు ఈవో భ్రమరాంబ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.78 కోట్లు

తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.78 కోట్ల ఆదాయం లభించింది. మంగళవారం వచ్చిన కానుకలను బుధవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ పథకాలకు బుధవారం పలువురు దాతలు రూ.13.25 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ.2.24 లక్షలు, గోసంరక్షణకు రూ.10 లక్షలు, ఆరోగ్యవరప్రసాదనికి రూ.1.01 లక్షలు చొప్పున అందజేశారు.

ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు

రోటరీక్లబ్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంయుక్త ఆధ్వర్యంలో పంపిణీ



మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

తిరుపతి (జీవకోన): తిరుపతి రోటరీక్లబ్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కరకంబాడిరోడ్డులోని గోవిందధామం వద్ద ఉన్న వినాయకుడి ఆలయంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. రసాయనాలతో తయారైన విగ్రహాలను కాకుండా మట్టి విగ్రహాలనే ఉపయోగిస్తే పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతామన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే 'పాలిథీన్ సంచుల వాడకాన్ని మానేద్దాం - ప్రతి ఒక్కరూ ఒక చెట్టుని నాటుదాం' అని పిలుపునిచ్చారు. తద్వారా స్వచ్ఛ తిరుపతి, స్వచ్ఛ భారత్ సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలకే పూజలు చేయాలని సూచించారు. ఇలా అందరి సహకారంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం స్థానికులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. విగ్రహాల పంపిణీ అనంతరం ఎస్వీ పూర్ హోంలోని వృద్ధులకు పండ్లు, చీరలు, బ్యాగులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు దామోదరం, దాతలు డాక్టర్ సప్తగిరి, మట్టా పురుషోత్తంరెడ్డి, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ దినేష్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు పటేల్, కోటేశ్వరరావు, హేమచందర్, కర్ణ, రాజేంద్రశెట్టి, మధుసూదన్, మునికృష్ణ, యోగప్రభసుధాకర్, గుణశేఖర్ రెడ్డి, లక్ష్మీదేవి, పార్వతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

సదరX డిస్కంలో

కాంట్రాక్టు కార్మికుల సమ్మె సైరన్

- సీఎండీ దొరకు నోటీసు అందజేత
- ఈనెల 30 తర్వాత ఎప్పుడైనా ప్రారంభం



దొరకు సమ్మె నోటీసు అందజేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

తిరుపతి (పద్మావతినగర్): సదరX డిస్కం పరిధిలోని కాంట్రాక్టు కార్మికులు సమ్మె సైరన్ మోగించారు. తిరుపతిలోని విద్యుత్తు నిలయంలో బుధవారం సీఎండీ దొరకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ తర్వాత ఏ క్షణమైనా కార్మికులు నిరవధిక సమ్మెను ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. విద్యుతX కార్మిక సంఘాలన్నీ కలిసి ఈ మేరకు నిర్ణయించినట్లు ఆయన సీఎండీకి వివరించారు. సమస్యలు పరిష్కరిస్తారని ఇంతకాలం కాంట్రాక్టు కార్మికులు ఎంతగానో ఎదురు చూశారన్నారు. చివరకు సమ్మెకు ఉపక్రమించారన్నారు. ఇప్పటికైనా కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికుల ఆరు కోర్కెలను సీఎండీకి వివరించారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు రామయ్య, సుబ్రహ్మణ్యంరాజు, నరేష్‌బాబు, పాపారావు, ఖాదర్‌వలి, మురళీమోహన్, సీఐటీయూ నాయకులు గంగరాజు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, రామయ్య, నగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కోర్కెలివే..

- కాంట్రాక్టు కార్మికులందరినీ వయసు, విద్యార్హతతో సంబంధం లేకుండా క్రమబద్ధీకరించాలి లేదా విలీనం చేయాలి.
- సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.
- ఉద్యోగ భద్రత కల్పించాలి. అక్రమంగా తొలగించిన కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.
- మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్లకు పీస్ రేట్ రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కార్మికులందరికీ వర్తించే ప్రయోజనాలన్నీ వర్తింపజేయాలి.
- ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షలను నష్టపరిహారంగా చెల్లించాలి. అలాగే సంస్థలో ఉద్యోగం ఇవ్వాలి.
- ప్రతి నెలా ఒకటో తేదీనే బ్యాంకు ద్వారా జీతాలివ్వాలి. ఈపీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అందరికీ చెల్లించాలి.

వృద్ధులు, దివ్యాంగులకు శుభవార్త

- తిరుమలలో పూర్తికావచ్చిన అదనపు నిరీక్షణశాల నిర్మాణం పనులు

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీవారి దర్శనార్థం తిరుమలకొచ్చే వృద్ధులు, దివ్యాంగులకు ఇది శుభవార్తే. దక్షిణమాడవీధిలో వీరికోసం నిర్మిస్తున్న అదనపు నిరీక్షణశాల పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. అలాగే ఎస్వీ మ్యూజియం అభిముఖంగా టోకెన్ల జారీ కేంద్రాన్ని కూడా పటిష్ఠంగా నిర్మిస్తున్నారు. సెప్టెంబరు తొలివారంలో వీటిని ప్రారంభించడానికి ఇంజనీరింగ్ విభాగం సిద్ధమవుతోంది. టీటీడీ ఈవోగా అనిల్‌కుమార్‌సింఘాల్ పదవీ బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ దక్షిణ మాడ వీధికి ఆనుకుని ఉన్న వృద్ధులు, దివ్యాంగులు వేచిఉండే షెడ్డును సైతం పరిశీలించారు. చాలీచాలని కుర్చీలు, ఇరుకుస్థలం, తాత్కాలిక రేకుల షెడ్డు, వర్షం, చలి వాతావరణం ఏర్పడినప్పుడు భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించారు. వెంటనే స్పందించిన ఆయన ఉన్న షెడ్డుతోపాటు అదనపు నిరీక్షణశాల నిర్మాణం చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. టోకెన్ల జారీకి సంబంధించి కూడా శాశ్వత నిర్మాణం చేయాలని నిర్ణయించారు. అవసరమైన నిధులకు గ్రీనX సిగ్నల్ ఇచ్చారు. ఈ క్రమంలో రెండు నూతన నిర్మాణాలకు కలిపి ఇంజనీరింగ్ విభాగం రూ.52.5లక్షలకు టెండర్లు ఖరారు చేసింది. గుత్తేదారులు మూడు నెలల క్రితం ప్రారంభించిన నిర్మాణ పనులను శరవేగంగా చేస్తున్నారు. దాంతో ఈ రెండు నిర్మాణాలు చివరి దశలో ఉన్నాయి. పాత, కొత్త నిరీక్షణశాలలు అందుబాటులోకి వస్తే ఒకేసారి 750మంది కూర్చొనే వీలుంటుంది. అనుసంధానంగా మరుగుదొడ్లు, అన్నపానీయాల వితరణ కేంద్రాలు, అత్యవసర చికిత్స కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. టోకెన్ల జారీకి ఏడు కౌంటర్లు ఏర్పాటవుతున్నాయి. ఇవన్నీ సిద్ధమైతే వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులన్నీ దాదాపుగా తొలగనున్నాయి.





ఎస్వీ మ్యూజియం ఎదురుగా టోకెన్ల జారీ కేంద్రం - దక్షిణమాడవీధిలో సిద్ధమవుతున్న నూతన నిరీక్షణశాల

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు 150 తమిళనాడు బస్సులు

ఒప్పందం కుదుర్చుకున్న ఏపీఎస్‌ఆర్టీసీ

తిరుపతి (రవాణా): తిరుమలలో వచ్చేనెల 23వ తేదీ నుంచి జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తమిళనాడు నుంచి అదనంగా 150 బస్సులు తిప్పనున్నట్లు టీఎన్‌ఎస్టీసీ ఎండీ ముత్తుకర్పన్ (విల్లుపురం) తెలిపారు. బుధవారం తిరుపతి ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో టీఎనX ఎస్టీసీ, ఏపీఎస్ ఆర్టీసీ అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముత్తుకర్పన్ మాట్లాడుతూ తమిళనాడు నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలప్పుడు 150 అదనపు బస్సులను నడుపుతామన్నారు. చెన్నై, వేలూరు, కల్వకుర్తి, హోసూరు, ధర్మపురి, కృష్ణగిరి, కుంభకోణం, సేవలం, దిండిగల్లు, పాండిచ్చేరి, నాగపట్నం, తిరుచ్చి తదితర ప్రాంతాల నుంచి ఈ బస్సులు తిరుపతికి తిరుగుతాయన్నారు. అలాగే తమ బస్సులతోపాటు ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు మరో 150 కూడా పైప్రాంతాల నుంచి నడుస్తాయన్నారు. పరస్పర అంగీకారంతో ఈ ఒప్పందం కుదిరిందన్నారు. ఆర్టీసీ తిరుపతి డిప్యూటీ సీటీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలప్పుడు తమిళనాడులోని వివిధ ప్రాంతాల నుంచి తిరుపతికి రెండు రాష్ట్రాలకు చెందిన 300 అదనపు బస్సులు నడుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్టీసీ డీఎంలు పార్థసారథి, నాగసుబ్బారెడ్డి, ప్రసాద్, టీఎన్‌ఎస్టీసీ జీఎంలు పొన్నముడి, రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'అమరరాజ'లో ఉద్యోగులకు అకౌంట్స్ కోర్సులో శిక్షణ

28 మందికి సర్టిఫికెట్ల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న గల్లా రామచంద్ర నాయుడు

రేణిగుంట: అమరరాజ కర్మాగారంలో అకౌంట్స్ కోర్సులో శిక్షణ పొందిన 28 మంది ఉద్యోగులకు బుధవారం ఆ సంస్థ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు సర్టిఫికెట్లు అందజేశారు. కర్మాగారంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏడాది పాటు అకౌంట్స్ కోర్సులో శిక్షణ ఇచ్చారు. బుధవారం అకౌంట్స్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గల్లా రామచంద్రనాయుడు మాట్లాడుతూ.. వృత్తి, నైపుణ్యం పెంచేందుకు ఉద్యోగులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ జయకృష్ణ, అకౌంట్స్ మేనేజర్ రామచంద్రరాజు, సీఎఫ్‌వో రాఘవేంద్రరావు తదితర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం

నియోజకవర్గ ప్రజలకు విగ్రహాలను పంపిణీ చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి

తిరుపతి రూరల్: మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద తన నియోజకవర్గ ప్రజలకు ఆయన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. చెవిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ మట్టి విగ్రహాలను అందించడం ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. మండలానికి పదివేల చొప్పున దాదాపు 60వేల విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం దాదాపు 160 మంది కార్మికులు మూడు వారాలపాటు శ్రమించారన్నారు. బయటి మార్కెట్లో రసాయనాలతో తయారుచేసిన వాటిని వినియోగించకుండా ఉండేందుకు మట్టివిగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టామని చెప్పారు. మట్టి వినాయక విగ్రహాలు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే నారాయణస్వామి పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడాలన్న తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ పిలుపును ఎమ్మెల్యే స్ఫూర్తిగా తీసుకోవడం సంతోషదాయకమని టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మాంగాటి గోపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల కాలంలో 'తెలుగు'పై 7, 8 తేదీల్లో సదస్సు

తిరుపతి (తిలక్‌రోడ్): అనంతపురం జిల్లా గోరంట్ల ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాలులో సెప్టెంబరు 7, 8వ తేదీల్లో 'శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగు భాషాభివృద్ధి' అనే అంశంపై జాతీయ సదస్సు జరగనున్నట్లు సదస్సు సంచాలకుడు మైనాస్వామి తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తెలుగు భాషకున్న ఖ్యాతిని ప్రచారం చేయడానికి ఈ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో పరిశోధనాపత్రాలను సమర్పించవచ్చన్నారు. తెలుగు భాషాభివృద్ధిపై పాఠశాలలు, కళాశాలల్లో వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఉత్తమ రచనలకు బహుమతులను ఇస్తామన్నారు. మరింత సమాచారం కోసం 95026 59119 నెంబరులో సంప్రదించాలన్నారు.

చిత్తూరు డిప్యూటీ డీఈవోగా విజయేందర్‌రావు

చిత్తూరు సిటీ: చిత్తూరు డిప్యూటీ డీఈవోగా విజయేందర్‌రావు నియమితులయ్యారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా విద్యాశాఖ ఏడీగా పనిచేస్తున్న ఆయనకు ప్రభుత్వం డిప్యూటీ డీఈవోగా పదోన్నతి కల్పించింది. దీనికి సంబంధించి ఒకట్రెండురోజుల్లో అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. కాగా, ప్రస్తుతం చిత్తూరు ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఈవోగా పనిచేస్తున్న ప్రసాద్‌ను ప్రభుత్వం తిరుపతి ఎంఈవోగా నియమించింది.



ధనంజయ

'రేవా' వర్సిటీ రిజిస్ట్రార్‌కు పీహెచ్‌డీ

ఆంధ్రజ్యోతి, బెంగళూరు: బెంగళూరులోని రేవా యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా సేవలందిస్తున్న చిత్తూరు జిల్లా నివాసి డా.ఎం.ధనంజయకు కర్నూలులోని రాయలసీమ వర్సిటీ పీహెచ్‌ డీ అందజేయనుంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ వెలువడింది. 'మేనేజ్‌మెంట్ సబ్జెక్టులో రిటైల్ స్టోర్స్' అంశంపై ఎం.ధనంజయ నాలుగేళ్లుగా పరిశోధన పూర్తిచేసి సమర్పించారు. శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ వేణుగోపాల్ మార్గదర్శకత్వంలో ఆయన పీహెచ్‌ డీ చేశారు. అక్టోబరులో జరిగే స్నాతకోత్సవంలో పీహెచ్‌ డీ అందుకోనున్నారు.



వనంలోని విష్ణుకాంత



అర్జున తెల్లమద్ది



తెల్లజిల్లేడు



రావి

| అలిపిరి వద్ద 300 చ.మీ విస్తీర్ణంలో ఏర్పాటు |



తులసి



రెండో ఘాట్‌లోని వినాయకవనం



జాజి మొక్కలు

వినాయకుడికి వనమాల

ఆంధ్రజ్యోతి, తిరుమల: అలిపిరి వద్ద టీటీడీ ఏర్పాటు చేసిన 'వినాయకుడికి వనమాల' సందర్శకులను ఆకట్టుకుంటోంది. దీనిని 300 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 21 పవిత్ర మొక్కలతో పెంచారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలో శ్రీగంధం, ఎర్రచందనం, ఔషధ మొక్కలతోపాటు భక్తులు పవిత్రంగా భావించే దేవతామొక్కలను కూడా పెంచుతున్నారు. ఇప్పటికే రాశివనం, నక్షత్రవనం, కార్తీకవనాలను అభివృద్ధి చేశారు. తాజాగా తిరుమల రెండో ఘాట్‌లోని వినాయకస్వామి ఆలయం వద్ద వినాయకవనాన్ని తయారుచేశారు. తిరుమలకు సొంత వాహనాల్లో వెళ్లే భక్తులు ఇక్కడ ఆగి వినాయకుడిని దర్శించుకుని వనాన్ని తిలకిస్తున్నారు. ఈ వనంలో వినాయక పూజ కోసం వినియోగించే ఉత్తరేణి, అర్జున తెల్లమద్ది, తెల్లజిల్లేడు, రావి, రేగు, మారేడు, వంకుడు, మామిడి, దానిమ్మ, ఉమ్మెత్త, దేవదారు, గరికగడ్డి, దేవకాంచనం, జాజి, గన్నేరు, మాచపత్రి, మరువం, జమ్మి, వావిలి, తులసి, విష్ణుక్రాంత మొక్కలు, పత్రాలున్నాయి.

తిరుపతి మార్కెట్లోకి కొత్త బజాజ్ సిటీ 100 బైక్



మోటార్ సైకిల్‌ను ప్రారంభిస్తున్న తుడా ఛైర్మన్ నరసింహ యాదవ్

తిరుపతి (జీవకోన): తిరుపతి- రేణిగుంట రోడ్డులోని శ్రీరామ్ బజాజ్ షోరూమ్‌లో బుధవారం బజాజ్ వారి కొత్త సీటీ 100 బైక్‌ను ఆవిష్కరించారు. సరికొత్త సీటీ 100 ఎలక్ట్రిక్ స్టార్ట్ బైక్‌ను కస్టమర్లకు అనుగుణంగా బజాజ్‌వారు విడుదల చేశారని షోరూమ్ అధినేత శ్రీనివాసరావు తెలిపారు. కిక్‌స్టార్ట్ వేరియంట్‌లానే కొత్త బైక్‌కు 28 అంగుళాల పొడవాటి సీటు, ఎస్ఎన్ఎస్ సస్పెన్షన్, ఆకర్షణీయమైన డిజైన్, వెడల్పాటి లైట్లు, అత్యధిక కెపాసిటీ కలిగిన ఫ్యూయల్ ట్యాంక్ వంటి ఫీచర్లతో తయారు చేశారని వివరించారు. బ్లాక్ విత్ సిల్వర్ అండ్ రెడ్ డెకాల్స్, బ్లాక్ విత్ సిల్వర్ అండ్ బ్లూ టెకాల్స్, ఎరుపు వంటి ఆకర్షణీయమైన మూడు గ్రాఫిక్ రంగులలో బైక్ లభిస్తుందన్నారు. ఎక్స్‌షోరూం ధర రూ.42,350 అన్నారు. కొత్త బైకును తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ ప్రారంభించి.. మొదటి కొనుగోలుదారుడికి తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పార్టనర్స్ సాకేత్‌ రామ్, అభినవ్‌రామ్, సిబ్బంది పాల్గొన్నారు.





హోమం ప్రారంభిస్తున్న శివానందలహరి స్వామి తదితరులు - హోమంలో భక్తులు

తిరుపతిలో శత చండీయాగం

● నవ్యాంధ్రకు ఐశ్వర్యం కోసం ఆరు రోజులపాటు నిర్వహణ

తిరుచానూరు: తిరుపతిలోని శిల్పారామంలో బుధవారం శతచండీ యాగం ప్రారంభమైంది. తిరువణ్ణామలైలోని అరుణాచలం అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరిస్వామి నేతృత్వంలో ఆరు రోజులపాటు ఈ యాగం జరగనుంది. ఉదయం విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి వివిధ శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ అమ్మవారి ఉత్సవమూర్తికి అభిషేకం చేసి కంకణ ధారణ చేశారు. గోపూజ చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు శివానందలహరిస్వామి నేతృత్వంలో ప్రధాన రుత్వికులు విజయకుమార్‌శర్మ, ప్రతాప్‌కుమార్‌శర్మ తదితరులు హోమ పూజలు నిర్వహించారు. నవ్యాంధ్రప్రదేశ్ ఐశ్వర్యంతో ప్రగతి పథంలో ముందుకు పోవాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని యాగం నిర్వహిస్తున్నట్లు శివానందలహరి చెప్పారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాలు అందజేశారు. కోటప్పకొండకు చెందిన స్వామిని నిర్మలానంద అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో సాయిసుధా మల్టీస్పెషాలిటీ వైద్యశాల అధినేత్రి డాక్టర్ సుధారాణి, డాక్టర్ సుకుమార్‌తోపాటు నిర్వాహకులు జాతీయ గ్రామరత్న అవార్డు గ్రహీత మదన్‌మోహన్ నాయుడు, సందీప్, శిల్పారామం ఏవో కృష్ణప్రసాద్, అంతర్జాతీయ కూచిపూడి నృత్య కళాకారిణి శైలజాప్రసాద్, రఘు, కృష్ణమూర్తి, ప్రొఫెసర్ దేవరాజులు తదితరులు యాగంలో పాల్గొన్నారు.



వినాయక విగ్రహాల వితరణ

కార్వేటినగరం: కార్వేటినగరం మండలంలోని కృష్ణాపురంలో బండి జగదీశ్వర్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చవితి వేడుకలను వైభవంగా నిర్వహించుకోవడానికే తాను విగ్రహాలను ఉచితంగా అందిస్తున్నానని తెలిపారు. ట్రస్టు కార్యదర్శి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేద్దాం



కార్వేటినగరం, పుత్తూరు, శ్రీరంగరాజపురం, వడమాలపేటల్లో జరిగిన సంకల్ప సిద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

పుత్తూరు: నవభారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలంటూ పుత్తూరు ఎంపీడీవో పిలుపునిచ్చారు. బుధవారం పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో నవభారత్ నిర్మాణ కోసం సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని ఎంపీపీ గంజిమాధవయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతిజ్ఞ చేస్తూ పేదరిక రహిత సమాజం కోసం స్వచ్ఛ భారత్ సాధన, పేదరిక, అవినీతి, ఉగ్రవాద, మత, కుల రహిత నవ భారత్ నిర్మాణ కోసం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నిర్మలాదేవి, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులు, ఎంఈవో తిరుమలరాజు, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఈ మధు, ఉపాధిహామీ ఏపీవో నిర్మలాదేవి, వెలుగు ఏపీవో మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: మహా సంకల్పంతోనే అభివృద్ధి సాధించవచ్చునని ఎంపీపీ జనార్దనరాజు అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సంకల్పసిద్ధిపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెరువు కట్టలు ఎత్తు పెంచడం, చెక్‌డ్యాంలను నిర్మించుకోవడం, పంట సంజీవిని ఏర్పాటు చేసుకోవడంతో నీళ్ల సంవృద్ధిగా భూగర్భజలాలు ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీంతో రైతులు నీళ్ల ఉండడంతో వివిధ రకాలైన పంటలు వేసుకోవచ్చన్నారు. ఎంపీడీవో రాజారావు మాట్లాడుతూ మండలంలోని డ్వాక్రా సంఘ లీడర్లు, మండల స్థాయి అధికారులు నీటిపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీటీ విజయభాస్కర్, ఎంఈవో విజయకుమార్, ఈవోఆర్‌డీ వెంకటరత్నమ్మ, ఏఈలు మధు, కృష్ణయ్య, సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వడమాలపేట: ప్రతి ఒక్కరు ప్రయత్న పూర్వకంగా సంకల్పిస్తే తప్పని సరిగా ఫలితం సిద్ధిస్తుందని ఎంపీడీవో శ్రీలక్ష్మి చెప్పారు. వడమాలపేటలో సంకల్ప సిద్ధి, నవభారత్ నిర్మాణ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ కులశేఖర్ మాట్లాడుతూ ప్రతి మనిషి నిస్వార్ధతత్వంతో సంకల్పం చేస్తే కాలక్రమేణా ప్రయత్నానికి సిద్ధి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీధర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు సురేష్‌కుమార్, వెలుగు ఏపీఎం సుబ్బారెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ రామ్మోహన్ , ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: పేదరిక నిర్మూలనే లక్ష్యమని వెదురుకుప్పం ఎంపీడీవో ఎ.రాజశేఖరరెడ్డి చెప్పారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలస్థాయి అధికారులతో సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేయించారు. ఈ క్రమంలో ఆరు అంశాల గురించి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ పురుషోత్తం సహా మండల స్థాయి అధికారులు ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.



వెదురుకుప్పంలో జరిగిన కార్యక్రమం

శ్రీరంగరాజపురం: మండల పరిషత్ కార్యాలయంలో సంకల్ప సిద్ధి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో ఉమావాణి, జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్, ఏపీఎం కల్పలత, సర్పంచ్ లు శ్యాంమోహన్ , బ్రహ్మయ్య, బాబు, ప్రసాద్‌రెడ్డి, సీసీలు హనుమంతు, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



వెదురుకుప్పంలో జరిగిన ఇంటర్వ్యూలు

పుత్తూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల రుణమేళాలకు విశేష స్పందన కన్పించింది. పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రుణమేళాకు 540 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 61 యూనిట్లు, ఎస్టీలకు 8, బీసీలకు, కాపులకు 38, బీసీ ఫెడరేషన్ కు 12 యూనిట్లకు ఇలా మొత్తం 174 యూనిట్లకు సంబంధించి బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ మాధవయ్య, ఎంపీడీవో నిర్మలాదేవి, వివిధ కార్పొరేషన్ల అధికారులు, ఎస్బీఐ, ఎస్జీబీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయబ్యాంకు, హెచ్ డీఎఫ్‌సీ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: ఎస్‌ఆర్‌పురం మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్జీబీ, ఆంధ్రా బ్యాంకు, ఇండియన్ బ్యాంకు పరిధిలో 93 యూనిట్లకు 543 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వీరిలో అర్హులైన వారికి రుణాలు మంజూరు అవుతాయని ఎంపీడీవో ఉమావాణి తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కార్పొరేషన్ల రుణాలకు ఎంపీడీవో రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. పచ్చికాపల్లం, దేవళంపేట, వెదురుకుప్పం ఇండియన్ బ్యాంకుల పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల కింద 218 యూనిట్లకు ఇంటర్వ్యూలు చేశారు. ఎంపీపీ పురుషోత్తం, జన్మభూమి కమిటీ సభ్యులు చాణిక్యప్రతాప్, మోహనమురళి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఓబీసీల సదస్సును విజయవంతం చేయండి

పుత్తూరు రూరల్: విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 28 తేదీ జరిగే ఓబీసీ మహా సదస్సుకు ఓబీసీ లందరూ తరలిరావాలని ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు కోదండపాణి మొదలియార్ పిలుపునిచ్చారు. బుధవారం పుత్తూరులోని బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ కమిషన్ ఫర్ సోషల్లీ అండ్ ఎడ్యుకేషనల్లీ బ్యాక్ వర్డ్ క్లాసెస్‌కు రాజ్యాంగ, ప్రతిపత్తి కల్పించేందుకు కారకులైన బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాను ఓబీసీ మోర్చా ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలపుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

‘సిద్ధార్థ’లో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరం నిర్వహించిన ఎన్టీఆర్ ట్రస్టు వారికి జ్ఞాపికను అశోకరాజు తదితరులు

నారాయణవనం: సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ అశోకరాజు మాట్లాడుతూ ఆరు నెలలకొకసారి రక్తదానం చేయడం వల్ల మనిషి శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అవడమేకాకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని చెప్పారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఇక్కడ తీసుకున్న రక్తాన్ని పేద, నిరుపేదల ఆపరేషన్లు, చికిత్సలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాలల వైస్ ఛైర్మన్ ఇందిరవేణి, డైరెక్టర్ పి.ఎస్.రాజు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్టీఆర్ ట్రస్టు అధికారి శశిధర్ పాల్గొన్నారు.

రెండు టన్నుల తమిళనాడు రేషన్ బియ్యం పట్టివేత

అధికారులకు అప్పగింత



పుత్తూరు: చెన్నైనుంచి రైలులో తరలిస్తున్న తమిళనాడు రేషన్ బియ్యాన్ని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఫ్లైయింగ్ స్క్వాడ్ ఎస్ఐ నిత్యానందం ఆధ్వర్యంలో బుధవారం పుత్తూరు రైల్వేస్టేషన్ లో 170 బస్తాల్లో ఉన్న 2050 కిలోల బియ్యాన్ని తిరుత్తణి పౌరసరఫరాల అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో రైల్వే ఏఎస్ఐ జయకుమార్, సిబ్బంది ప్రభాకర్‌రాజు తదితరులు ఉన్నారు.

పొదుపు సంఘాల బలోపేతంతోనే ఆర్థిక స్వావలంబన



వివరాలు తెలుసుకుంటున్న యుగంధర్

పుత్తూరు రూరల్: ఆర్థిక స్వావలంబన సాధించేందుకు మహిళా సంఘాలు బలోపేతం కావాలని మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్ పేర్కొన్నారు. బుధవారం మెప్మా ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల్లోని సభ్యులు ఐకమత్యంతో అభివృద్ధి చెందాలని కోరారు. పొదుపు సంఘాల ఆర్‌పీలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. పొదుపు సంఘాలు కూడా లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన వివిధ రకాల వస్తువులను ఛైర్మన్ , కమిషనర్ శ్రీహరిబాబు, పీఆర్పీ సరళ, డీఈ మహ్మద్ రఫీ పరిశీలించారు.

చింతలగుంట దళితవాడ సమస్యలు పరిష్కరిస్తాం

వెదురుకుప్పం: చింతలగుంట దళితవాడ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని జీడీనెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి హరికృష్ణ చెప్పారు. బుధవారం వెదురుకుప్పం మండలంలోని నల్లవెంగనపల్లె పంచాయతీ చింతలగుంట దళితవాడలో సర్పంచ్ వెంకటేష్‌తో కలిసి పర్యటించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందేలా చూస్తామన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్.నాగరాజారెడ్డి, ప్రధానకార్యదర్శి పి.వెంకటేశులు, ఎంపీటీసీ సభ్యుల సంఘం జిల్లా కార్యదర్శి పి.మోహనమురళి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ట్రాక్టర్లను సద్వినియోగం చేసుకోండి

శ్రీరంగరాజపురం: రైతులు సబ్సిడీ ట్రాక్టర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ విస్తరణ అధికారి కుమారి చెప్పారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సబ్సిడీ ట్రాక్టర్ కావాల్సిన రైతులు మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చెపాపరు. పట్టదారు పాసుపుస్తకం, ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు అకౌంట్, వంద రూపాయల స్టాంప్, రెండు ఫోటోలు తీసుకు రావాలన్నారు. 25 తేదీ లోపు దరఖాస్తు పూర్తి చేసి ఇవ్వాలని తెలిపారు.

వైభవంగా గంగమ్మజాతర



పుత్తూరు: పుత్తూరు పట్టణం బజారువీధిలో ఉన్న నడివీధి గంగమ్మ జాతర బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం భక్తులు అమ్మవారికి వెయ్యి కళ్ళ దుత్తలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ రత్నంభాస్కర్, ఎంపీపీ మాధవయ్య, ఆరేటమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ పాండురంగయాదవ్, జీవరత్నంనాయుడు, మాధవనాయుడు, ప్రకాష్ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కమిటీ ఛైర్మన్ గజేంద్ర, విక్కిరాయల్, లక్ష్మీపతి, ధనశేఖర్ ఆచారి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	జయ జానకి నాయక
విష్ణుమహల్	లై
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త రాజశేఖర నాయుడు

వేరుశనగకు తెగుళ్లు సోకనీయకండి

కురబలకోట: వేరుశనగ, అనప, కంది తదితర పంటలకు తెగుళ్లు సోకకుండా జాగ్రత్తలు పాటించాలని పొలంబడి శాస్త్రవేత్త రాజశేఖర్‌నాయుడు పేర్కొన్నారు. బుధవారం పెద్దహరిజనవాడ వద్ద చంద్రన్న రైతుక్షేత్రం వేరుశనగ పంటను ఆయన పరిశీలించారు. వేరుశనగ, కంది, అనప పంటలపై లద్దె పురుగు నివారణకు ఫినాల్‌ఫాస్ మందును నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. జిప్సం వినియోగించడంతో పూత దశ బాగా వృద్ధిచెందుతుందన్నారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురవడంతో పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి మోహన్, హరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మల్లికార్జున

మదనపల్లె అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపుతో ఇకమీదట గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామంటూ ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ జె.మల్లికార్జున పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లకు తగిన గుర్తింపు ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ఈ ప్రకటనపై మదనపల్లె డివిజన్ పరిధిలోని ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ తమ సమస్యలు, ఇబ్బందులపై 40ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా ఏ ప్రభుత్వం గుర్తించలేదన్నారు. మా పోరాటాన్ని టీడీపీ ప్రభుత్వం గుర్తించి మాకు తగిన గుర్తింపును ఇచ్చిందన్నారు. అదే విధంగా ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. అలా శిక్షణ ఇస్తే గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు విజయ్‌సాగర్, పూల శంకర్, ముత్తరాశి హరికృష్ణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం వంగనారుతో రైతులకు నష్టం

రాలిపోతున్న పూత - కాయని కాపు

ములకలచెరువు: నాసిరకం వంగనారు రైతులను ముంచింది. పూత రాలిపోవడం...కాపు కాయకపోవడంతో రైతన్నలకు తీవ్రనష్టం వాటిల్లింది. నాసిరకం నారుతో రైతులు రూ.3 లక్షలకు పైగా నష్టపోయారు. మండలంలోని కదిరినాథునికోట పంచాయతీ చెన్నయ్యగారిపల్లెకు చెందిన రైతులు కేసీ రమణప్ప, మురళి అంగళ్లలోని ఓ నర్సరీలో వంకాయ నారు తెచ్చి 4.50 ఎకరాలలో పంట సాగు చేశారు. ఎకరా సాగుకు రూ.70 వేల వరకు ఖర్చు వచ్చింది. మొక్కలు పెద్దవై పూత వచ్చే సమయంలో రైతులకు నష్టం చేకూరింది. పూసిన పూతమొత్తం రాలిపోతోంది. కాపు కాయడం లేదు. పిందెలు వచ్చినా అవి గోలీ సైజులోనే ఉన్నాయి. సాగు చేసిన రెండునెలలకు కోతకు రావాల్సిన పంట మూడునెలలు గడిచినా కాయలు కాయలేదు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



నాసిరకం నారుతో నష్టపోయానని పంటను చూపుతున్న రైతు రమణప్ప

హౌసింగ్ ఇళ్లను త్వరగా పూర్తి చేయండి

హౌసింగ్ ఎండీ కాంతిలాల్‌దండే



తట్టివారిపల్లె వద్ద ఎన్టీఆర్ గృహాలను పరిశీలిస్తున్న ఎండీ కాంతిలాల్‌దండే

కురబలకోట: హౌసింగ్ ఇళ్లను త్వరగా పూర్తి చేయించాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కాంతిలాల్‌దండే పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తట్టివారిపల్లె, దొమ్మన్నబావి తదితర చోట్ల ఎన్టీఆర్ గృహకల్ప కింద మంజూరైన గృహాలను ఆయన పరిశీలించారు. పునాదులు, గోడల నిర్మాణంలో ఉన్న ఇళ్లకు రూ.20 వేలు పెంచడం జరిగిందన్నారు. అలాగే పెండింగ్ లేకుండా బిల్లులు చేపట్టడానికి చర్యలు తీసుకున్నారు. ఇటీవల మంజూరైన ఎన్టీఆర్ ఇళ్లను సత్వరం ప్రారంభించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రమేష్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ దీనదయాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు హర్షణీయం

మదనపల్లె రూరల్: గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వడం హర్షణీయమని ఏపీ తెలుగునాడు కమ్యూనిటీ పారా మెడికల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.విజయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో సుదీర్ఘకాలం ప్రాథమిక వైద్యసేవలందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు లేకపోవడంతో ఎళ్లతరబడి ఇబ్బందులకు గురయ్యామన్నారు. ఇపుడు ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలకు తగిన శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇస్తామని నిర్ణయం తీసుకోవడం ఆమోదయోగ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ సీ.ఎల్.వెంకట్రావ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక రుగ్మతలను పారదోలుదాం రండి



దీక్ష చేస్తున్న జడ్పీటీసీ కువైట్ శంకర్

ములకలచెరువు: నవ భారత్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి సామాజిక రుగ్మతలను పారదోలాలని జడ్పీటీసీ కువైట్ శంకర్ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి సంకల్పసిద్ధి దీక్ష కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని పట్టిపీడిస్తున్న సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు క్విట్‌ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం స్వచ్ఛభారత్ నిర్మాణం పేదరిక, అవినీతి, ఉగ్రవాద, మతతత్వ, కులతత్వ, రహిత దేశం కోసం కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు సంకల్పసిద్ధి దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజగోపాల్, తహసీల్దార్ అమరేంద్రబాబు, ప్రత్యేకాహ్వానితులు కాలేషా, టీడీపీ అధ్యక్షుడు గుత్తికొండ త్యాగరాజు, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ సయ్యద్‌బాషాలతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి తల్లీబిడ్డకు తీవ్ర గాయాలు





ప్రమాదంలో గాయపడ్డ తల్లీబిడ్డలు

కురబలకోట: విద్యుత్ తీగలు తగలి మండలంలోని అంగళ్లు పంచాయతీ పెద్దకటవకు చెందిన శోభారాణి, కుమారుడు యశ్వంత్ (7) తీవ్రంగా గాయపడ్డారు. యశ్వంత్ ఇంటివద్ద క్రికెట్ ఆడుతుండగా బంతి మిద్దెపైకి వెళ్లింది. బంతిని తీసుకోవడానికి వెళ్లిన బాలుడు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి గాయపడ్డాడు. అతని తల్లి బాలుడిని తీసుకురావడానికి వెళ్లడంతో ఆమెకు కూడా విద్యుత్ తీగలు తగిలి షాక్ కొట్టింది. కుటుంబీకులు వీరిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా బాలుడు పరిస్థితి విషమించడంతో బెంగళూరుకు తరలించారు. విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.

విద్యుత్, నీటి సౌకర్యం వెంటనే కల్పించండి

స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కాంతిలాల్‌దండే



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎండీ కాంతిలాల్‌దండే

వాల్మీకిపురం: ఎన్టీఆర్ గృహకల్ప పథకంలో భాగంగా నిర్మించిన కాలనీకి వెంటనే విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతిలాల్‌దండే అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన వాల్మీకిపురం పట్టణ శివార్లలో నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ గృహకల్ప కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో బిల్లులు సక్రమంగా అందుతున్నాయా, ఏయే స్టేజ్‌లో ఎంత బిల్లు ఇచ్చారు నిర్మాణం పూర్తయిన ఇళ్లకు ఎంత బిల్లు ఇచ్చారు తదితర వివరాలను ఆరా తీశారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లకు రూ.95 వేలు మాత్రమే ఖాతాల్లో జమ చేసినట్లు లబ్దిదారులు చెప్పడంతో ఉపాధి హామీ పథకం నుంచి ఇవ్వాల్సిన రూ.50వేలు వెంటనే లబ్దిదారులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా హౌసింగ్ పీడీ ధనంజయుడులను ఆదేశించారు. ఈసందర్భంగా లబ్దిదారులు కాలనీలో నీటి సమస్య ఉందని, విద్యుత్ సరఫరా కూడా లేదని హౌసింగ్ ఎండీ దృష్టికి తేవడంతో స్పందించిన ఆయన వెంటనే బోరు వేయించి నీటి సమస్యను తీర్చాలన్నారు. అలాగే విద్యుత్ లైన్లు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ శ్రీరాములు, ఎస్ఈ వెంకట్‌రెడ్డి, ఈఈ రాజేంద్రప్రసాద్, డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈ సదాశివరెడ్డి, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్‌ఖదీం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నవ నిర్మాణానికి కృషి చేయాలి

పెద్దమండ్యం: నవ నిర్మాణ అభివృద్ధి కోసమే ప్రభుత్వం సంకల్ప సిద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారుల బుధవారం సమావేశం జరిగింది. సమస్యలపై ప్రశ్నించినపుడు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

ఉలవల కోసం బారులు

సర్వర్ల స్లో.. రైతులకు ఇబ్బందులు



ఉలవ విత్తనాల కోసం బారులు తీరిన రైతులు

మదనపల్లె రూరల్: ఖరీఫ్‌లో ప్రత్యామ్నాయపంటల సాగుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత ఉలవ విత్తనాల పంపిణీకి సర్వర్ల సమస్య తలెత్తుతోంది. బుధవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద పెద్దసంఖ్యలో రైతులు ఉలవ విత్తనాల కోసం బారులు తీరారు. ఈ సందర్భంగా రైతుల వేలిముద్రలు తీసుకునే సమయంలో కంప్యూటర్ సర్వర్లు చాలా స్లో కావడంతో సమస్య తలెత్తింది. ఒక్కోరైతుకు వేలిముద్ర తీసుకోవడానికి 10 నుంచి 15 నిమిషాలు పట్టడంతో దూరం నుంచి వచ్చిన రైతులు, వృద్ధులు అవస్థలు పడ్డారు. దీంతో ఏఈవో ఫయాజ్ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి, రైతుల నుంచి పాసుపుస్తకాల జిరాక్స్‌లు సేకరించి, వారికి తాత్కాలికంగా చీటీలు ఇచ్చి సర్వర్ పనిచేసినపుడు వేలిముద్రలు తీసుకుంటామని రైతులకు చెప్పారు. ఒక్కో రైతుకు 25 కిలోల ఉలవ విత్తనాలు ఉచితంగా ఇస్తున్నామని, ఇప్పటి వరకు 120 క్వింటాళ్ల ఉలవ విత్తనాలు పంపిణీ చేశామన్నారు. మరో వెయ్యి ఎకరాలకు సరిపడా ఉలవవిత్తనాల కోసం ఇండెంట్ పంపామన్నారు.

గాయపడిన వ్యక్తి ఆచూకీ లభ్యం

మదనపల్లె అర్బన్ : తీవ్రంగా గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తిని అతని కుటుంబీకులు గుర్తించి ఇంటికి తీసుకెళ్లారు. మంగళవారం హత్య జరిగిన బాహుదా కాలువ పక్కనే గుర్తుతెలియని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో పడివుండటంతో పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హత్యకు గురైన అశోక్ మృతదేహానికి 10 అడుగుల దూరంలో ఇతడూ పడివుండటంతో పోలీసులు తొలుత అనుమానం వ్యక్తం చేశారు. బాధితుని శరీరంపై వున్న గాయాలను, సంఘటనా స్థలాన్ని బట్టి క్షుణ్ణంగా పరిశీలిస్తే..వారిద్దరూ పరస్పరం దాడులు చేసుకోవడం వలనే ఒకరు మృతిచెంది, మరొకరు తీవ్రంగా గాయపడి ఉంటారని పోలీసులు భావించారు. చివరికి గాయపడిన వ్యక్తికి, హత్యకు గురైన అశోక్‌కు మధ్య ఎలాంటి సంబంధం లేదని తేలింది. గాయపడిన వ్యక్తి కుటుంబీకులు చెప్పిన వివరాల మేరకు..కడప జిల్లా రాయచోటికి చెందిన జి.శ్రీనివాసులు(35)స్థానికంగా చిల్లర దుకాణం నిర్వహిస్తుండేవాడు. ఐదురోజుల కిందట ఇతడు ఇంట్లో చెప్పకుండా చికిత్స కోసం మదనపల్లెకు వచ్చాడు. ఇక్కడ సమయానికి తిండి, ఆదరించేవారు లేక సోమవారం రాత్రి బాహుదా కాలువ పక్కనున్న రాళ్లల్లో పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇతన్ని పోలీసులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అవినీతి, ఉగ్రవాదం నిర్మూలనకు పాటుపడదాం



వాల్మీకిపురం: అవినీతి, ఉగ్రవాద నిర్మూలనకు కలసికట్టుగా పాటుపడదామని ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ శ్రీవల్లి సూచించారు. బుధవారం సంకల్పసిద్ధి గ్రామ సభ నిర్వహించారు. చెత్తరహిత సమాజం కోసం, పేదరిక నిర్మూలన కోసం, అవినీతి, ఉగ్రవాద నిర్మూలన కోసం, కుల, మత రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని అధికారులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ షబ్బీర్‌అహ్మద్, ఈవోఆర్డీ అబ్దుల్‌కలాం ఆజాద్, ఏపీవో సుబ్రహ్మణ్యం, ఏపీఎం నరసింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెరువు కాలువకు మరమ్మతులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కారణి పంచాయతీ పరిధిలోని నెరణికండ్రిగ గ్రామ చెరువు కాలువ మరమ్మతు పనులను అమ్మా భగవాన్ సేవా ట్రస్టు సభ్యులు బుధవారం మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు వెంకట శ్రీనివాస్ దాసాజీ మాట్లాడుతూ గ్రామంలోని చెరువు నుంచి కాలువ మరమ్మతులకు గురికావడంతో నీరు గ్రామంలోకి వస్తున్నాయని గ్రామస్థుల అభ్యర్థనను ట్రస్టు వన్ హ్యామనిటీకేర్ మేనేజింగ్ ట్రస్టీ లోకేష్ దాసాజీ ఆదేశాలతో ఎక్సకవేటర్ ద్వారా కాలువకు మరమ్మతులు చేసి గ్రామంలోకి నీరు రాకుండా వర్షపు నీరు చెరువులోకి వెళ్లే విధంగా చేసామన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని భవానీ శంకరాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం పిల్లారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పౌండేషన్ అధినేత దుర్గాప్రసాద్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయప్రకాష్, భాస్కర్ పాల్గొన్నారు.

నేడు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని మండల పరిషత్ సూపరింటెండెంట్ కుమార్ తెలిపారు. ఉదయం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లబ్ధిదారులకు, మధ్యాహ్నం బీసీ, కాపు కార్పోరేషన్లకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు.

అంగన్ వాడీ కేంద్రాల తనిఖీ

తొట్టంబేడు: తొట్టంబేడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్ వాడీ కేంద్రాలను బుధవారం తనిఖీ నిర్వహించారు. కలెక్టరు ప్రద్యుమ్న, ఐసీడీఎస్ పీడీ లక్ష్మి ఆదేశాల మేరకు 21 మంది సీడీపీవోలు, 150 మంది సూపర్‌వైజర్లు, ఆరు మంది ఏపీడీలు పలు బృందాలు విడిపోయి ఈ తనిఖీలు చేపట్టారు. తొట్టంబేడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్ వాడీకేంద్రాలలో పౌష్టికాహారం పంపిణీ ఎలా జరుగుతోంది. అంగన్ వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు, పిల్లల సంఖ్య, కార్యకర్తల పనితీరు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వీరు తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది.

ఆగిన బాల్యవివాహాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కేవీబీపురం: మండలంలోని కోవనూరు గ్రామానికి చెందిన ఇద్దరు బాలికల బాల్య వివాహాలు ఆగాయి.. ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన 'బాల్యవివాహాలకు యత్నం' అనే శీర్షికన వార్త ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఇందుకు స్పందించి అధికారులు కోవనూరు గ్రామానికి వెళ్లి బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండకుండా బాలికలు వివాహాలు చేస్తే జరిగే అనర్థాలను వారి తల్లిదండ్రులకు వివరించారు. ఎంపీడీవో, తహసీల్దారు కూడా వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఎంఈవో లక్ష్మిపతి తెలిపారు.

రామిరెడ్డిపాళెంలో వైద్య శిబిరం



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

వరదయ్యపాళెం: మండలంలోని రామిరెడ్డిపాళెంలో బుధవారం అమ్మాభగవాన్ సేవాట్రస్టు నిర్వాహకులు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 65మందికి పైగా వైద్యపరీక్షలను నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు ట్రస్టు సభ్యులు శ్రీహరిదాసాజీ తెలిపారు.

ఆంధ్రకేసరికి ఘన నివాళులు



వరదయ్యపాలెంలో టంగుటూరి ప్రకాశం చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న ఉపాధ్యాయులు



కేవీబీపురం ఎంపీడీవో కార్యాలయంలో టంగుటూరికి నివాళులర్పిస్తున్న దృశ్యం

వరదయ్యపాళెం: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి సందర్భంగా మండలంలోని గోవర్ధనపురం జడ్పీహైస్కూల్ ఆవరణలో బుధవారం ఆంధ్రకేసరి చిత్రపటానికి ఉపాధ్యాయులు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అనంతరం టంగుటూరి జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ఉపాధ్యాయులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మునిసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, రామసుబ్బయ్య, చిరంజీవి, శరవణ, నఫీసా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం: ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 146 జయంతి వేడుకలను ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామయ్య, ఎంపీపీ సులోచన, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు విశేష స్పందన



అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న బ్యాంకు అధికారులు

కేవీబీపురం: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన లభించింది. కార్పొరేషన్ రుణాలకు మొత్తం 1,370 మంది దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. అయితే బుధవారం ఎస్‌బీఐ కోవనూరుశాఖ, ఏడీబీ శ్రీకాళహస్తి శాఖ, ఎస్‌బీఐ ఎంఏ రాజులకండ్రిగ బ్యాంకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. గురువారం శ్రీకాళహస్తి, కేవీబీపురం సప్తగిరి గ్రామీణ బ్యాంకులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఎంపీడీవో సీతారామయ్య తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఎస్సీలకు 77, ఎస్టీలకు 8, బీసీలకు 75, మైనార్టీలకు 2, కాపు 51 రుణాలను ప్రభుత్వం మంజూరు చేసింది.

ఏర్పేడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఏర్పేడు ఆంధ్రాబ్యాంకు అధికారులు నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలకు 500 మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోగా వీరిలో 270 మంది ఆంధ్రాబ్యాంకు పరిధిలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు బుధవారం హాజరయ్యారని ఎంపీడీవో చిన్నరెడ్డెప్ప తెలిపారు. అర్హులకు త్వరితగతిన రుణాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, వైస్ ఎంపీపీ మురుగన్, ఈవోపీఆర్డీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆంధ్రాబ్యాంకు అధికారిణి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలోనే సిమెంటు రోడ్లు



బుచ్చినాయుడుకండ్రిగ: తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే సిమెంటు రోడ్ల నిర్మాణాలకు మోక్షం కలిగిందని కనమనంబేడు సర్పంచ్ సుమతి పేర్కొన్నారు. మండలంలోని కనమనంబేడు పంచాయతీలోని వెంకటేశ్వరకాలనీలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో సిమెంటు రోడ్డు పనులను బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు వేస్తున్నట్లు చెప్పారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్ ఛార్జి మేనేజరు జహీర్



వరదయ్యపాలెంలో ఖాతాదారులతో మాట్లాడుతున్న బ్యాంక్ అధికారులు

బుచ్చినాయుడుకండ్రిగ: ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే తమ లక్ష్యమని సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఇన్ ఛార్జి మేనేజరు జహీర్ అహ్మద్ తెలిపారు. మండల కేంద్రంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకులో ఖాతాదారుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు పరిధిలో 13వేల మంది ఖాతాదారులున్నట్లు చెప్పారు. బ్యాంకులో ప్రస్తుతం ఉన్న పథకాలను ఖాతాదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శివ, ప్రసాద్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: గ్రామ, మండల పరిధిలోని రైతులు ఫార్మర్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, నెలసరి పొదుపు క్రింద కేవలం వంద రూపాయాలను చెల్లిస్తే ప్రభుత్వం నాబార్డు ద్వారా రైతులకు అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తుందని వరదయ్యపాళెం సప్తగిరి గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ వరప్రసాద్ తెలిపారు. సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఖాతాదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక బ్యాంకు అధికారులు రైతులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వందన, సంతోష్‌కుమార్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



సమావేశంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని జడ్పీటీసీ సునీత తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సంకల్పసిద్ధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని మండల సమాఖ్య నుంచి వివిధ గ్రామాల్లో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఈవోపీర్డీ విజయకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమంలో మహిళలను పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలన్నారు. అనంతరం మహిళలచే సంకల్పసిద్ధి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో కుమార్, ఎపీఎం పళనీకుమార్, డ్వాక్రా మహిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు, ప్లేట్లు వితరణ



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కేవీబీపురం: మండలంలోని బ్రాహ్మణపల్లె, గురుకులకండ్రిగ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీకాళహస్తికి చెందిన కందేరు ప్రభాకర నాయుడు దంపతులు దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో లక్ష్మీపతి, శ్రీకాళహస్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ ప్రభాకర్‌నాయుడు ప్రతి యేటా పాఠశాలల విద్యార్థులకు దస్తులు, ప్లేట్లు, పుస్తకాలు వితరణ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 10వ వార్డు కౌన్సిలర్ లీలావతి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, హెచ్ ఎం నాగరాజకుమారి, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేయండి

ఏర్పేడు: మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలని ఎంపీపీ నాగరాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్ప సిద్ధి, నవభారత్ నిర్మాణం కొరకు ప్రతిజ్ఞ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఏర్పేడు మండలాన్ని పేదరిక నిర్మూలన మండలం చేద్దామన్నారు. అనంతరం ప్రజా ప్రతిని ధులు, మండల స్థాయి అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలతో నవభారత నిర్మాణ ప్రతిజ్ఞ ఎంపీడీవో చిన్నరెడ్డెప్ప చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శేషగిరిరావు, వైస్ ఎంపీపీ మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ శుద్ధ జలం అందిస్తాం



నీళ్లు పట్టుకుంటున్న సర్పంచ్

తొట్టంబేడు: మండలంలోని కంచనపల్లె గ్రామంలో రూ.3లక్షల ఏకగ్రీవ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును బుధవారం సర్పంచ్ సుపర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీకి వచ్చిన రూ.7లక్షలలో రూ.3లక్షలు వెచ్చించి ప్రతి ఇంటికి శుద్ధిజలాన్ని అందాలనే నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే శుద్ధి చేయబడిన తాగునీటిని గ్రామప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, పిల్లారి ఫౌండేషన్ అధినేత దుర్గాప్రసాద్, తొట్టంబేడు ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, స్థానికులు ప్రసాద్‌రెడ్డి, శ్రీరాములురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయకుల ప్రదర్శన

మిట్స్‌లో మట్టి విగ్రహాల ప్రదర్శన

కురబలకోట: మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. మిట్స్ కళాశాలలో మట్టి విగ్రహాలను విద్యార్థులు స్వయంగా తయారు చేశారు. విద్యార్థులు తయారు చేసిన వాటిని ప్రదర్శించగా ఈసందర్భంగా మట్టి విగ్రహాలను వినియోగిస్తే కాలుష్యాన్ని నిర్మూలించవచ్చన్నారు. మట్టి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ నిధులు వెనక్కి వెళ్లడానికి కారకులెవరు ?

రెవెన్యూ విభాగంలో రూ.లక్షల్లో దోపిడీ - మున్సిపల్ సమావేశంలో అధికారులపై సభ్యుల ఆగ్రహం

మదనపల్లెటౌన్: సబ్‌ప్లాన్ కింద మురికివాడల అభివృద్ధికి మంజూరైన నిధులను సకాలంలో ఖర్చు చేయకపోవడంతో వెనక్కి వెళ్లిపోవడానికి బాధ్యత ఎవరిదంటూ కౌన్సిలర్లు అధికారులు, పాలకులపై మండిపడ్డారు. రూ.కోట్ల నిధులు అందుబాటులో ఉన్నా..వినియోగించుకోకపోవడానికి కారణం పాలకులా? లేక అధికారుల నిర్లక్షమా? అంటూ కౌన్సిలర్ జింకా వెంకటాచలపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. అజెండాలోని అంశాలవారీగా చర్చను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించగా, వైసీపీ కౌన్సిలర్ జింకా వెంకటాచలపతి మాట్లాడుతూ కమీషన్లు ఎక్కువగా వచ్చే పనులను వెంటనే చేస్తారని, నిధులు అందుబాటులో లేని, బిల్లులు ఆలస్యం అయ్యేవాటి పట్ల అలసత్వం చూపుతున్నారని వాపోయారు. అలాగే 11వ వార్డులో అమృతX పథకం కింద మంజూరైన ఎస్ఎల్ఆర్ ట్యాంకు నిర్మాణానికి వాకర్స్ అసోసియేషన్ కోర్టులో పిటీషన్ వేసి స్టే తెస్తే మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఏమి చేస్తోందని ప్రశ్నించారు. 200 మందికి అసౌకర్యమని 30 వేల మందికి తాగునీటి సమస్యను తీర్చే పనులను ఆపేస్తారా అంటూ ప్రశ్నించారు. రూ.9 కోట్లతో ఎస్‌డీబీ పథకంలో మురికినీటి శుద్ధి ప్లాంట్ మంజూరైందని, ఇందుకు సంబంధించి గతంలో ఉన్న కమిషనర్ బైపాస్‌రోడ్డులో స్థల పరిశీలన చేశారని, ఈ విషయం అధికారులు స్పందించి స్థలసేకరణ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మరో కౌన్సిలర్ జి.షమీం అస్లాం మాట్లాడుతూ మున్సిపల్ రెవెన్యూ విభాగంలో అవినీతి, అక్రమాలు హెచ్చు మీరుతున్నాయని కొత్త ఇళ్లకు పన్ను విధించే క్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారులు బ్రోకర్లుగా మారుతున్నారని వాపోయారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో కొత్త నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా కుంటిసాకులు చూపుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పట్టణంలో మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇప్పిస్తామని చెప్పి వారి నుంచి రూ.1500 వసూలు చేసి రామారావు స్కూల్‌లో మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చారని, ఆరునెలలు కావస్తున్న కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టలేదన్నారు. వార్డుల్లో పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ భవానీప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని కల్యాణమండపాలు, హోటళ్లు, సినిమా హాళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పేరుతో రూ.1000 నుంచి రూ.2 వేలు వసూలు చేయాలన్న నిర్ణయం సరైందని కాదన్నారు. ఇప్పటికే జీఎస్టీ పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారని, కొత్తగా పన్ను విధిస్తే ఆ భారం తిరిగి ప్రజలపైనే పడుతుందని, ఈ అంశాన్ని పరిశీలించాలని కోరారు. టీడీపీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు మాట్లాడుతూ హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో ప్రభుత్వం అపార్టుమెంట్ తరహా ఇళ్లు మంజూరు చేస్తోందని, అయితే చేనేత కార్మికులకు ఈ పథకం వల్ల ప్రయోజనం ఉండదని, హౌస్ కం వర్కింగ్ షెడ్‌తో ఇళ్లు మంజూరు చేసేలా చూడాలని కోరారు. చైర్మన్ కొడవలి శివప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో పక్కా గృహాల కోసం 6800 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో మొదటి విడతగా 1062 మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే రెండో విడతలో జీప్లస్ 2 తరహాలో మూడు వేల మంది లబ్ధిదారులకు పక్కా గృహాలు మంజూరు చేస్తామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 29 ఎకరాలను సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు వారం పది రోజుల్లో అందేలా చూస్తామని తెలిపారు. ఎన్వీఆర్ పార్కులో ట్యాంకు నిర్మాణానికి తగు చర్యలు చేపడతామని, లేని పక్షంలో పార్కు సమీపంలోని స్థలం కొనుగోలు చేసి ట్యాంకు నిర్మించి ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా చూస్తామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఆర్.నీలకంఠ, బండి ఆంజనేయులు, ఎం.వెంకటరమణ, ఎన్X .బాబునాయుడు, జి.సుమంతX కళ్యాణ్, సాకే లక్ష్మీదేవి, పి.తులసి, కొడవలి వాణి, తలారి రాధ, వి.ఝాన్సీ, బి.రెడ్డెమ్మ, పి.భావన, వై.జయమ్మ, పసుపు సుజాత, వాణిశ్రీ, వైసీపీ కౌన్సిలర్లు బాలగంగాధర్‌రెడ్డి, ఎన్X .వెంకటరమణారెడ్డి, జి.మస్తాన్X రెడ్డి, పూల వేమనారాయణ, బి.ఎ.ఖాజా, ఎస్.అస్మతX జాన్X , ఫర్జానా, ఎస్.సైమున్నీషా, పూజారి లక్ష్మీనరసమ్మ, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



అధికారుల అవినీతిపై చైర్మన్‌ను ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ షమీం అస్లాం

చదువుతోపాటు నైపుణ్యం అవసరమే



శిక్షణ ఇస్తున్న ఏపీ ఎస్‌డీసీ ప్రతినిధి మౌనిక

మదనపల్లె రూరల్: ఉద్యోగాన్వేషణలో అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యం కూడా అసరమే అని ఏపీ నైపుణ్య శిక్షణ సంస్థ ప్రతినిధి మౌనిక పేర్కొన్నారు. స్థానిక శ్రీనివాస డిగ్రీ కళాశాలలో బుధవారం ఏపీ ఎస్‌డీసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానం పెంచుకోవడం ద్వారా వ్యక్తిగత నైపుణ్యం పెంచుకోవచ్చని పరసరాలపై అవగాహనతో ఇంటర్వ్యూలకు సిద్ధంగా వుండోచ్చన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ వృత్తివిద్యపై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వృత్తిపరమైన కోర్సుల్లో అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి, ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రుణ వితరణపై అవగాహన సదస్సు



సమావేశంలో సీనియర్ మేనేజర్ శరతX బాబు

బి.కొత్తకోట: స్థానిక సప్తగిరి గ్రామీణ బ్యాంకులో బ్యాకు ఖాతాదారుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మదనపల్లె ప్రాంతీయ కార్యాలయం సీనియర్ మేనేజర్ శరతX బాబు మాట్లాడుతూ సప్తగిరి గ్రామీణ బ్యాంకు అత్యధిక ఖాతాదారులకు ఆర్థిక సేవలు అందిస్తోందన్నారు. స్థానిక బ్రాంచX లో ఇప్పటి వరకు రూ.19.29 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఖాతాదారులకు ఇంకా మెరుగైన సేవలు అందించడానికి తగు సూచనలు, సలహాలు పొందడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. స్థానిక బ్రాంచX మేనేజర్ రెడ్డెప్ప మాట్లాడుతూ ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళాసంఘాలకు సుమారు రూ.1.20 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎంలు హరినాథ్, మధుశేఖర్, స్వయం సహాయసంఘ సభ్యులు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని భార్యాభర్తలకు తీవ్రగాయాలు



గాయపడిన ఉషారాణి

మదనపల్లె అర్బనX : టూవీలర్‌లో వెళ్తున్న భార్యాభర్తలను ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. కురబలకోటకు చెందిన ఖాదరప్ప(60), అతని భార్య ఉషారాణి(55) బుధవారం సొంత పనులపై ద్విచక్రవాహనంలో మదనపల్లెకు వచ్చారు. పను లు ముగించుకుని తిరిగి అదే వాహనంలో స్వగ్రామానికి వెళ్తుండగా స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదుట ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. ఈప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ఘటనలో ద్విచక్రవాహనం ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది.

విద్యార్థి నాయకుల దాడికి నిరసనగా

నేడు విద్యాసంస్థల బంద్

మదనపల్లె అర్బనX : కర్నూలులో విద్యార్థి సంఘాల నాయకులు విద్యాసంస్థ కరెస్పాండెంట్‌పై చేసిన దాడికి నిరసనగా గురువారం విద్యాసంస్థలు బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రైవేటు జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు ఎన్X .జి.రామచంద్రారెడ్డి బుధవారం తెలిపారు. కరెస్పాండెంట్‌పై అల్లరి మూకలు దాడులు చేయడం దారుణమన్నారు. ఇలాంటి ఘటనలు మరోమారు పునరావృతం కాకుండా కొత్త జీవో తెచ్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఈ దాడిని నిరసిస్తూ విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా ? : కొడవలి

మదనపల్లెటౌన్: మూడేళ్ల టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు ఎమ్మెల్యే సిద్ధమా అంటూ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ సవాల్ విసిరారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మూడేళ్ల టీడీపీ పాలనలో అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే మాట్లాడటం బాధకరమన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపడుతోందని, ఈ అభివృద్దిని చూసి ఓర్వలేక టీడీపీపై బురదజల్లేలా ప్రయత్నం మానుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మూడుసార్లు సీఎంను కలసి విన్నవించినా ఒక్క పైసాకూడా విడుదల చేయలేదని ఎమ్మెల్యే మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. సీఎంను కలసిన ప్రతిసారి ఎమ్మెల్యే తన వ్యాపార ప్రయోజనాలపైన చర్చించారు తప్ప ప్రజల సమస్యలపై కాదన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న మూడేళ్ల కాలంలో ప్రజల సమస్యలపై ఏరోజైనా స్పందించారా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో టీడీపీ అధికారం చేపట్టిన మూడేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ భవానీప్రసాద్, కౌన్సిలర్లు బాబునాయుడు, నీలకంఠ, రామిశెట్టి ఆంజనేయులు, సుమంత్ కళ్యాణ్, లక్ష్మిదేవి, జయమ్మ, రాధా, ఝాన్సీ, తులసి, భావన పాల్గొన్నారు.

అర్హులకే కాపు కార్పొరేషన్ రుణాలు

కాపు కార్పొరేషన్ రుణాల మంజూరులో అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తున్న అవి క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. అర్హులను గుర్తించి వారికి రుణాలు అందజేయడంలో బ్యాంకులు ముం దుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ మహేష్, మెప్మా పీవో అబ్బాస్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై అప్రమత్తంగా వుండండి

మదనపల్లె రూరల్: వర్షాకాలంలో పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా వుండాలని మార్కెట్‌యార్డు చైర్మన్X ఆర్.గుర్రప్పనాయుడు, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొత్తవారిపల్లె పంచాయతీ దుబ్బిగానిపల్లెలో బుధవారం మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా గుర్రప్పనాయుడు మాట్లాడుతూ పాడి ఆవులకు తరచూ సోకే పొదుగువాపు, జ్వరాలు వచ్చిన వెంటనే రైతులు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. గ్రామాల్లో వైద్య బృందం అందుబాటులో వుంటుందని, ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నట్టల నివారణ మందులు, బూటాక్స్‌ను పిచికారి చేయించారు. పశువులకు అవసరమైన విటమిన్X టాబ్లెట్స్, బాడీ ఎనర్జీ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాటకొండ మధుబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు నవీన్X , జిలాని, పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

మదనపల్లె

ఏఎస్‌ఆర్	:	ఆనందో బ్రహ్మ
ఎంఎస్‌ఆర్	:	జయ జానకి నాయక
సిద్ధార్థ	:	ప్రతిక్షణం
మినీసిద్ధార్థ	:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	:	నిన్ను కోరి
సాయిచిత్ర	:	నేనే రాజు నేనే మంత్రి
రవి	:	జయ జానకి నాయక
సునిల్	:	ఫిదా

తంబళ్లపల్లె

విజయ టాకీస్ : లై



రాధారెడ్డికి ఎంపీ పరామర్శ

శ్రీకాళహస్తి: పురపాలకసంఘ చైర్మన్ పేట రాధారెడ్డిని బుధవారం తిరుపతి పార్లమెంటు సభ్యుడు వరప్రసాద్ పరామర్శించారు. రాధారెడ్డి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాధారెడ్డిని ఎంపీ పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈయన వెంట వైసీపీ నాయకులు అంజూరు శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య తదితరులున్నారు.

కాలం చెద పట్టని రచన కన్యాశుల్కం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకుమార్

శ్రీకాళహస్తి: కాలం చెద పట్టని రచన కన్యాశుల్కం అని శ్రీకాళహస్తీశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (డీఎడ్) కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకుమార్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని స్కిమ్స్ డీఎడ్ కళాశాలలో బుధవారం కన్యాశుల్కంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీకుమార్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగంలో కన్యాశుల్కం 125 వసంతాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఆ నాటిక ఇప్పటికీ సమాజానికి ఆదర్శంగా ఉందన్నారు. కన్యాశుల్కం నాటకం ఎప్పటికీ చెదలు పట్టదన్నారు. కన్యాశుల్కం నాటకం ప్రతి ఒక్కరూ చదవాలని కూడా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సత్యనారాయణ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న డీబీఎఫ్ నాయకులు

తొట్టంబేడు: శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు కూడలి అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సంఘ గౌరవాధ్యక్షుడు కోగిలి ధర్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి బత్తెయ్య, తిరుపాలు, వీసీ వెంకటయ్య, హరిబాబు, అల్లూరయ్య, గంధం చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, విజయ కుమార్, భవాని, గురవయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణపతి ప్రతిమలను దానం చేయడం గొప్ప గుణం

ఎంపీ వరప్రసాద్



వినాయక ప్రతిమలను అందిస్తున్న ఎంపీ వరప్రసాద్, సురేంద్రరెడ్డి తదితరులు

శ్రీకాళహస్తి: వినాయకచవితి సందర్భంగా ప్రతిఏటా గణపతి ప్రతిమలను భక్తులకు దానం చేయడం ఎంతో గొప్పవిషయమని తిరుపతి పార్లమెంటు సభ్యులు వరప్రసాద్ అన్నారు. ఏపీ టూరిజం డైరెక్టరు సురేంద్రకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని ప్రతి యేటా గణపతి ప్రతిమలను భక్తులకు ఉచితంగా అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా సురేంద్రకుమార్ రెడ్డి వందలాది వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా అందిస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని పొన్నాలమ్మ ఆలయ ఆవరణలో బుధవారం భక్తులకు గణపతి ప్రతిమలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ వరప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సురేంద్రరెడ్డి సేవాగుణానికి ఇదొక నిదర్శనమని కొనియాడారు. అంతకు ముందు ధర్మకర్తల మండలి చైర్మన్ గురవయ్యనాయుడు మాట్లాడుతూ సురేంద్రకుమార్‌రెడ్డి ప్రతి యేటా వినాయక ప్రతిమలు భక్తులకు ఉచితం గా అందించడం అభినందనీయమన్నారు. అనంతరం సురేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ యేడాది భక్తులకు ఉచితంగా 975 వినాయక ప్రతిమలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి, సిరాజ్, పురపాలకసంఘ వైస్‌చైర్మన్ పార్థసారధి, వైసీపీ నాయకులు అంజూరు శ్రీనివాసులు, టీటీడీ హిందు ధర్మప్రచార పరిషత్ సభ్యుడు రాజ్‌కుమార్, ఆనందరెడ్డి, శ్రీకాళహస్తి తహసీల్దారు సుబ్రహ్మణ్యం, రాజగోపాల్, కండ్రిగ ఉమ, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోండి



సదస్సును ప్రారంభిస్తున్న సంపూర్ణన్ సింగ్

శ్రీకాళహస్తి: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ముంబయికి చెందిన డాల్ఫిక్ ఎప్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.సంపూర్ణన్ సింగ్ చెప్పారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్న స్కిట్ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ విభాగం విద్యార్థులకు రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఆర్ ప్రోగ్రామింగ్ సదస్సును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంపూర్ణన్ సింగ్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం అందనంత ఎత్తుకు ఎదిగి అభివృద్ధి చెందుతోందన్నారు. దానికనుగుణంగా విద్యార్థులు అవగాహన పెంచుకోకపోతే ఉపాధి అవకాశాలు లభించడం కష్టమన్నారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించాలంటే నైపుణ్యం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి రవికిరణ్, దేవేంద్రరెడ్డి, అశోక్‌కుమార్, లక్ష్మీనారాయణ, రాజకుమార్‌రెడ్డి, మునికుమా ర్, రంజిత్ కళ, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతోనే పర్యావరణం పరిరక్షణ

శ్రీకాళహస్తి: పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ చేయవచ్చని ఎస్పీఎస్ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వీరయ్య అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఎన్ ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం వనం - మనం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ పీవో నాగయ్య, బాబూరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం





వెంకయ్యస్వామికి అభిషేకం చేస్తున్న చంద్రయ్యశెట్టి దంపతులు - అభిషేక పూజల్లో పాల్గొన్న శాంతారాం పవార్

శ్రీకాళహస్తి: పట్టణ శివారులోని రాజీవ్‌నగర్‌లో వెలసిన గొలగమూడి వెంకయ్యస్వామి 17వ ఆరాధనోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వెంకయ్యస్వామికి వివిధ రకాల అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదే విధంగా హోమం కూడా చేశారు ఆరాధనోత్సవాలు పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పీజే చంద్రయ్యశెట్టి, ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ శాంతారాం పవార్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సమస్యల రహిత నవభారత్ నిర్మాణమే ధ్యేయం



ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

శ్రీకాళహస్తి రూరల్: సమస్య రహిత నవభారత్ నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్ ఛార్జి ఎంపీడీవో మహమ్మద్ రఫీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రధానమంత్రి సంకల్పసిద్ధి ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగా స్వచ్ఛభారత్, పేదరిక రహిత నవభారత్, అవినీతి రహిత నవభారత్, ఉగ్రవాద రహిత నవభారత్, ప్రాంతీయ భేద రహిత నవభారత్, కుల మత భేద రహిత నవభారత్ అంశాలపై మండల కార్యాలయం ఆవరణలో బుధవారం ప్రతిజ్ఞ నిర్వహించారు. అదే విధంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల నిర్మాణం అనే అంశాలపై మండలస్థాయిలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ ఎర్రి చెంగయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి, తహసీల్దారు సుబ్రహ్మణ్యం, ఆర్‌ఐలు సుబ్రహ్మణ్యం, సంతోష్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం మహిళల స్వేచ్ఛ కోసమే త్రిపుల్ తలాఖ్ రద్దు



మాట్లాడుతున్న కోలా ఆనంద్

శ్రీకాళహస్తి అర్బన్: ముస్లిం మహిళల స్వేచ్ఛ కోసమే ప్రధాని నరేంద్రమోదీ త్రిపుల్ తలాఖ్ విధానాన్ని రద్దు చేశారని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్, బీజేపీ నాయకుడు కోలా ఆనంద్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం త్రిపుల్ తలాఖ్‌పై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం గత ప్రభుత్వాలు ముస్లిం వర్గాన్ని వంచన చేశాయన్నారు. బీజేపీ మత సామరస్యాన్ని కోరుతూ చిత్తశుద్ధితో ముస్లిం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పగడాల రాజు, గరికపాటి రమేష్, సుబ్రహ్మణ్యంరెడ్డి, అబ్దుల్ గనీ, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పని సరి



వాహనదారునికి హెల్మెట్ అందజేస్తున్న విశ్వనాథ రెడ్డి

శ్రీకాళహస్తి అర్బన్: ద్విచక్ర వాహనదారులందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని శ్రీకాళహస్తి ఎంవీఐ అధికారి విశ్వనాథరెడ్డి అన్నారు. పట్టణంలోని బజాజ్ షోరూంలో బుధవారం ఎలక్ట్రిక్ స్టార్ట్ సౌకర్యంతో కొత్తగా మార్కెట్‌లోకి విడుదలైన సిటీ 100 మోడల్ ద్విచక్ర వాహనాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను వివరించారు. అనంతరం షోరూం యజమాని మురళీకృష్ణారెడ్డి ఆయనను పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అనంతరం ఆయన సిటీ100 ద్విచక్ర వాహనాన్ని హెల్మెట్‌తో సహ కొనుగోలు దారుడుకు అందజేశారు. ఈ కార్యక్రమం వన్నెకుల క్షత్రియసంఘం అధ్యక్షులు లక్ష్మీపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	:వివేకం
బలరాం	: ఆనందోబ్రహ్మ
శ్రీనివాస	: ఫిదా
విజయలక్ష్మి	: నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	: వీఐపీ-2
రామచంద్ర	: జయ జానకీ నాయక

రెడ్డెప్పరెడ్డి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యేల పరామర్శ

కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ బాలిరెడ్డిగారిపల్లెలో బుధవారం ఆర్ఎంపీ వైద్యుడు రెడ్డెప్పరెడ్డి కుటుంబసభ్యులను, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఆర్ఎంపీ వైద్యుడు రెడ్డెప్పరెడ్డి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యేల వెంట ఎంపీపీ మురళీధర్, మాజీ సర్పంచు నాదమునిరెడ్డి తదితరులున్నారు.


పరామర్శకు వచ్చిన ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి , చింతల

'ఉద్యాన' లక్ష్యాల సాధనే ధ్యేయం కావాలి: డీడీ విద్యాశంకర్

పీలేరు: ఉద్యాన పంటల లక్ష్య సాధనే సిబ్బంది ధ్యేయం కావాలని జిల్లా ఉద్యానవనశాఖ డిప్యూటీ డైరెక్టర్ , ఏపీఎంఐపీ పీడీ విద్యాశంకర్ అన్నారు. బుధవారం స్థానిక ఉద్యాన శాఖ కార్యాలయంలో పీలేరు డివిజన్ పరిధిలోని మండల స్థాయి ఉద్యాన అధికారులు, ఎంపీఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉద్యానపంటల సాగు లక్ష్యాలను 40వేల హెక్టార్ల మేరకు నిర్ణయించడం జరిగిందని, పీలేరు డివిజన్ పరిధిలో 19,870 హెక్టార్లలో ఉద్యాన పంటలను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రతి రోజూ గ్రామసభలు నిర్వహించి ఉద్యానపంటలు, సూక్ష్మ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, విస్తృత స్థాయిలో ప్రచారాన్ని చేపట్టి ఉద్యాన పంటల సాగు పట్ల రైతులను ప్రోత్సహించాలని సూచించారు. అలాగే డ్రిప్ పథకాల కోసం రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. పీలేరు డివిజన్‌లో 1.20లక్షల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, దీనిని అధిగమించేందుకు సిబ్బంది అంకితభావంతో పనిచేయాల్సి ఉందన్నారు. పీలేరు ఏడీ ఎస్ఎస్‌వీ సుభాషిణి మాట్లాడుతూ పీలేరు డివిజన్ పరిధిలో ఇప్పటికి 5వేల హెక్టార్లలో ఉద్యానపంటలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏపీడీ కిరణ్ , పీలేరు, చిన్నగొట్టిగల్లు, వాల్మీకిపురం, తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, సత్యవేడు ఉద్యానశాఖాధికారులు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానవనశాఖ డిప్యూటీ డైరెక్టర్ డీడీ విద్యాశంకర్

24మంది ఎంపీఈవోల నియామకం

పీలేరు: ఉద్యానశాఖ సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో 24మంది ఉద్యాన విస్తరణాధికారుల (ఎంపీఈవో)లను నియమించినట్లు ఏడీ ఎస్ఎస్‌వీ సుభాషిణి తెలిపారు. బుధవారం ఏడీ మాట్లాడుతూ పీలేరు డివిజన్ పరిధిలో ప్రస్తుతం 24మంది ఎంపీఈవోలు పనిచేస్తుండగా, కొత్తగా మరో 24 మందిని నియమించడం జరిగిందన్నారు. కాంట్రాక్టు ప్రాతిపదికన ఎంపీఈవోల నియామకం జరిగిందని, ఖాళీగా ఉన్న 12 మంది ఎంపీఈవో పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దీంతో విధుల నిర్వహణ, లక్ష్యాల సాధనకు సులభతరం అవుతుందన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి



పీలేరులో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలు - కలికిరిలో సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

పీలేరు /కల్లూరు/భాకరాపేట/రొంపిచెర్ల/కేవీపల్లె/కలికిరి : రుణాలను యువత సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని పీలేరు ఎంపీడీవో వసుంధర అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ కార్పొరేషన్ల రుణాల ఇంటర్వ్యూలు నిర్వహించారు. 2121మంది దరఖాస్తు చేసుకోగా 567మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిత, బ్యాంకు మేనేజర్లు , కమిటీ సభ్యులు శ్రీనివాసులు, అశోక్‌నాయుడు , సీనియర్ అసిస్టెంట్ సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ● పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వివిధ కార్పొరేషన్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 220యూనిట్లగాను 1220మంది దరఖాస్తు చేసుకోగా 850మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సౌభాగ్యం, కమిటీ సభ్యుడు ముల్లంగి వెంకటరమణ, బ్యాంకు మేనేజర్లు శివకుమార్, జగదీష్ , సుబ్రహ్మణ్యం, ఫీల్డ్ ఆఫీసర్ సాహిద్‌లు పాల్గొన్నారు. ● కేవీపల్లె ఎంపీడీవో కార్యాలయంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన 124 యూనిట్లకు గాను బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 311 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. కేవీపల్లె ఐవోబీబ్యాంక్, మహల్, గ్యారంపల్లె, గర్నిమిట్ట ప్రాంతాల్లోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. ● చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వివిధ కార్పొరేషన్ రుణాలకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 375మంది హాజరయ్యారు. ఎంపీడీవో మురళి, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. ● కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వివిధ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు 300మంది హాజరయ్యారు. ఎంపీడీవో ఇందిర, వివిధ బ్యాంకుల అధికారులు సురేష్‌కుమార్, నాగరాజు, చిన్నయ్య, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నీరు -ప్రగతి పనులను వేగవంతం చేయాలి


చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న ఎస్ఈ రామకృష్ణ

కల్లూరు: పులిచెర్ల మండలంలో నీరు-ప్రగతి పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ ఎస్ఈ రామకృష్ణ అన్నారు. బుధవారం పులిచెర్ల మండలం రాయవారిపల్లె పంచాయతీ పరిధిలో నీరు-ప్రగతి పథకం ద్వారా చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణాలను ఎస్ఈ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపునీటిని ఒడిసి పట్టే విధంగా నీరు -ప్రగతి పనులను చేపట్టామని, చెక్‌డ్యాంలు, సప్లైచానళ్ల మరమ్మతులకు అధిక ప్రాధాన్యత కల్పించి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయకపోతే రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఈ వెంట తిరుపతి డివిజన్ ఇరిగేషన్ ఈఈ నాగభూషణం , టీడీపీ నాయకులు రామనాథంనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు కృష్ణమూర్తినాయుడు, కార్యదర్శి లోకేశ్ , ఇరిగేషన్ ఏఈ హీరాలాల్, రవి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

పీలేరు: పట్టణంలోని కడప మార్గంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక గాంధీరోడ్డుకు చెందిన సాదిక్ (25) గాయపడ్డాడు. స్వంత పని మీద సాదిక్ ద్విచక్రవాహనంలో బోడుమల్లువారిపల్లెకి వెళ్లి పీలేరుకు వస్తుండగా రాయచోటి వైపు వెళ్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న సంఘటనలో సాదిక్ గాయపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

పీలేరు /కల్లూరు: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని పీలేరు సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ శివనాధరెడ్డి అన్నారు. బుధవారం బ్యాంకు ఆవరణలో ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రూప, ఏపీఎం తిరుమల మధుసూదన్, ఖాతాదారులు పాల్గొన్నారు.● పులిచెర్ల మండలం కల్లూరు సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వెంకటరమణ, కొమ్మిరెడ్డిగారిపల్లె సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన బుధవారం ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కల్లూరు టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అన్వర్ బాషా, అబ్బాస్, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఎర్రావారిపాళెం: రైతుల అభివృద్ధికి బ్యాం కులు పెద్దపీట వేస్తున్నాయని సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ చెంగల్రావు అన్నారు. ఇండియన్ బ్యాంకు 43వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సిద్ధేశ్వర రైతు సేవా సహాయ సహకార పరపతి సంఘం రూ. కోటితో రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. సమావేశంలో రైతు సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి, కార్యదర్శి చిట్టిబాబు, మాజీ సర్పంచు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిలీనియం మార్ట్ పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ధనలక్ష్మి

కలకడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సీపీఎస్ ఉద్యోగులు మిలీనియం మార్ట్ పోస్టర్లను ఎంపీడీవో ధనలక్ష్మీ, ఈవోపీఆర్అరడీ నారాయణ ఆవిష్కరించారు. సెప్టెంబరు 1వ తేదీన విజయవాడలో నిర్వహించిన మిలీనియం మార్ట్‌ను విజయవంతం చేయాలని ఆ సంఘ అధ్యక్షుడు ఆంజనేయులు కోరారు.

నవ భారత నిర్మాణాన్ని సాధిద్దాం



పీలేరులో మాట్లాడుతున్న ఎంపీడీవో వసుంధర - పులిచెర్లలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పీలేరు/కేవీపల్లె/కల్లూరు/భాకరాపేట/రొంపిచెర్ల/కలికిరి/కలకడ: ఐకమత్యంతో నవభారత నిర్మాణాన్ని సాధిద్దామని ఎంపీడీవో వసుంధర అన్నారు. బుధవారం పీలేరు ఎంపీడీవో కార్యాలయంలో సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించి నవభారత నిర్మాణ లక్ష్యాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిత, జడ్పీటీసీ రెడ్డిబాషా, తహసీల్దార్ మునిప్రకాశం, ఈవోపీఆర్అర్డీ దేవేంద్రబాబు, ఏపీఎం తిరుమల మధుసూదన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ● కేవీపల్లె ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సంకల్పసిద్ధి కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దార్ రాము, జడ్పీటీసీ జయరామచంద్రయ్య, సూపరింటెండెంట్ సురేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.● పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో... ఎంపీడీవో సౌభాగ్యం, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు ముల్లంగి వెంకటరమణ, ఈవోపీఆర్అర్డీ రాజేశ్వరి, కో-ఆప్షన్ మెంబరు బాబు, ఆర్ఐ వరప్రసాద్, ఏపీఎం గురునాథరెడ్డి, ఏపీవో సుజాత, సూపరింటెండెంట్ సుగుణమ్మ, ఎస్‌పీ రమణమ్మ, జేపీ గిరిబాబు, వీఆర్వోలు పాల్గొన్నారు.● చిన్నగొట్టిగల్లు వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచు శివకుమార్, ఈవోపీఆర్అర్డీ రమణయ్య, ఏపీఎం రాధమ్మ, ఏపీవో బాల, సీసీలు ధనుంజయ్య, చెంగల్రాయులు, మధుసూదన్‌రెడ్డి, సంఘమిత్ర పాల్గొన్నారు.● రొంపిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సంకల్పసిద్ధి కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా రామచంద్రారెడ్డి, ఎంపీడీవో ఉమాలక్ష్మి, తహసీల్దార్ వెంకటకృష్ణుడు, ఎంపీటీసీలు సాధియా, చంద్రమ్మ, గౌరమ్మ, సర్పంచులు రవికుమార్, చల్లా సుప్రియారెడ్డి , అధికారులు పాల్గొన్నారు. ● కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో.. ఎంపీపీ నాగభూషణరెడ్డి, జడ్పీటీసీ మాలతి, ఎంపీడీవో ఇందిర, సర్పంచులు సాబుద్దీన్, ఖాజాహుస్సేన్, ఎంపీటీసీలు జాకీర, చక్రపాణి, ఏతలు జయచంద్ర, కమలాకర్‌రెడ్డి, ఏపీఎం బ్రహ్మానందరెడ్డి, ఏపీవో సౌభాగ్యవతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు రెడ్డిశోభ పాల్గొన్నారు. ● కలకడ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు, ప్రత్యేక ఆహ్వానితుడు కాంతారావు, ఈవోపీఆర్అర్డీ నారాయణ, ఏఎస్‌వో హరినాథ్, ఏతలు ఇరగన్న, శ్రీధర్, రమణ, వసంతరెడ్డి, సర్పంచులు జనార్దన్‌నాయుడు, రామయ్య, రామలింగంనాయుడు, ఎంపీటీసీ ఈశ్వరయ్య, నాయకులు జిలానీబాషా, శేఖర్‌నాయుడు, శ్రీనివాసులునాయుడు, వెంకటరత్నం పాల్గొన్నారు




రొంపిచెర్లలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు... కలికిరిలో... కలకడలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు

28న ధర్నాను విజయవంతం చేయండి

ఎర్రావారిపాళెం: ఈ నెల 28వ తేదీన ఎర్రావారిపాళెం మండలం రెవెన్యూ కార్యాలయం ఎదుట జరప తలపెట్టిన ధర్నా, ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళిత నేతలు పిలుపునిచ్చారు. మండలంలోని కూరపర్తివారిపల్లె పంచాయతీ శివాలయం సమీపంలో దళిత నాయకులు బుధవారం సమావేశం నిర్వహించారు. మండలంలో దళితుల సమస్యలను పరిష్కరణ కోసం గత వారం రోజులుగా పాదయాత్ర చేస్తున్నామని, చివరగా 28వ తేదీ ధర్నా చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ , నాగరాజ, నారాయణ , మణి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

షుకూర్	లై
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అజంతా	జయ జానకి నాయక

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

పిచ్చాటూరు: ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ మేళా ద్వారా 105 మంది యువతలు శ్రీసిటీ మొబైల్ కంపెనీకి ఎంపికయ్యారు. ఇలాంటి మేళాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మధుబాల కోరారు. కార్యక్రమంలో శ్రీసిటీ యాజమాన్యం, సిబ్బంది, ఎంపీడీవో ఉషాసుందరి తదితరులు పాల్గొన్నారు.



సంకల్ప సిద్ధితో మమేకమవుదాం






విజయపురం, నింద్ర, నాగలాపురం, సత్యవేడు ఎంపీడీవో కార్యాలయాల్లో జరిగిన సంకల్ప సిద్ధి కార్యక్రమాలు

విజయపురం: ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎంపీపీ రాజేశ్వరమ్మ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సంకల్పసిద్ధి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అవినీతి రహితంగా, స్వచ్ఛంగా, పేదరిక రహిత, ఉగ్రవాద, మత, కుల రహితంగా తీర్చి దిద్దుతారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు వసంత, ఎంపీడీవో బాలగణేష్, తహసీల్దార్ ధర్మయ్య, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

నింద్ర: సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ వసంతమ్మ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుధ్యం, పొగలేని పొయ్యి అందరికి ఇళ్లు తదితర అంశాలపై గ్రామాల ప్రజలకు సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు వెంకటేశులునాయుడు, నాయకులు వెంకటేశులురెడ్డి, రవికుమార్, జగన్, ఇన్‌చార్జి ఎంపీడీవో సతీష్, ఏపీఎం మోహన్, సీసీలు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: నవభారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఎంపీపీ మధుబాల, జడ్పీటీసీ సభ్యురాలు సుమాంజలి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సంకల్ప సిద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1942లో క్విట్ ఇండియా నినాదం హోరెత్తించి 1947లో నాటికి దేశానికి స్వాతంత్ర్యం సాధించారు. అదే తరహాలో 2022 నాటికి నవభారత నిర్మాణ సిద్ధికి అందరూ కలసి ప్రతిజ్ఞ చేద్దామన్నారు. స్వచ్ఛభారత్, పేదరిక నిర్మూలన, అవినీతి, ఉగ్రవాదం, మతం, కులంతత్వ రహిత భారత్ కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉషాసుందరి, దీప్తివదన, సీడీపీవో కృష్ణమంజరి, నాయకుడు పద్మనాభరాజు పాల్గొన్నారు.

సత్యవేడు: అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకు తామందరం కలిసి కట్టుగా పని చేస్తామని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో కార్యాలయం వద్ద సంకల్పం చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సంకల్ప సిద్ధి కార్యక్రమానికి ఎంపీపీ మస్తాన్, అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానేశ్వర్, వివిధశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నాగలాపురం: ఎంపీడీవో కార్యాలయంలో సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ కల్పన హాజరయ్యారు. స్వచ్ఛ భారత్, పేదరిక, అవినీతి, ఉగ్రవాద, కుల, మత రహిత భారత్ కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సుజాత, ఎంపీడీవో కలీల్‌సాహెబ్, తహసీల్దార్ రేణుకమ్మ, ఈవో పీఆర్డీ లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకుంటున్న డంపింగ్‌యార్డుల నిర్మాణం

పిచ్చాటూరు: మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ నిధులతో చేపడుతున్న డంపింగ్‌యార్డుల నిర్మాణం ఊపందుకుంది. అక్టోబర్ 2లోగా పూర్తి కావాల్సిన పనులు మొదట కొంత మందకొడిగా కొనసాగినప్పటికీ నిధులు మంజూరుకు ఉపాధి అధికారులు భరోసా కల్పించడంలో పనులు జోరుగా సాగుతున్నాయి. ఒక్కో డంపింగ్‌యార్డు నిర్మాణానికి జనాభా ప్రాతిపదికన నిధులు రూ. 2.50 లక్షల రూ.7.50 లక్షల వరకు నిధులు మంజూరు చేశారు. కొన్ని పంచాయతీల్లో యార్డుకు స్థల లేమి ఇబ్బందిగా మారింది. వీటికి రెవెన్యూ అధికారులు స్పందించాల్సి ఉంది.

ట్రాక్టర్ ఇసుక రూ.950కే సరఫరా చేయాలి



నగరి: ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాల మేరకు నగరిలో ట్రాక్టర్ ఇసుక రూ.950కే సరఫరా చేయాలని నగరి తహసీల్దార్ వెంకటరమణ ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నగరి కుశస్థలీనది నుంచి ఇసుక రవాణా చేసే వారికి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. ట్రాక్టర్ 3 క్యూబిక్ మీటర్లు, కూలీలకు రూ.350లు రవాణా చార్జీలు పది కి.మీ దూరం వరకు రూ.600, 30 కి.మీ వరకు రూ.900 వంతున మాత్రమే విక్రయించాలన్నారు. నగరి మున్సిపాలిటీ మండల పరిధిలో ఒక ట్రాక్టర్ ఇసుక రూ.950 మేరకు విక్రయించాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ పనులకు అనుమతులు పొంది వేరే చోట ఎక్కడైనా ఇసుకను సరఫరా చేసినా, ఎక్కువ స్థాయిలో డంపింగ్ చేసినా చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా తమిళనాడు వైపు ఎవరైన ఇసుకను రవాణా చేస్తే పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు.

రైతు ఫిర్యాదుతో భూఆక్రమణలపై కేసు నమోదు

నాగలాపురం: తమ భూములను టీడీపీ మండల అధ్యక్షుడు బాలాజీరెడ్డి ఆక్రమించుకొన్నారంటూ నాగలాపురంలో ఇద్దరు రైతులు 5 రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన బాలాజీరెడ్డి తాను ఎవరి భూములను ఆక్రమించుకోలేదని, పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసిన రైతుల మద్దతుదారు విశ్రాంత సీఐ జయచంద్రరాజును అరెస్ట్ చేయాలంటూ ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ మునిస్వామి మొదటి ఫిర్యాదుదారు నారాయణశెట్టి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలాజీరెడ్డి, రెవెన్యూ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. రెండవ ఫిర్యాదుదారు ఆవుల శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాబుమొదలియార్ బాలాజీరెడ్డి, తహసీల్దార్ రేణుకమ్మపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ కథనం మేరకు... నాగలాపురానికి చెందిన ఎ.కె.నారాయణశెట్టికి సంబంధించిన 6.69 ఎకరాల భూమిని బాలాజీరెడ్డి ఆక్రమించుకొని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పాసుపుస్తకాలను తయారు చేసుకొని ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకున్నారు. అలాగే నాగమణిపార్వతమ్మ మొదలియార్‌కు సంబంధించిన సర్వే నెంబర్ 49/1లో 2.03 ఎకరాల భూమిని ద్వారకానగర్‌కు చెందిన ఆవుల శ్రీనివాసులయాదవ్ అనే వ్యక్తి కౌలుకు తీసుకుని 50 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాడు. నాగమణి పార్వతమ్మ 1983వ సంవత్సరంలో చనిపోయాక ఆమెకు వారసులు ఎవరూ లేకపోవడంతో బాబుమొదలియార్ అనే వ్యక్తి తహసీల్దార్ రేణుకమ్మ సంతకంతో పట్టాదారు పాసుపుస్తకాలను, 1బీలను పొంది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. అనంతరం ఆ భూములను బాలాజీరెడ్డికి విక్రయించాడు. ఈ భూములకు సంబంధించి బాలాజీరెడ్డి తన పేరుపై పాసుపుస్తకాలను తీసుకున్నాడు. దీనిపై రైతులు నారాయణశెట్టి, ఆవుల శ్రీనివాసుల యాదవ్ గత శుక్రవారం విశ్రాంత సీఐ జయచంద్రరాజు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. కాగా రైతుల భూములను అన్యాయంగా ఆక్రమించుకోవడమే కాక తమపై తప్పుడు ఆరోపణలు చేసిన బాలాజీరెడ్డి తమకు క్షమాపణ చెప్పాలని విశ్రాంత సీఐ జయచంద్రరాజు బుధవారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. లేనిపక్షంలో బాలాజీరెడ్డిపై పరువునష్టం కేసు వేస్తానని హెచ్చరించారు.

విద్యార్థినులకు నేప్‌కిన్స్ పంపిణీ



నేప్‌కిన్ ప్యాకెట్టు అందిస్తున్న దృశ్యం

శ్రీసిటీ (సత్యవేడు): శ్రీసిటీ పరిధిలోని నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థినులు బుధవారం యూనీఛార్మ్ పరిశ్రమ ప్రతినిధులు నేప్‌కిన్స్ పంపిణీ చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరుగుళం, మాదనపాళ్యం, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, చెరివి మత్తేరిమిట్ట ప్రాథమికోన్నత పాఠశాలలోని 230 మందికి శానిటరీ నేప్‌కిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనీఛార్మ్ ప్రతినిధులు జునిచీ, షినోనగా, శాంకూ తదితరుల పంపిణీ చేశారు. అలాగే శాంక్యూఇండియా లాజిస్టిక్ ప్రతినిధి టొమోయా, వొయణగి, శ్రీసిటి ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తీర్ణత శాతాన్ని పెంచండి

నింద్ర: విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఎంఈవో నారాయణ చెప్పారు. బుధవారం మండలంలోని కొప్పేడు, అత్తూరు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని తెలుగు, గణితం బోధించే ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే 3, 5, 8 తరగతి విద్యార్థులకు నేషనల్ అచీవ్‌మెంట్ పరీక్షలపై సూచనలు ఇచ్చారు.



నింద్ర, పిచ్చాటూరుల్లో జరిగిన ఇంటర్వ్యూలు



కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు స్పందన

నింద్ర: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్లకు నింద్ర, వెంగళత్తూరు, పాలమంగళం ఎస్బీబీ, నగరి స్టేట్‌బ్యాంకుకు సంబంధించి రుణాలకు దరఖాస్తు చేసుకున్న 535 మంది హాజరైనట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో సతీష్ తెలిపారు. మండలానికి ఎస్టీలకు 6, ఎస్సీలకు 66, బీసీలకు 21, కాపు 15, మైనారిటీలకు 4 యూనిట్లు మంజూరు చేశారన్నారు. ఎంపీపీ వసంతమ్మ, ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షుడు వెంకటేశులునాయుడు, బ్యాంకుసిబ్బంది పాల్గొన్నారు.

విజయపురం: మండల పరిషత్ కార్యాలయంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న 402 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీలు 59 మంది, బీసీలు 21 మంది, ఎస్టీలు ఏడుగురు, కాపు 12 మంది, మైనారిటీలు నలుగురిని ఎంపిక చేసినట్టు ఎంపీడీవో బాలగణేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వమ్మ, జడ్పీటీసీ వసంత, కోఆప్షన్ సభ్యుడు ఏళుమలై, సర్పంచ్‌లు రఘుపతినాయుడు, సరిత, మల్లీశ్వరి, పన్నూరు ఎస్బీఐ, విజయపురం సప్తగిరి బ్యాంకు మేనేజరు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం పిచ్చాటూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 150 మంది హాజరయ్యారు. ఆంధ్రబ్యాంకు, సప్తగిరి బ్యాంకు, స్టేట్‌బ్యాంకు అధికారులు అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. రుణాలకు అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుబాల, ఎంపీడీవో ఉషాసుందరి, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరిరాజు పాల్గొన్నారు.



నాగలాపురంలో జరిగిన ఇంటర్వ్యూలు

నాగలాపురం: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బిసీ, కాపు, మైనారిటీల సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు జరిగింది. ఆంధ్రబ్యాంకుకు సంబంధించి 117 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అలాగే యాకో బ్యాంకుకు 51మంది హాజరయ్యారు. దాసుకుప్పం సప్తగిరి బ్యాంకు అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంతో ఆ బ్యాంకుకు సంబంధించి ఇంటర్వ్యూలు జరుగలేదు. ఈ ఇంటర్వ్యూలలో యూకోబ్యాంకు మేనేజర్ ఇళక్కియా, అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ పాల్గొన్నారు.

లేగదూడల పెంపకానికి ఎస్సీ రైతులు దరఖాస్తు చేసుకోండి

పుంగనూరు రూరల్: లేగదూడల పెంపకానికి ఎస్సీ రైతులు దరఖాస్తు చేసుకోవాలని పుంగనూరు పశువైద్యాధికారి పవన్‌కుమార్ కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సునందిని పథకం ద్వారా ఎస్సీ రైతులకు లేగదూడలను అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలోని వనమలదిన్నె పరిధిలోని ఎస్సీ రైతులకు 25 యూనిట్లు, ఈడిగపల్లె పరిధిలోని రైతులకు 30 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. యూనిట్ విలువ రూ. 6,700 కాగా రైతు రూ. 1675 మాత్రమే చెల్లించాలన్నారు. లేగదూడలు పొందిన రైతులకు 240 కేజీల దాణా, లివర్‌టానిక్స్, డీవార్మింగ్ అందజేయడం జరుగుతుందన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సురక్షిత ప్రయాణం


పుంగనూరులో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

పుంగనూరు రూరల్: ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరుతూ పుంగనూరులో విద్యార్థులు ర్యాలీ చేశారు. బుధవారం స్థానిక భాష్యం పాఠశాల నుంచి విద్యార్థుల నినాదాలు చేస్తూ ప్రైవేటు బస్టాండ్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. వాహనాలు వేగంగా నడపరాదని, హెల్మెట్ ధరిస్తే ప్రమాదాలు జరిగినా ప్రాణాలకు ఇబ్బంది ఉండదని నినాదాలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపి జీవితాలు నాశనం చేసుకోరాదని అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. విద్యార్థులు రోడ్డుపైకి రావడంతో ట్రాఫిక్ స్తంభించి వాహనాలు మదనల్లె- తిరుపతి మార్గాల్లో బారులు తీరాయి. స్పందించిన పోలీసులు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ క్లియర్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల ధర్నా


ధర్నా చేస్తున్న ఉద్యోగులు

పుంగనూరు రూరల్: న్యాయమైన తపాలశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని పుంగనూరు జీడీఎస్ బ్రాంచి కార్యదర్శి నారాయణరెడ్డి మండిపడ్డారు. బుధవారం స్థానిక తపాలా కార్యాలయం వద్ద ధర్నా చేశారు. తపాలా శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, జీడీఎస్ కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని, 7వ వేతన సంఘ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘనాయకులు చంద్రశేఖర్‌గుప్త, శంకరాచారి, సుబ్రహ్మణ్యం, నారాయణ, రెడ్డెప్ప, సబ్దర్, శ్రీనివాసులు, పరమేశ్వర్, మణి తదితరులు పాల్గొన్నారు.

తలాక్‌పై తీర్పు హర్షణీయం


స్వీట్లు పంచుకుంటున్న ముస్లిం మహిళలు

పుంగనూరు: మహ్మద్ ప్రవక్తకు ఇష్టం లేని తలాక్‌ను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పువల్ల మహిళలకు న్యాయం దిశగా అడుగు పడిందని బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి పి.అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ముస్లిం మహిళలు తలాక్ రద్దు సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా పోరాడిన ముస్లిం మహిళలకు బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ అండగా ఉన్నారన్నారు. సామాజిక కార్యకర్త హసీనా మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ ప్రాథమిక సూత్రాలకే వ్యతిరేకమని ఖురాన్‌కు వ్యతిరేకమైనది ఏదీ ఆమోదయోగ్యం కాదన్నారు. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా సభ్యురాలు మెహర్తాజ్, బీజేపీ నాయకులు రాజారెడ్డి, నానబాల కుమార్, జిల్లా మజ్దూర్‌మోర్చా ఉపాధ్యక్షుడు ఎం. నౌషాద్, నజీర్, షాహీన, తబస్సుం తదితరులు పాల్గొన్నారు.

జిప్సం వాడకంతో వేరుశెనగలో అధిక దిగుబడి

చౌడేపల్లె/సోమల: జిప్సం వాడకంతో వేరుశెనగ అధిక దిగుబడి వస్తుందని చిత్తూరు ఏడీఏ భాస్కరయ్య తెలిపారు. బుధవారం దుర్గసముద్రంలో రైతుల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎకరానికి 200 కిలోల జిప్సం, వరిలో గింజ పట్టే సమయంలో 35 కిలోల యూరియాను, 20 కిలోల పోటాష్ వాడకం వల్ల అధిక దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏవో మోహన్ కుమార్, విస్తరణ అధికారులు గంగాధర్, నవీన్, రమేశ్ పాల్గొన్నారు.

● సోమల శ్రీశక్తి భవనంలో జరిగిన రైతు శిక్షణా కార్యక్రమంలో ఏడీఏ భాస్కరయ్య మాట్లాడుతూ వరి పంటకు పొటాష్ వాడకం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. వరి ఆఖరి దుక్కిలో ఎకరానికి 65 కిలోలు డీఏపీ, 25 కిలోల పోటాష్ వేసుకోవాలన్నారు. వరిలో కలుపు నివారణ, డ్రమ్ముసీడ్ పదతిలో సాగు చేయడం, నారు పెంపకం, నాట్లు వేయడంపై పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో పుంగనూరు ఏడీఏ శివకుమార్, ఏవో షణ్ముగం, ఏఈవోలు హర్షవర్దన్, ఇంద్రసేనారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సంకల్ప సిద్ధి దీక్ష విజయవంతానికి కృషి చేద్దాం

ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రతిజ్ఞలు



పుంగనూరు, చౌడేపల్లెలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పుంగనూరు రూరల్/చౌడేపల్లె/రామసముద్రం /సోమల/సదుం: సంకల్పసిద్ధి దీక్షను విజయవంతం చేయాడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేద్దామని పుంగనూరు ఎంపీపీ నరసింహులు, జడ్పీటీసీ వెంకటరెడ్డియాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఆర్‌ఐలు, వెలుగు సంఘ మహిళలు, ఏపీఎం, ఏపీవోలు నవభారత నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నీతివంతమైన పాలన అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామచంద్రారెడ్డి, ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు, ఆర్‌ఐలు రెడ్డెప్ప, రాంప్రసాద్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

● చౌడేపల్లె వెలుగు కార్యాలయంలో జరిగిన సంకల్పసిద్ధి కార్యక్రమంలో ఎంపీపీ కె.ఆంజిబాబు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో అందరూ కలిసి నవభారత్‌ నిర్మాణానికి సహకారం అందివ్వాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘ సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీవో శంకరయ్య, ఏపీఎం నరోత్తమరెడ్డి, వెలుగుసభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే రైతులకు 4వేల మామిడి మొక్కలను ఎంపీపీ పంపిణీ చేశారు.

● రామసముద్రం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సంకల్పసిద్ధి కార్యక్రమంలో జడ్పీటీసీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశంలోని రుగ్మతలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. సమావేశంలో ఎంపీపీ జరీనాబేగం, ఎంపీడీవో వెంకటసిద్దయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళాసంఘ సభ్యులు, జన్మభూమి కమిటీలు పాల్గొన్నారు.

● సదుం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందిరమ్మ, జడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, నాగరాజ, ఏపీఎం సురేశ్‌రెడ్డి, సీసీలు, సంఘమిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

● సోమల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సంకల్పసిద్ధి సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ 2022 నాటికి అందరికీ గృహనిర్మాణాలు కల్పించడం ప్రభుత్వ ఉద్దేశమన్నారు. సమావేశంలో తహసీల్దార్ వెంకటస్వామి, ఏడీఏ శివకుమార్, ఎంపీపీ కళావతమ్మ, వైస్ ఎంపీపీ ఉమాపతి నాయుడు, సర్పంచ్‌లు శ్రీరాములు నాయుడు, యధుశేఖర్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, బాబు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

పీలేరు: స్థానిక సాయిబాబా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద 1001 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తామని ఆ సంఘ అధ్యక్షుడు వీరయ్య తెలిపారు.


పంపిణీకి సిద్ధంగా ఉన్న విగ్రహాలు

రైతులందరికీ ఉలవలు ఇవ్వాలి

పీలేరులో రైతు సంఘం నిరసన


ఉలవల పంపిణీ కేంద్రం వద్ద రైతుల నిరసన

పీలేరు : మండలంలోని రైతులందరికీ ఉలవలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం స్థానిక మార్కెట్‌యార్డులోని ఉలవల పంపిణీ కేంద్రం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకుడు రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉలవల పంపిణీని రైతులందరికీ లబ్ధి చేకూరే విధంగా నిర్వహించాలన్నారు. రైతులందరికీ ఉలవలు అందడం లేదని వాపోయారు. ఏడీఏ రేణుకాదేవి రైతులతో మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అదనంగా మరిన్ని ఉలవలను తెప్పించి శనివారం నుంచి పంపిణీ చేస్తామని చెప్పారు.

పంటసంజీవిని పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఏపీడీ సంధ్యారాణి

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలం కోటబైలులో ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పంటసంజీవిని పనులను బుధవారం ఏపీడీ సంధ్యారాణి పరిశీలించారు. ఏపీడీ వెంట ఏపీవో బాల, టీఏ జయకుమార్, ఎఫ్ఏ రెడ్డిబాషా ఉన్నారు.

ఘనంగా టంగుటూరి జయంతి

కలకడ: స్థానిక ఆదర్శ పాఠశాలలో బుధవారం ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ప్రిన్సిపాల్ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



నేడే కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పుంగనూరు: పట్టణ పరిధిలోని యువతీ, యువకులకు గురువారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ కెఎల్.వర్మ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీలకు 146 యూనిట్లు, ఎస్టీలకు 5 యూనిట్లు, బీసీ కులాలకు 58 యూనిట్లు, కాపులకు 47 యూనిట్లు, మైనార్టీలకు 57 యూనిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ఒరిజనల్ సరిఫికెట్లతో పాటు రేషన్‌కార్డు, ఆధార్, కులధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

ఉచితంగా రైతులకు ఉలవలు

పుంగనూరు రూరల్: ప్రభుత్వం రైతులకు ఉచితంగా ఉలవలు అందజేస్తున్నట్లు ఏవో జ్యోతి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని వేరుశెనగ విత్తనాలు వేసిన రైతులకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. మండలానికి 40 క్వింటాళ్లు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు తీసుకుని రావాలన్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు చేస్తున్న అధికారులు

పుంగనూరు రూరల్: నిరుద్యోగ యువతీ, యువకులు బ్యాంకుల నుంచి పొందిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల నుంచి పొందిన రుణాలను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఖర్చు చేయాలని, సొంత ఖర్చులు చేయరాదని సూచించారు. బ్యాంకులు అందించిన రుణాలను సకాలంలో చెల్లిస్తే తిరిగి ఇతరులకు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి అర్హత కలిగిన వారికి బ్యాంకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, జడ్పీటీసీ వెంకటరెడ్డియాదవ్, బ్యాంక్ అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు ఆనంద, బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	ఆనందో బ్రహ్మ
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	నేనే రాజు నేనే మంత్రి
ఎంఎస్ఆర్	లై